అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
మంగళవారం 28-2-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



మెక్సికో సిటీ : ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతోందంటూ భారీ ప్రదర్శన నిర్వహించారు. దేశ ఎన్నికల చట్టానికి అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ ఇటీవలి చేసిన సంస్కరణలకు వ్యతిరేకంగా నిరసనలు హెూరెత్తాయి..

సంపుటి : 9 | సంచిక : 58 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

గాంధీకి బదులు...
నోట్లపై సావర్కర్ బొమ్మను ముద్రించాలి

- పార్లమెంటుకు వెళ్లే రోడ్డుకూ సావర్కర్ పేరు పెట్టాలి
- ఆలిండియా హిందూ మహాసభ డిమాండ్



న్యూఢిల్లీ : భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో బ్రిటీషు వారి ముందు తలొగ్గిన హిందూత్వ నాయకుడు సావర్కర్‌ను హీరోగా చిత్రీకరించేలా ...5లో

పీఎం ఉజ్వల్ యోజన పేదలకు ఉత్తచేయి..
అప్పుడు వంటగ్యాస్ సిలిండర్ రూ.527



- ఇప్పుడు రూ.1153.. గణనీయంగా పడిపోయిన రీఫిల్ బుకింగ్ వివరాలు 2లో
- సబ్సిడీగా ఇస్తామన్న రూ.200 ఎగవేస్తున్న కేంద్రం

కోర్టు ఆదేశాలు పాటించరా?
ఓఆర్ఓపీ కేసులో కేంద్రంపై సుప్రీం ఆగ్రహం

- పెన్షన్ బకాయిలు ఒకే విడతలో చెల్లించాలని ఆదేశించాం..
- అయినా నాలుగు దఫాలుగా ఇస్తామని నోటిఫికేషన్ ఏంటి? : సుప్రీం

వివరాలు 5లో



సీబీఐ కస్టడీకి సిసోడియా
ప్రతిపక్ష నాయకులపై ఆయుధంలా సీబీఐ: సీపీఐ(ఎం)



- 'మోడీ- అదానీ' సంబంధాలపై ప్రజల దృష్టి మరల్చేందుకే.. : సీఎం కేసీఆర్

వివరాలు 2లో

మాటలే..చేతల్లేవ్
ఎస్‌డీజీ సాధించకపోతే అంతే .. ఆరోగ్య రంగంపై తీవ్ర ప్రభావం

- యూఎన్ఓ 33 సూచికల్లో 19 భారత్ లక్ష్యంలో లేవు : 'ది లాన్సెట్' అధ్యయనం హెచ్చరిక

న్యూఢిల్లీ : భారత సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) విషయంలో 'ది లాన్సెట్' అధ్యయనం కీలక విషయాన్ని వెల్లడించింది. భారత్‌లో తక్కువగా అంచనా వేయబడిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పలు సూచికలు దేశ ఆరోగ్య రంగంపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం చూపుతాయని పేర్కొన్నది. 2030 నాటికి ఈ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే ఆరోగ్య రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. ది లాన్సెట్ రీజినల్ హెల్త్ దక్షిణాసియా జర్నల్‌లో ఒక అధ్యయనాన్ని ప్రచురించింది.

దీని ప్రకారం.. 2030 నాటికి భారత్ ఎస్‌డీజీని సాధించగలదా లేదా అన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఐక్యరాజ్య సమితి అమలు చేసిన 33 సూచికలలో 19 సూచికలను చేరుకోవడం భారత లక్ష్యంలోనే లేదు. ఈ 19 సూచికలలో మూడింటిని ఎప్పటికీ సాధించలేమని సూచిస్తుంది. స్త్రీలలో (అందరు, గర్భిణీలు, గర్భిణీయేతర స్త్రీలు) రక్తహీనతను సగానికి తగ్గించడం ఇందులో ఒకటి. ఎస్‌డీజీ లక్ష్యాలు 2030 వరకు పునరుత్పత్తి వయస్సు గల మహిళల్లో రక్తహీనత ప్రాబల్యాన్ని సగానికి తగ్గించాలని భావించాయి. 2016-21 మధ్య ఈ సమస్య ప్రాబల్యం పెరిగింది. ఈ ట్రెండ్ కొనసాగితే లక్ష్యాలు సాధించలేనివిగా మారొచ్చు. ప్రస్తుతం సగానికి పైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. అయితే, భారత లక్ష్యం దీనిని 2030 నాటికి 23.57 శాతానికి తగ్గించడానికి మాత్రమే పరిమితమై ఉన్నది.





కొన్ని లక్ష్యాలను సాధించడానికి దశాబ్దాల కాలం

భారత్ 2030 గడువును కోల్పోతుందని అంచనా వేసిన ఇతర 16 సూచికలలో కొన్నిటిని కొన్ని సంవత్సరాల తర్వాత సాధించవచ్చు. మరికొన్ని దశాబ్దాలు పట్టవచ్చు. 2016-21 మధ్య ప్రస్తుత మార్పు రేటును పరిశీలిస్తే భారత్ 2031 నాటికి మెరుగైన నీటి లభ్యత, 2033 నాటికి చేతులు కడుక్కోవడం, 2035 నాటికి ...2లో



మోడీ... అదానీకే దేవుడు
బీజేపీ దేశానికే దరిద్రం
ప్రతిపక్ష ప్రభుత్వాలను పడకొట్టుడే వారికి తెలుసు : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని మోడీ అదానీకి మాత్రమే దేవుడని, బీజేపీ దేశానికి దరిద్రమని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం సోడాశపల్లిలో రూ.150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. రూ.125 కోట్లతో ఎత్తిపోతల పథకాలకు, రూ.10 కోట్లతో నిర్మించనున్న నారాయణగిరి-పీచర డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.25 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య అధ్యక్షతన జరిగిన రైతు కృతజ్ఞతా బహిరంగసభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మోడీ దేవుడని చెబుతున్నాడని, ప్రధాని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పాడని, ఇక్కడ ఏ రైతుకైనా రైతు ఆదాయం రెట్టింపు అయ్యిందా ? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదు.. లేదు అంటూ ప్రజలు స్పందించారు. ఒక్కరి ఆదాయం మాత్రం రెట్టింపయ్యిందని, అదెవరు ? అంటూ కేటీఆర్ ప్రశ్నించగానే ప్రజలు అదానీ అంటూ ప్రతిస్పందించారు. అందుకే మోడీ, అదానీకే ...2లో

కన్నీటి వీడ్కోలు...
భారీ పోలీస్ బలగాల మధ్య మెడికో ప్రీతి అంత్యక్రియలు



- నా కూతురు చావుకు హెచ్ఓడీ, ప్రిన్సిపాలే కారణం : ప్రీతి తండ్రి నరేందర్‌నాయక్
- కొవ్వొత్తులతో పీఎంఎస్ఎస్వై సిబ్బంది ఘన నివాళి
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : ఐద్వా
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రీతి మృతి : ఎమ్మెల్యే సీతక్క
- ఎంజీఎం నుంచి కేఎంసీ వరకు ఐద్వా నిరసన



(ఫైల్)

నవతెలంగాణ-కొడకండ్ల/దేవరుప్పుల/మట్టెవాడ/జనగామ

సీనియర్ మెడికో సైఫ్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న కేఎంసీ వైద్య విద్యార్థిని ప్రీతి అంత్యక్రియలు సోమవారం భారీ పోలీస్ బలగాల మధ్య జరిగాయి. జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని ప్రీతి స్వగ్రామం గిర్నితండాలో ఆమె ...5లో

ప్రీతి మరణంపై సమగ్ర విచారణ చేయాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- విద్యాసంస్థల్లో పర్యవేక్షక కమిటీలు, టోల్‌ఫ్రీనెంబర్ ఏర్పాటు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

వివరాలు 5లో

యూరియా కోసం...
ఎర్రటి ఎండలో బారులు తీరుతున్న రైతులు



నవతెలంగాణ - చెన్నారావుపేట

రైతులకు కావాల్సిన ఎరువుల విషయంలో పీఏసీఎస్ సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. దాంతో రైతులు ఎర్రటి ఎండలో యూరియా కోసం బారులు తీరాల్సిన దుస్థితి నెలకొంది. ఇందుకు వరంగల్ జిల్లా చెన్నారేవుపేట మండలమే నిదర్శనం. యాసంగి వరి నాట్లు వేసిన రైతులు ఇప్పటికే కొనసాగుతున్న మొక్కజొన్న పంటలకు యూరియా ...2లో

మార్చి 23న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

- తెలంగాణలో మూడు, ఏపీలో ఏడు స్థానాలకు ..
- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 23న జరగనున్నాయి. అదే రోజు పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగనున్నట్టు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల ...5లో

గిరిజన ద్రోహి మోడీ
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగడ్తాం

- దానికోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం
- 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో టీజీఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్
- మార్చి 1 నుంచి మిర్యాలగూడలో టీజీఎస్ రాష్ట్ర 3వ మహాసభలు

వివరాలు 2లో..

ములాఖాత్

చరిత్రలో ప్రధాని నరేంద్రమోడీ గిరిజన ద్రోహిగా మిగిలిపోతారనీ, ఆయన పాలనలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్ చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గిరిజన ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు మిర్యాలగూడలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీరాంనాయక్‌తో నవతెలంగాణ స్టేట్ బ్యూరో ప్రతినిధి ఎస్ వెంకన్న ప్రత్యేక ఇంటర్వ్యూ చేశారు. గిరిజనుల సమస్యలు, పోరాటాలు, సాధించిన విజయాలు సహా అనేక అంశాలను ప్రస్తావించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...





సీబీఐ కస్టడీకి సిసోడియా

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ అరెస్టు చేసిన ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు ఐదు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. 2021-22 ప్రభుత్వ మద్యం విధాన రూపకల్పన, అమలులో అవకతవకలు చోటు చేసుకున్న వ్యవహారం సిసోడియాను ఆదివారం అరెస్టు చేసిన సీబీఐ అధికారులు సోమవారం ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఆప్ కార్యకర్తల ఆందోళనల నేపథ్యంలో భారీ భద్రత నడుమ సోమవారం మధ్యాహ్నం కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టు ప్రాంగణంలోనూ, వెలుపల భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కేసులో తాము దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో నంబర్ 1 నిందితుడిగా సిసోడియాను పేర్కొన్నట్టు సిబిఐ తెలిపింది. మద్యం విధానం కోసం రూపొందించిన డ్రాఫ్ట్ నోటీసుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలను సిసోడియా తొలగించారని ఆరోపించింది. విచారణ సమయంలో తమ ప్రశ్నలకు ఎగవేత ధోరణిలో సమాధానాలు ఇస్తున్నారని పేర్కొంది. విచారణ ముందుకెళ్లాలంటే సిసోడియాను ఐదు రోజుల కస్టడీకి అప్పగించాలని సీబీఐ కోర్టును కోరింది. సీబీఐ విజ్ఞప్తిని సిసోడియా తరపు న్యాయవాది వ్యతిరేకించారు. సిసోడియాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని కోర్టుకు తెలిపారు. సిసోడియా ఆర్థిక మంత్రి. బడ్జెట్‌ను సమర్పించాలి. దురుద్దేశంతోనే అరెస్టు చేశారు. ఈ కేసు అనేది ఒక వ్యక్తితో పాటు సంస్థపై దాడి. రిమాండ్‌ను తిరస్కరించాలి' అని తన వాదన వినిపించారు. అయినా సీబీఐ విజ్ఞప్తికి అంగీకరిస్తూ సిసోడియాకు ఐదు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో మంగళవారం నుంచి మార్చి 4 వరకు సిసోడియాను సీబీఐ కస్టడీలోకి తీసుకొని విచారించనుంది. సిసోడియా అరెస్టును నిరసిస్తూ ఆప్ మద్దతుదారులు దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ మార్గ్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వెలుపల నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఘర్షణ జరిగింది. చెదరగొట్టేందుకు భద్రతా సిబ్బంది లాఠీచార్జి చేశారు. పలువురు ఆప్ మద్దతుదారులను పారామిలటరీ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అరెస్టుపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో అరెస్టు చేశారని మండిపడ్డారు. చాలా మంది సీబీఐ అ ధికారులు మనీశ్ అరెస్టును వ్యతిరేకించారని పలువురు అధికారులు తనకు చెప్పారన్నారు. అధికారులందరికీ సిసోడియాపై అపారమైన గౌరవం ఉందన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, అయితే ఆయనను అరెస్టు చేయాలని రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువ కావడంతో అధికారులు రాజకీయ గురువులకు విధేయత చూపాల్సి వచ్చిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. శ్రీనగర్‌లో మార్చ్ చేయడానికి ఆప్ కార్యకర్తలు చేసిన ప్రయత్నాన్ని జమ్ముకాశ్మీర్ పోలీసులు భగ్నం చేశారు. ముంబయిలోని బీజేపీ కార్యాలయం వెలుపుల నిరసన చేయడానికి వెళుతున్న ఆప్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఛండీగఢ్‌లోనూ ఆప్ ఆందోళనలు నిర్వహించిది.

ప్రతిపక్ష నాయకులపై ఆయుధంలా సీబీఐ
కేంద్రం తీరు సరికాదు..సీపీఐ(ఎం) ఖండన

ఢిల్లీ : ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఖండించింది. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆయుధాలుగా మార్చే మోడీ ప్రభుత్వ ప్రాజెక్టులో సిసోడియా అరెస్టు ఒక భాగమని పేర్కొంది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ నాయకులకు వ్యతిరేకంగా కేసులు పెట్టడం, అరెస్టు చేయడం, ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను అస్థిరపరచడం వంటివి జరుగుతున్నాయని తెలిపింది. ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికల్లో గెలవలేక ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకుని మోడీ సర్కారు కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతోందని విమర్శించింది. ప్రధాని, అధికార పార్టీలకు, అదానీ తదితర దాని అనుకూల బడా వ్యాపార సంస్థలకు మధ్య సంబంధాల విషయం చర్చనీయాంశం కావడం, అనేక ప్రశ్నలు ఎదురవుతుండడంతో వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొంది.

ఇది ప్రజాస్వామ్యంపై దాడే . కేరళ సీఎం విజయన్

సిసోడియా అరెస్టుపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. బీజేపీ అవలంభిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలను భయపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలన ఉపయోగించుకుంటున్నారన్న దానికి ఇదో ఉదాహరణ అని, దీన్ని ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. ఇది కఠోరమైన అధికార దుర్వినియోగం, ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. ఇలాంటి అణచివేత మన దేశం పునాదిని దెబ్బతీస్తుంది, దీన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ ఎంపీ సంజయ్ సింగ్ స్పందిస్తూ వారు(బీజేపీ) ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని నడుపాలని కోరుకోవడం లేదని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడి భార్య భారతదేశానికి వచ్చి ఢిల్లీ ప్రభుత్వం నిర్మించిన పాఠశాలలు నిర్మించిన చూడాలని కోరుకున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన సమస్య ఢిల్లీ ప్రభుత్వ ప్రజాదారణ అని ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. దేశం మొత్తం లక్షల కోట్లు కొల్లగొట్టిన మోదీ మిత్రుడు అదానీ వైపు చూస్తోందన్నారు. అయినా సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్‌సీబీ, సెబీ మౌనంగా ఉన్నాయని విమర్శించారు. మనీష్ సిసోడియా ఢిల్లీలో లక్షలాది మంది పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించారన్నారు. బీజేపీకి భయపడేది లేదన్నారు.

'మోడీ- అదానీ' సంబంధాలపై ప్రజల దృష్టి మరల్చేందుకే..సీఎం కేసీఆర్

మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా అరెస్టును తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోడీ - అదానీ సంబంధాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సిసోడియాను అరెస్టు చేశారని విమర్శించారు. ఈ మేరకు సోమవారం సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత దీనిపై సీఎం కెసిఆర్ మొదటిసారి స్పందించడం గమనార్హం. ఎమ్మెల్సీ కవితపైనా విమర్శలు వచ్చినపుడు కూడా ఆయన నేరుగా స్పందించలేదు.

దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. విపక్షాలపైనా కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సిసోడియాను సీబీఐ అరెస్టు చేసిందని ఆరోపిస్తోంది. ఈ విషయంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టే యోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.

సీఎం కేసీఆర్ తీరు సరి కాదు..

- ఎమ్మెల్యేల ఎర కేసు వివరాల వెల్లడిపై సుప్రీం అసహనం
- సీబీఐ చేతికిస్తే ఆధారాలు ధ్వంసం: దుష్యంత్ దవే

న్యూఢిల్లీ:తెలంగాణలో ఎమ్మెల్యే ల ఎర కేసుకు సంబంధించి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై అత్యు న్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ సీఎం అనుసరిం చిన పద్ధతి సరికాదని సుప్రీంకోర్టు సూచించింది. కేసు ఆడియో, వీడియోలను సీఎం ఎలా న్యాయమూర్తులకు పంపుతారని ప్రశ్నించింది. తెలంగాణలో ఎమ్మెల్యే ఎర కేసును సీబీఐకి బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అరవింద్ కుమార్ ల ధర్మాసనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూత్రా, దుష్యంత్ దవేలు వాదనలు వినిపించారు. సీబీఐ చేతిలోకి కేసు వెళ్తే..ఇప్పటి వరకు చేసిన విచారణ అంతా పక్కదారి పడుతుందని అన్నారు. ఈ కేసు విచారణను ఎట్టి పరిస్థితుల్లో సీబీఐకి అప్పగించొద్దని సుప్రీం కోర్టును కోరారు. "కేంద్ర ప్రభుత్వం చేతిలో సీబీఐ పంజరంలో చిలకలాగా మారింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచి ఒకసారి సమర్థించి మరోసారి వ్యతిరేకించింది. ఓవైపు సిట్ దర్యాప్తు కొనసాగుతుండ గానే బీజేపీ నేతలు దురుద్దేశపూర్వకంగానే మరో పిటిషన్ దాఖలు చేసి సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. విచారణ సిబిఐ చేతికి వెళ్తే.. ఇప్పటి వరకు సేకరించిన అన్ని ఆధారాలు ధ్వంసం అవుతాయి. కేసు పూర్తిగా నీరుగారి పోతుంది" అని అన్నారు. ఈ కేసులో ఆధారాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో కేసును సీబీఐకి ఎలా అప్పగిస్తారని వాదించారు. కేసుపై వాదించేందుకు తనకు మరింత సమయం కావాలని కోరారు. మరోవైపు కేసులో కీలక ఆధారాలు లీక్ చేశారన్న విషయాన్ని ప్రతివాదుల తరపున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఆధారాలను మీడియాకే కాదు.. జడ్జిలకు పంపారని అన్నారు. ఈ పద్ధతి సరికాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాది దుష్యంత్ దవే న్యాయమూర్తులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొన్నారు. వాదనలు వినిపిస్తుండగానే కోర్టు సమయం ముగియడంతో మధ్యలోనే ధర్మాసనం విచారణ నిలుపుదల చేసింది. దీంతో కేసు తదుపరి విచారణపై సందిగ్ధత ఏర్పడింది.

పీఎం ఉజ్వల్ యోజన..పేదలకు ఉత్తచేయి..

ఉజ్వల్ యోజన్ కింద వంటగ్యాస్ సిలిండర్ కనెక్షన్లు పొందిన పేదలు, వలస కార్మికులు తలపట్టుకుంటున్నారు. సిలిండర్ ధర భారీగా పెరగటం, సబ్సిడీ మొత్తం బ్యాంక్ ఖాతాల్లో పడకపోవటంతో 'రీఫిల్' బుక్ చేయటం పడిపోయింది. 9.6 కోట్ల ఉజ్వల్ కనెక్షన్లలో సిలిండర్ రీఫిల్ బుక్ చేస్తున్నవారు కొద్దిమందే. నాలుగు అంతకన్నా తక్కువ సంఖ్యలో రీఫిల్ బుక్ చేసినవారు 56.5శాతం కాగా, ఒక్కసారి మాత్రమే రీఫిల్ కొనుగోలు చేసినవారు 11.3శాతం. పెరిగిన వంటగ్యాస్ ధరలు ఎంతగా బెంబేలెత్తిస్తున్నాయో ఇది ప్రత్యక్ష ఉదాహరణ. పీఎం ఉజ్వల్ యోజన పథకం ప్రయోజనాలు, లక్ష్యాలు కేవలం కాగితాలకే పరిమితం కాగా, పథకం నిర్దేశించిన వర్గాల్ని ఆదుకోలేకపోయింది.



న్యూఢిల్లీ : కోట్లాది మంది పేదలు, వలస కార్మికుల్ని ఆదుకుంటున్నామని మోడీ సర్కార్ (మే 2016లో) ప్రారంభించిన పథకం 'పీఎం ఉజ్వల్ యోజన'. ఎన్నికల్లో ప్రచారం కోసం, పార్లమెంట్‌లో, బడ్జెట్ ప్రసంగాల్లో ఘనంగా చెప్పుకోవడానికి తప్ప ఇంత మోసపూరిత పథకం మరోటి లేదు. ఈ పథకం కింద దాదాపు 9.6కోట్ల ఉజ్వల్ యోజన (వంటగ్యాస్) కనెక్షన్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం సరఫరా అవుతున్న సబ్సిడీ వంటగ్యాస్ ధర రూ.1153లో సబ్సిడీ ఏమీ లేదు. పేరుకే ఇది సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్. ఉజ్వల్ కనెక్షన్లు తీసుకున్న పేదలు, వలస కార్మికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని మే 2022లో కేంద్రం రూ.200 సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. ఇది కూడా సమయానికి రావటం లేదని లబ్దిదారుల నుంచి ఫిర్యాదులన్నాయి. అందువల్లే సిలిండర్ రీఫిల్ చేయలేక పోతున్నామని వారు వాపోతున్నారు.

కోట్లలో ఉజ్వల్ యోజన కనెక్షన్లను మంజూరుచేశామని కేంద్రం చెప్పుకోవటం తప్ప నిజమైన లబ్ది పేదలకు చేకూరటం లేదు. ఈ పథకం అమలుపై ఇటీవల బడ్జెట్ (2023-24) ప్రసంగం సందర్భం గా కేంద్రం గణాంకా లు విడుదల చేసింది. ఈ లెక్కల ప్రకారం, ఫిబ్రవరి 1, 2023 నాటికి దేశంలో ఉజ్వల్ యోజన కనెక్షన్లు 9.6 కోట్లున్నాయి. కనెక్షన్ పొందాక తిరిగి రెండోసారి రీఫిల్ బుక్ చేయని లబ్దిదారులు 9.6శాతం మంది ఉన్నారు. ఒక్కసారి మాత్రమే రీఫిల్ బుక్ చేసినవారు 11.3శాతం. నాలుగు అంతకన్నా తక్కువసార్లు రీఫిల్ బుక్ చేసిన లబ్దిదారుల సంఖ్య 56.5శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.

రీఫిల్ ఎందుకు బుక్ చేయటం లేదు?

పేదలు, వలస కార్మికుల కుటుంబాల్లో కట్టెల పొయ్యి వాడకాన్ని తగ్గించటం, ఎల్పీజీ వంటగ్యాస్ వైపు మరల్చడం ఉజ్వల్ యోజన పథకం ప్రధాన ఉద్దేశం. కేవలం ఈ వర్గాల్ని లక్ష్యంగా చేసుకొని పథకాన్ని రాష్ట్రాలు అమలు జేశాయి. పథకం ప్రారంభించిన 2016లో దేశమంతటా సిలిండర్ ధరలు సుమారుగా రూ. 527 వద్ద ఉన్నాయి. ఇప్పుడు ఆ ధర రెట్టింపు అయ్యింది.

హైదరాబాద్ లో నేడు సబ్సిడీ సిలిండర్ ధర రూ.1150పైన్నే ఉంది. ఉజ్వల్ కనెక్షన్లకు రూ.200 రూపాయలు సబ్సిడీ ఇస్తామని ప్రకటించినా, సిలిండర్ రీఫిల్స్ పెరగటం లేదు. వంటగ్యాస్ ధరలు పేదలు, వలసకార్మికుల్ని ఎంతగా బెంబేలెత్తి స్తున్నాయో పై గణాంకాలే చెబుతున్నాయి. వాస్తవానికి కేంద్రం ఇస్తామంటున్న రూ.200 సబ్సిడీ సమయానికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమకావటం లేదు.

బడ్జెట్ఏది?

సబ్సిడీతో కూడిన ఎల్పీజీ కనెక్షన్లకు 2023-24 బడ్జెట్‌లో కేంద్రం కేటాయించిన నిధులు కేవలం రూ.1లక్ష. నగదు బదిలీ కింద ఇవ్వాల్సిన సబ్సిడీకి కేటాయించిన నిధులు రూ.180 కోట్లు. క్రితం బడ్జెట్‌లో (2022-23) రూ.4వేల కోట్లు ఖర్చు చేసినట్టు లెక్కలు చూపారు. దీని ప్రకారం 95.5శాతం నిధులు తగ్గటం ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎత్తిచూపుతోంది.

మాటలే..చేతల్లేవ్

(మొదటిపేజీ తరువాయి)

వంట చేయడానికి స్వచ్ఛమైన ఇంధనం వంటి లక్ష్యాలను చేరుకోగలదని ఈ అధ్యయనంలో అంచనా వేశారు. ఇతర 11 సూచికలు 2041-2162 మధ్య సాధించే అవకాశమున్నది. వీటిలో ప్రాథమిక సేవల అందుబాటు (2047), పురుషులలో పొగాకు వాడకం తగ్గింపు (2050), భాగస్వామి హింస తగ్గింపు (2090), వృథా,అధిక బరువు తగ్గడం (2162) వంటివి ఉన్నాయి.

మరుగుదొడ్లు లేక 19 శాతం మంది ప్రజలు..

భారత్‌లో 19 శాతం మంది ప్రజలు బహిరంగ మలవిసర్జనను ఆచరిస్తున్నారనీ, ఒడిశా, బీహార్, జార్ఖండ్ వంటి కొన్ని రాష్ట్రాల్లో 30 శాతం మందికి మరుగుదొడ్లు లేవని ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5ను ఇది ఎత్తి చూపింది. 2019 అక్టోబర్‌లో భారత్‌ను బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రధాని మోడీ ప్రకటించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ గురించి వివరిస్తూ.. ఆరోగ్యంపై 60 శాతం ఖర్చు భారత్‌లో జేబు నుంచి ఖర్చు చేయబడుతుందని చెప్పడంతో ఇది ప్రాముఖ్యతను సంతరించుకున్నది. లింగ హింస, మహిళా సాధికారతకు సంబంధించిన చట్టాలు, న్యాయ ప్రక్రియలు, బేటీ బచావో బేటీపడావో, మహిళా శక్తి కేంద్రం, మహిళలకు సంబంధించిన ఇతర పథకాలపై ఎక్కువ శ్రద్ధ అవసరం అని వివరించారు.

అధిక సూచీలను సాధించిన కేరళ జిల్లాలు

33 ఎస్‌డీజీ సూచీల్లో అధికంగా 13 సూచీలను సాధించినవిగా కేరళలోని ఎర్నాకుళం జిల్లా, కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్‌లు ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా 13 వరకు సూచికలను సాధించిన జిల్లాలు అధికంగా కేరళతో పాటు తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో ఉన్నాయి. 94 జిల్లాలు 8 సూచికలను సాధించాయి. ఆ జిల్లాలు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుంచి ఉన్నాయి. ఇక మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల ప్రదర్శన చాలా దారుణంగా ఉన్నది. దాదాపు 171 జిల్లాలను కలిగి ఉన్న ఈ రాష్ట్రాలు రెండు లేదా అంతకంటే తక్కువ ఇండికేటర్ల లక్ష్యాన్ని మాత్రమే సాధించాయి. యుక్త వయసులో గర్భం దాల్చడం, చిన్నారుల్లో వ్యాధి నిరోధకత, మహిళలకు బ్యాంకు ఖాతాలను తెరవడం, ఇంటర్నెట్ వినియోగం, పారిశుద్ధ్యం మెరుగుదల, జనన నమోదు, బహుమితీయ పేదరికం తగ్గింపు, విద్యుత్ సదుపాయం, మహిళల్లో పొగాకు వినియోగం, బాల్య వివాహాలు తగ్గడం, ఐదు ఏండ్ల కంటే తక్కువ వయసున్న పిల్లల మరణాల తగ్గుదల వంటివి జాతీయ స్థాయిలో లక్ష్యాల్లో ఉన్నాయి.

యూరియా కోసం...

(మొదటిపేజీ తరువాయి)

వేయడానికి యూరియా కోసం నానా తంటాలు పడుతున్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో లేవు. నర్సంపేట నియోజకవర్గ కేంద్రం నుంచి ఓ ప్రయివేటు ఫర్టిలైజర్ షాపులో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్న రైతులు యూరియా కోసం బారులు తీరి.. బస్తాకు రూ.30 నుంచి రూ.40 అధికంగా చెల్లించి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు లక్ష్యమే ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్న పాలకులు మాత్రం రైతులకు ఎరువులు అందుబాటులో లేకున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. దాంతో అన్నదాతలు ఆగ్రహానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సకాలంలో ఎరువులు రైతులకు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

3న బాసర నుంచి పాదయాత్ర : మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పోరు యాత్ర మార్చి 3న బాసర నుంచి ప్రారంభమై హైదరాబాద్ వరకు కొనసాగుతుందని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మెన్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

సోమవారం మీడియాతో మాట్లా డుతూ బాసరలో పూజలు చేసి భైంసా నుంచి పాదయాత్ర మొదలవు తుందన్నారు. రాష్ట్ర ముఖ్య నాయకులంతా యాత్రలో పాల్గొంటారని, మొదట ఈ యాత్ర 10 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.

గిరిజన ద్రోహి మోడీ

కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ఎలా ఉన్నాయి?

శ్రీరాంనాయక్ : కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజనులకు తీరని అన్యాయాలు చేసింది. వారి అభివృద్ధి కోసం ఎలాంటి ప్రణాళికలు లేవు. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమల ఊసే లేదు. దానిపై మోడీ సర్కారు ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోకపోగా, 8 ఏండ్లుగా వాటిని పూర్తిగా అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ గిరిజన సంఘం ఆ విషయంలో కేంద్రంపై రాజీలేని పోరాటం చేస్తున్నది. అడవుల్నే ఆధారం చేసుకొని జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను బలవంతంగా అడవుల నుంచి గెంటేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. కార్పొరేట్లకు అటవీ సంపదను దోచిపెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు కల్పించిన 1/70, పెసా చట్టాల అమలును నిలిపివేస్తున్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 3 రద్దయిపోయింది. నల్లమల ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం వేలాది మంది చెంచు, లంబాడి గిరిజనులను వెళ్లగొట్టేందుకు సిద్ధపడుతున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజన సంస్కృతి, ఆహార అలవాట్లపై మూక దాడులు చేయిస్తూ, ఆదివాసి గిరిజనులను హత్యలు చేస్తున్నారు. దేశంలో గిరిజన జనాభా 11 శాతానికి పెరిగింది. రిజర్వేషన్లను పెంచకుండా, మరో 15 ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ పార్లమెంట్‌లో చట్ట సవరణ చేశారు. మోడీ హయాంలో అడుగడుగునా గిరిజనులు అన్యాయానికే గురయ్యారు.

రాష్ట్రంలో 11 ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలిపేందుకు నిర్ణయించారు కదా? దానిపై మీ వైఖరి ఏంటి?

శ్రీరాం: తెలంగాణలో ఎస్టీ జాబితాలోకి బీసి కులాలను చేర్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. బీసీ జాబితాలోని వాల్మీకి, బోయ, బేదర, కిరాత, మాలి, తలయారి, చుండు వాళ్ళు, కాయితీ లంబాడా, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీన్ని ఉపసంహరించుకోవాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడూ అదే జరుగుతున్నది.

మార్చి 1 నుంచి 3వరకు మిర్యాలగూడలో గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారు కదా! దాని ప్రత్యేకతలు ఏంటి?



శ్రీరాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తున్నాం. పాలకుల వాగ్దానాల అమలు కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నాం. అనేక నిర్బంధాలు, ఆటంకాల ఎదుర్కొంటూ, ప్రతికూల పరిస్థితుల్లో కూడా విజయాలు సాధిస్తున్నాం. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 3 వ మహాసభల్లో మన రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి దాదాపు వెయ్యిమందికి పైగా ప్రతినిధులు, మేధావులు, ప్రముఖులు, గిరిజన ఉద్యమకారులు పాల్గొంటున్నారు. గిరిజన సమస్యలు, వాటి సాధన, పోరుబాటపై 25 తీర్మానాలను ఆమోదించబోతున్నాం.

మీ సంఘం గురించి క్లుప్తంగా చెప్పండి...

ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాలో 1994లో గిరిజన సంఘం ఆలోచన పురుడుపోసుకుంది. 1999 జూలై 30న హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం (రిజిస్టర్ నెంబర్-242/02)గా ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ గిరిజన సంఘం (రిజిస్టర్ నెంబర్-49/2015)గా ఏర్పడింది. గిరిజన సంస్కృతీ పరిరక్షణ, స్వయంపాలన, హక్కులకై పోరాటం వంటివి లక్ష్యాలు. సేవాలాల్, కొమరంభీం, తానూ నాయక్, ఏకలవ్య, వాత్యాబీమ్లా, భిక్షా నాయక్, గణేష్ నాయక్ వంటి గిరిజన పోరాట యోధుల స్ఫూర్తితో సంఘం పనిచేస్తున్నది.

ఇప్పటి వరకు మీరు సాధించిన ప్రధాన విజయాలు ఏంటి?

శ్రీరాం : తండాల గ్రామపంచాయతీ సాధన ఉద్యమంలో 1999 నుంచి చురుగ్గా పనిచేశాం. చివరకు విజయం సాధించాం. 2006లో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టాం. వేలాది మంది గిరిజనులను చైతన్యవంతం చేశాం. చలో హైదరాబాద్, కలెక్టరేట్ల ముట్టడి వంటి ఆందోళనా కార్యక్రమాలతో అప్పటి ప్రభుత్వాలపై ఒత్తిళ్ళు పెంచి, డిమాండ్లు సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ, నిరసనలు, ధర్నాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, చివరకు ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో జారీ చేసేదాకా రాజీలేని పోరాటం చేశాం. రాష్ట్రంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించాం. స్వతంత్రంగా పోరాటాలు చేస్తూనే ఇతర గిరిజన సంఘాలను కలుపుకొని గిరిజన రాజకీయ జేఏసీ ఏర్పాటు చేసి, ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేయడంలో కీలకభూమిక పోషించాం. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో 2022 సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 33ను జారీ చేసింది.

పోడు భూముల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏంటి?

శ్రీరాం : తరతరాలుగా పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులు, పేదలకు హక్కులు కల్పించాలని వామపక్ష పార్టీలు, తెలంగాణ గిరిజన సంఘం, ప్రజా సంఘాలతో కలిపి సుదీర్ఘ పోరాటలు చేశాం. వాటి ఫలితంగానే రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల పోడు భూములపై హక్కులు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. త్వరలోనే 11.50 లక్షల ఎకరాలపై గిరిజనులకు హక్కు పత్రాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇదో పెద్ద విజయం. కానీ క్షేత్రస్థాయిలో అటవీశాఖ అధికారులు వేలాది దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. శాటిలైట్ మ్యాప్‌ల పేరుతో దగా చేస్తున్నారు. 75 ఏండ్లుగా పోడు భూములపై ఆధారపడిన వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని చట్టం చెబుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గిరిజనేతరులకు ఇవ్వబోమని చెప్పడం చట్ట విరుద్ధం.

రాబోయే కాలంలో ఎలాంటి సమస్యలపై పోరాటాలు చేస్తారు?

శ్రీరాం : నూతనంగా ఏర్పాటయిన తండాల గ్రామపంచాయతీలకు రెవెన్యూ హోదా కల్పించాలి. ప్రతి తండాకు కోటి రూపాయలు కేటాయిస్తూ బడ్జెట్ ద్వారా నిధులు ఇవ్వాలి. ప్రత్యేక తండాల అభివద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి. మైదాన ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో ఐటీడీఏలు ఏర్పాటు చేయాలి. ట్రై కార్ సంస్థకు ఏటా రూ. వెయ్యి కోట్లు కేటాయించి, బ్యాంకులతో లింకు లేకుండా 90 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి. గిరిజన బంధు ప్రకటించి 5 నెలలైంది. తక్షణం అమలు చేయాలి. పోడు భూములకు హక్కు పత్రాలు ఉన్న రైతులందరికీ రైతు బంధుతో పాటు బ్యాంకు రుణాలు ఇవ్వాలి. ధరణిలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దాలి. భూమిలేని గిరిజనులకు మూడెకరాల సాగు భూమితో పాటు ఇండ్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. స్థలాలు ఇంటి స్థలాలు ఉన్న గిరిజనులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలి. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ప్రభుత్వమే ఇచ్చి రూ.5 లక్షలు ఇవ్వాలి. గిరిజనులకు ఇస్తున్న 100 యూనిట్ల ఉచిత కరెంటును 300 యూనిట్లకు పెంచాలి. ఇలా అనేక డిమాండ్లు సాధించుకోవాల్సి ఉంది. దానికోసం వీటన్నింటిపై మహాసభల్లో తీర్మానాలు పెట్టి చర్చిస్తాం. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం.

మోడీ.. అదానీకే దేవుడు- బీజేపీ దేశానికే దరిద్రం

(మొదటిపేజీ తరువాయి)

దేవుడన్నారు. ఒక్కడిని సంపన్నుడిని చేసి ఆయన నుండి పార్టీ చందాలు తీసుకొని ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల ను పడగొడుతున్నారని విమర్శించారు. కరోనా వైరస్ టీకాను మోడీనే కనిపెట్టారని కిషన్‌రెడ్డి ప్రచారం చేయడాన్ని తప్పుపట్టారు. మరీ శాస్త్రవేత్తలు ఏం చేసినట్టు అంటూ ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ మసీదులను తవ్వుతాడంట.. ఈయన్ను మసీదులను తవ్వడానికే ఎంపీని చేసింద్రా అంటూ ఎద్దేవా చేశారు.

బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఒక్కరి ఖాతాలోనైనా మోడీ చెప్పిన రూ.15 లక్షలు జమయ్యాయా ? అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడి, ఐటీ, సీబీఐని వేటకుక్కల్లా ప్రతిపక్ష నేతలపైకి వదిలిందన్నారు. మేం ఎవ్వనయ్యకు భయపడబోమన్నారు. మోడీ వ్యవహారాన్ని దేశ ప్రజలు చూస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలపై వుందన్నారు.

50 ఏండ్లు అధికారమిస్తే ఏం పీకింద్రు..

కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ ఇవ్వమని ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అడ్డుక్కుంటుండని, 50 ఏండ్లు అధికారమిస్తే కాంగ్రెస్ పార్టీ ఏం పీకిందని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని దిక్కుమాలిన పార్టీగా అభివర్ణించారు. రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ఒక కథ చెప్పారు. సోడాశపల్లిలాంటి గ్రామంలో ఒకడు సదువు, సంధెలు అబ్బలేదని, మందు తాగుడు, లంగ పనులు చేస్తుండని, 16-17 ఏండ్ల వయస్సుకు వచ్చాక సొంత తండ్రి జేబులో డబ్బులు తీస్తుంటే తల్లి చూసి మందలించి కొట్టడంతో కోపంతో కొడుకు తల్లి తలపై రోకలిబండతో కొట్టాడని, దీంతో తల్లి సచ్చిపోయిందన్నారు. ఇది చూసి కన్నతండ్రి వచ్చి ఏందిరా అట్ల కొట్టినవ్ అని అడిగినందుకు తండ్రి తలపై రోకలిబండతో కొట్టడంతో తండ్రి సచ్చిపోయిండన్నారు. పోలీసులు కేసు పెట్టి కోర్టుకు తీసుకుపోతే దయాకర్‌రావు లాంటి న్యాయమూర్తి, నీలాగా సొంత తల్లిదండ్రులను చంపినోన్ని ఎవ్వరిని చూడలేదంటే .. ఆ పొల్లగాడు.. నేను అమాయకుడ్ని సంపాలని సంపలేదన్నాడంట..రేవంత్‌రెడ్డి మాటలు కూడా గట్లనే సంపినోడే సంతాపం తెలిపినట్టుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు ద్రోహం చేస్తే పాపం అంటుద్దని మంత్రులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు దయాకర్, కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతిని రాజకీయం..

ఎంజిఎం ఆసుపత్రిలో డాక్టర్ ప్రీతి ర్యాగింగ్‌కు గురై ఆత్మహత్య చేసుకుంటే రాజకీయం చేయడం సమంజసం కాదని కేటీఆర్ అన్నారు. డాక్టర్ ప్రీతి మృతి బాధాకరమంటూ, ఆమె కుటుంసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మృతికి కారకులైన వారిని సైఫ్ అయినా, సంజయ్ అయినా వదిలిపెట్టబోమన్నారు.

రాబోయే రోజుల్లో కేటీఆర్ సీఎం : కడియం

రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ అని, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదిస్తూ గట్టిగా చప్పట్లు కొట్టాని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. సభికుల చప్పట్ల మధ్య మంత్రి కేటీఆర్ లేచి ప్రజలకు అభివాదం చేశారు.

సంపన్నులకు పన్ను రాయితీలను రద్దుచేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు

- ఆదాయపన్నుల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సంపన్నులకు పన్ను రాయితీలను రద్దు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు డిమాండ్ చేశారు. సంపన్ను లకు రాయితీలు ఇచ్చి సామాన్యులపై పన్నులు వేసే కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త నిరసనలో భాగంగా సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని ఆదాయపన్నుల శాఖ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీ నరసింహా రావు, నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, కార్యదర్శి వర్గసభ్యులు నాగలక్ష్మి, మహేందర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలిస్తూ ఆహార పదార్థాలు, మెడిసిన్స్‌పై జీఎస్టీ విధించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అతి సంప న్నులు పెరిగిపోతున్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున పన్ను మినహా యింపులిస్తున్నదని, ఆ పన్ను మినహాయింపులను రద్దు చేయాలని, సంపద పన్ను విధించాలని డిమాండ్ చేశారు. ఆహార సరుకులు, నిత్యవసరాలు, ఔషధాలపై జీఎస్టీ విధించడం కారణంగా సామాన్యులకు తీవ్రమైన భారంగా మారుతున్నదని, తక్షణమే వీటిపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిం చారని.. తక్షణమే కేటాయిం పులు పెంచాలని, కూలీ రేట్లు పెంచాలని కోరారు. రేషన్ దుకాణాల్లో ఉచిత బియ్యంతో పాటు 5 కేజీల సబ్సిడీ బియ్యం కూడా కొనసాగించాలని, పేదలకు ఆహార భద్రత పెంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. దేశ సంపదను కొల్లగొడుతూ, కుంభకో ణాలకు పాల్పడుతున్న అదానీ వ్యవహారంపై విచా రణ జరపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరో స్వాతంత్ర పోరాటం తప్పదని వక్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎం.దశరథ్, కేఎస్.రాజన్న తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం
నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(స్టేట్ యాక్ట్ ప్రకారం స్థాపితమైన యూనివర్సిటీ)
పంజాగుట్ట, హైదరాబాద్-500082.
టెండర్ ప్రకటన
ఆర్‌సి నెం.ఎల్‌బిఎస్/188/ఆర్‌సి/2022-24
తేది:23-02-2023
దిగువ పేర్కొన్న 2023-25 రెండేండ్ల కాలపరిమితి కోసం ల్యాబొరేటరీ ఐటెమ్స్ సరఫరాకు సంబంధించి www.nims.edu.in వెబ్‌సైట్ ద్వారా బిడ్లను ఆహ్వానిస్తున్నాం.
సం/- డైరెక్టర్
DIPR R.O.No.3645-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
తేది:23-02-2023
www.eprocureme-nt.gov.in
www.nims.edu.in
http://www.eprocurement.telangana.gov.in
సం/- మెడికల్ సూపరింటెండెంట్
DIPR R.O.No.3648-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ వారి కార్యాలయం: నీలోఫర్ హాస్పిటల్, హైదరాబాద్
షార్ట్ టెండర్ నోటీసు
తేది:25-02-2023
సం/- సూపరింటెండెంట్
నీలోఫర్ హాస్పిటల్, హైదరాబాద్
DIPR R.O.No.3651-DP/CL/ADVT/1/2022-23

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాదయాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

నవతెలంగాణ-సంతోష్‌నగర్/ చంద్రాయణగుట్ట

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర 17వ రోజు హైదరాబాద్ పరిధిలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పాదయాత్రకు జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులు ఘన స్వాగతం పలికి పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ పాదయాత్ర సంతోష్ నగర్ చౌరస్తా మీదుగా వీధి బజార్, రిక్షా పురం డీఆర్డీఎల్, బాబా నగర్ చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, జంగంమెట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాలలో కొనసాగింది. పాదయాత్రకు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ హాజరై మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 24 వేల వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జె వెంకటేష్ పాదయాత్రకి సంఘీభావాన్ని తెలియజేస్తూ మాట్లాడారు. పాదయాత్ర రథసారధి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 28న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులు కూడా పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీనా, జిల్లా కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ సహకార్యదర్శి ఎస్ కిషన్, ఉపాధ్యక్షులు కోటయ్య, రామ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు, ఎం లక్ష్మమ్మ మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ బ్యూరో చీఫ్ బీవీఎన్.పద్మరాజుకు పితృవియోగం


(ఫైల్)

- అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

నవతెలంగాణ దినపత్రిక రాష్ట్ర బ్యూరో చీఫ్ బీవీఎన్.పద్మరాజు తండ్రి బొల్లేపల్లి పెద్దవెంకటరాజు(66) ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం వెంకటరాజు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెంకటరాజు ఈ ప్రాంతంలో జరిగిన ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణకు కృషి చేయడంతో పాటు ఈ ప్రాంతంలో పలువురిని ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకోవడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. నివాళులర్పించిన వారిలో.. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.బసవపున్నయ్య, మఫిషియల్ ఇన్‌చార్జి వేణుమాధవ్, బ్యూరో రిపోర్టర్లు వెంకన్న, జగదీశ్, హరి, జిల్లా రీజినల్ మేనేజర్ పి.మట్టయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, గ్రామశాఖ కార్యదర్శి మడూరి నర్సింహాచారి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్త ఐక్యఉద్యమం

- లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాడుతాం : ఎం.సాయిబాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టం, 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టాల రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమం చేస్తామని సీడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్రస్థాయి వర్క్‌షాపు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. రామ్మోహన్ అధ్యక్షతన జరిగింది. సాయిబాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి ముందు, ఆ తర్వాత కార్మికవర్గం తమ రక్తాన్ని చిందించి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నాలుగు కోడ్‌లతో బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. ఈ విధానాలపై కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు, ఉపాధ్యక్షులు డి.లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని స్వాగతిస్తున్నాం

- టీజీవో ఇంటర్ విద్యాఫోరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యలో విద్యార్థుల జవాబు పత్రాలను ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని స్వాగతిస్తున్నామని టీజీవో ఇంటర్ విద్యాఫోరం స్వాగతించింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షులు ఎ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి ప్రవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అపోహలకు తావులేకుండా ఆన్‌లైన్ మూల్యాంకనం చేపట్టాలని నిర్ణయించడం శుభపరిణామమని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సస్పెండైన, జీజేఎల్ఏ నాయకుడు అపోహలు సృష్టించడం వల్ల ఎవరికి మేలు కలుగుతుందని ప్రశ్నించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ రంగారెడ్డి జిల్లాలోని జిహెచ్ఎంసి పరిధిలోని రాజేంద్రనగర్ మండలంలోని హైదర్‌గూడ గ్రామంలోని సర్వే నెంబర్లు 160,161,162/ఎ, 162/ఎఎ, 163,164, 165, 166/ఎ, 166/ఎఎ, 166/ఇ, 167& 168లోని ప్లాట్ నెం.7 యొక్క విస్తీర్ణం 585చ.గ., ప్లాట్ నెం.8 యొక్క విస్తీర్ణం 537& ప్లాట్ నెం.9 యొక్క విస్తీర్ణం 547.5 చ.గ. మొత్తం కలుపుకొని స్థలం విస్తీర్ణం 1669.5 చ.గ. ఆస్తిని దీని యొక్క యజమానులు: 1) డాక్టర్ అన్నపరెడ్డి వెంకట గురవా రెడ్డి, తండ్రి: ఎస్.సత్యనారాయణ రెడ్డి, 2) డాక్టర్ బత్తిని నాగరాజు, తండ్రి: స్వర్గీయ శ్రీ బత్తిని వెంకటేశ్వర్లు, 3) శ్రీ అన్నపరెడ్డి హరిహర ప్రసాద్ రెడ్డి, తండ్రి: డాక్టర్ ఎ.సత్యనారాయణ రెడ్డి, 4) శ్రీ గుర్రం కరుణాకర్ రెడ్డి, తండ్రి: శ్రీ లింగమల్లు అంజనేయులు, 5) డాక్టర్ లింగమల్లు మోహన్ భాస్కర్ రావు, తండ్రి: శ్రీ లింగమల్లు అంజనేయులు, అందరి నివాసం: హైదరాబాద్ వారి వద్ద నుంచి కొనుగోలు చేసేందుకు అంగీకరించారు మరియు దీని యొక్క విక్రయ లావాదేవీకి సంబంధించి కొంత మొత్తాన్ని అడ్వాన్స్‌గా చెల్లించారు.

ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు లేదా సంస్థలు లేదా బ్యాంకులు పైన పేర్కొన్న సదరు ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఎలాంటి అక్షేపణ, హక్కులు, వివాదం,విక్రయ లావాదేవీలు ఉన్నట్లయితే వారు దిగువ పేర్కొన్న సంతకందారును సంబంధింత డాక్యుమెంట్లతో సంప్రదించాలని కోరడమైనది. ఒకవేళ అక్షేపణలు/ హక్కులు/ వివాదానికి సంబంధించిన ప్రతికూల పత్రాలు ఉన్నట్లయితే ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుంచి ఏడు(7) రోజుల్లోపు సంప్రదించాలి లేని పక్షంలో మా క్లయింట్లు కొనుగోలుకు సంబంధించిన లావాదేవీలు పూర్తి చేస్తారు. ఒకవేళ నిర్దిష్ట గడువు ముగిసిన అనంతరం ఎలాంటి అక్షేపణలు వచ్చినట్లయితే పరిగణనలోకి తీసుకోబడవని తెలియజేయనైనది.

సం/- మెసర్స్ జక్కుల శ్రీధర్ అడ్వొకేట్
ఫ్లాట్ నెం.304, ఒపేరా బ్లాక్-ఎ, ఫార్చ్యూన్ విల్లా రోడ్డు, మహేంద్ర హిల్స్, ఈస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్-26. మొబైల్ నెం.9949444404

EPR PHARMACEUTICALS PRIVATE LIMITED
(UNDER LIQUIDATION)
CIN: U24239TG2003PTC040924
Plot No.557, Road No.31, Jubilee Hills, Hyderabad, Telangana, 500033

కంపెనీ యొక్క సభ్యుల యొక్క తుది సమావేశం నిర్వహణకు సంబంధించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం,1956లోని సెక్షన్ 497లోని నిబంధనల ప్రకారం, కంపెనీ యొక్క సభ్యుల యొక్క తుది సర్వసభ్య సమావేశం **శనివారం,01, ఏప్రిల్, 2023 తేదీన ఉదయం గం.11-00** సమయంలో ప్లాట్ నెం.557, రోడ్డు నెం.31, జూబ్లీహిల్స్,హైదరాబాద్, తెలంగాణ-500 033 వద్ద నిర్వహించబడును. సదరు సమావేశం ద్వారా కంపెనీ ఏవిధంగా మూతవేయబడిందో దీనికి సంబంధించిన ఖాతాలను ముందుంచబడును మరియు కంపెనీకి సంబంధించిన ఆస్తిని ఏవిధంగా విక్రయించబడిందో తెలపబడును మరియు లిక్విడేటర్ ద్వారా దీనికి సంబంధించిన వివరణ ఇవ్వబడును మరియు కంపెనీ యొక్క ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టబడును, తద్వారా కంపెనీ యొక్క పుస్తకాలు, అకౌంట్లు మరియు డాక్యుమెంట్లు మరియు లిక్విడేటర్ యొక్క డిస్పోజల్‌పై వివరించబడును.

For EPR PHARMACEUTICALS PRIVATE LIMITED

ప్రదేశం : 27-02-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- వై. సూర్యనారాయణ
అడ్వొకేట్, లిక్విడేటర్

ఇండియన్ బ్యాంక్ Indian Bank — ALLAHABAD
మల్లాపురం బ్రాంచ్
హైదరాబాద్ జోన్, డోర్ నెం.4-42-3, ఇఎస్ఐ హాస్పిటల్ దగ్గర, నాచారం మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500076. ఫోన్ నెం.040-27172988, 040-27177890

అనుబంధం-4 (రూల్- 8(1) ప్రకారం)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ పేర్కొన్న ఇండియన్ బ్యాంక్ యొక్క దిగువ సంతకందారైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్స్ 8 మరియు 9కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత: దరఖాస్తుదారురాలు: 1.శ్రీమతి అదపాల రమాదేవి, భర్త: అదపాల ఇంద్రసేనా రెడ్డి, చిరునామా-1: డోర్ నెం.17-1-391/5/52, సరస్వతి నగర్, శిశు మందిర్ దగ్గర, సైదాబాద్, హైదరాబాద్-500059, మొబైల్: 9985353433, చిరునామా: ఫ్లాట్ నెం.452, అన్నపూర్ణ కాలనీ, రోడ్ నెం.2, బడంగ్‌పేట్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-95505 85858, సహ-దరఖాస్తుదారుడు: 2.శ్రీ అదపాల ఇంద్రసేనా రెడ్డి, తండ్రి: శ్రీ రాజి రెడ్డి,డోర్ నెం.17-1-391/5/52, సరస్వతి నగర్, శిశు మందిర్ దగ్గర, సైదాబాద్, హైదరాబాద్-500059, మొబైల్: 9985353433, శ్రీమతి అదపాల రమాదేవి (దరఖాస్తుదారులు), భర్త: శ్రీ అదపాల ఇంద్రసేనా రెడ్డి, శ్రీ అదపాల ఇంద్రసేనా రెడ్డి (సహ-దరఖాస్తుదారుడు), తండ్రి: శ్రీ రాజి రెడ్డి వారు మా యొక్క మల్లాపురం బ్రాంచ్ వారికి బకాయి ఉన్న మొత్తం రూ.29,49,571/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే) మొత్తాన్ని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు భవిష్య వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించాలని కోరుతూ 15-11-2022 తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి అతడికి/ఆమెకు దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 మరియు 9 ప్రకారం 22, జనవరి, 2023 తేదీన దిగువ పేర్కొన్న ఆస్తిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా ఇండియన్ బ్యాంక్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని హెచ్చరించడమైనది. రుణగ్రహీత నుంచి తేది:21-02-2023 నాటికి బకాయి ఉన్న రూ.29,75,659/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల యాభై తొమ్మిది మాత్రమే)
వడ్డీతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించుటలకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది.

స్థిరాస్తికి సంబంధించిన షెడ్యూల్ : ఆస్తులకు సంబంధించి దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించబడింది. తనఖాపెట్టిన ఆస్తులు: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క ప్లాట్ నెం.45 తూర్పు భాగం, సర్వే నెం.169, విస్తీర్ణం 250చ.గ. లేదా 209 చ.మీ. బడంగ్‌పేట్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయతీ, మరియు హద్దులు: ఉత్తరం: 25'వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.5, తూర్పు: ఫ్లాట్ నెం.453, పడమర: ఫ్లాట్ నెం.452 పడమటి భాగం.

తేది:22-02-2023
ప్రదేశం:హైదరాబాద్

(మీనాక్షి వర్మ)
అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్
ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్

యూనియన్ బ్యాంక్ Union Bank of India — అస్సెట్ రికవరీ బ్రాంచ్,
249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500 038.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, ఇందుమూలంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్ 3 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా రుణగ్రహీతలు/హామీదారులు: శ్రీ చంద్రశేఖర్ రుద్రాక్ష మరియు శ్రీమతి కందుకూరి మౌనిక గారికి నోటీసులో పేర్కొన్న మరియు బకాయి ఉన్న రూ.26,73,861.32/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మరియు ముప్పై రెండు పైసలు మాత్రమే) మొత్తాన్ని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు చెల్లించాలని 05-12-2019 తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీతలు మరియు హామీదారులు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు/హామీదారులకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని/ఆస్తులను 23-02-2023 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతకు/హామీదారుడికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్(8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా కోరడమైనది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు/హామీదారులకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి/ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఒకవేళ లావాదేవీలను నిర్వహించదలచినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ వారికి బకాయి ఉన్న రూ.35,26,646.76/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల నలభై ఆరు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే) వడ్డీతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

స్థిరాస్తి యొక్క వివరాలు:
ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ న ఎం.402, నాలుగో అంతస్తు, ఇంటి నెం.5-49/151& 7-1-15/2, ప్లాట్ నెం.151&152, సర్వే నెం.90&92, నిర్మిత విస్తీర్ణం 1000 చ.అ. పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో పాటుగా యుడిఎస్ 22చ.గ. మొత్తం విస్తీర్ణం 440చ.గ. ప్రత్విక రెసిడెన్సీ, శ్రీనివాస నగర్ కాలనీ, టెంపుల్ అల్వాల్, మల్కాజిగిరి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ. దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.401, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది:23-02-2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్
సిపి(సిఎఎ) నెం.13/230/హెచ్‌డిబి/2023
దీనితోపాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.1/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 విషయంలో
మరియు
సదరు యాక్ట్‌లోని ఇతర వర్తింపదగిన నిబంధనల విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
ఇరువురి మధ్య
మాలక్ష్మి ఇన్‌ఫ్రా వెంచర్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ")
మరియు
మాలక్ష్మి ప్రాపర్టీ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("ఫస్ట్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ")
మరియు
తేజస్విని ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("సెకండ్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ")
మరియు
రాయచెర్ల పవర్ ప్రయివేట్ లిమిటెడ్ ("థర్డ్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ")
మరియు
మాలక్ష్మి ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మాలక్ష్మి ప్రాపర్టీస్ రియల్‌కాన్ ప్రయివేట్ లిమిటెడ్)
("ఫోర్త్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ")
మరియు
మాలక్ష్మి ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ("ఫిఫ్త్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ")
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

మెసర్స్ మాలక్ష్మి ఇన్‌ఫ్రా వెంచర్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు45200టిజి2007పిటిసి052469 మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: మాలక్ష్మి కోర్టుయార్డ్, సర్వే నెం.157,ఖాజాగూడ గ్రామం, చిత్రపురి కాలనీ పోస్ట్, హైదరాబాద్-500014, తెలంగాణ, ఇండియా, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ పవన్ కుమార్ బాంగ్ (డిఐఎన్:03614791), సమాచారం కోసం- ఇ-మెయిల్: cs@malaxmi.in మరియు ఫోన్:7738561210 .....పిటిషనర్/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ

మెసర్స్ మాలక్ష్మి ప్రాపర్టీ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు45200టిజి2006పిటిసి050493 మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: మాలక్ష్మి కోర్టుయార్డ్, సర్వే నెం.157,ఖాజాగూడ గ్రామం, చిత్రపురి కాలనీ పోస్ట్, హైదరాబాద్-500014, తెలంగాణ, ఇండియా, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ కరంకి నాగరాజు (డిఐఎన్: 03629456), సమాచారం కోసం- ఇ-మెయిల్: cs@malaxmi.in మరియు ఫోన్:7738561210 ......పిటిషనర్/ఫస్ట్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

మెసర్స్ తేజస్విని ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు45200టిజి2004పిటిసి043311 మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఇంటి నెం.1-96/3, 'మందారం', సర్వే నెం.49/ఎ, గోపాలపురం గ్రామం, మహారాజ్‌పేట్, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-501203, తెలంగాణ, ఇండియా, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ సతీష్ కుమార్ చీమకుర్తి (డిఐఎన్:06913884), సమాచారం కోసం- ఇ-మెయిల్: cs@malaxmi.in మరియు ఫోన్:7738561210 .....పిటిషనర్/ సెకండ్ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

మెసర్స్ రాయిచెర్ల పవర్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956 లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క సిఐఎన్: యు40104టిజి2004పిటిసి044296 మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: మాలక్ష్మి కోర్టుయార్డ్, సర్వే నెం.157,ఖాజాగూడ గ్రామం, చిత్రపురి కాలనీ పోస్ట్, హైదరాబాద్-500014, తెలంగాణ, ఇండియా, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ సతీష్ కుమార్ చీమకుర్తి (డిఐఎన్:06913884), సమాచారం కోసం- ఇ-మెయిల్: cs@malaxmi.in ... [illegible]

[illegible]

తేది:27-02-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- [illegible] పిటిషనర్ కంపెనీల తరపు కౌన్సెల్
నిర్మల్ టవర్స్ 403, ప్లాట్ నెం.106, [illegible] ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500 082.

అనుబంధం IV
(మూడవది నిబంధన 8(1))
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ **(CIN:L65922DL2005PLC136029)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLKUK00374894** లో తేదీ **18.02.2020** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **33,14,639** (ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **భగవాన్ జల మరియు రోజియా** లను కోరుతూ తేదీ **19.02.2020** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **22.02.2023** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **18.02.2020** నాటికి ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. **33,14,639** (ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-3 (గ్రౌండ్ ఫ్లోర్‌లో) 1550 చదరపు అడుగుల బిల్ట్ అప్ ప్రాంతం గలది. (కామన్ ఏరియాతో సహా) 40 చదరపు గజాలు (466.66 చదరపు గజాలు) విస్తీర్ణంలో ఉన్న ప్రదేశం, విభజించబడని వాటాతో పాటు. సర్వే నెం.నంబర్లలో 7,8,11,13 మరియు 14 లలో రితికా రెసిడెన్సీ అని పిలవబడే భవనంలో సాధారణ కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా గజాలు ప్లాట్ బేరింగ్. 108 సి మరియు 108 డి 466.66 చదరపు గజాలు (ప్రతి ప్లాట్ 233.33 చదరపు. గజాలు) లేదా 390.12 చదరపు మీటర్లు. బాచుపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండల్, ఆర్ ఆర్‌జిల్లా, హైదరాబాద్ -500090, తెలంగాణ, ఫ్లాట్ నం.జి-3 (గ్రౌండ్ ఫ్లోర్) యొక్క సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి:

తూర్పు : పొరుగువారి ప్రదేశం — పశ్చిమం : కారిడార్
ఉత్తరం : ఆకాశం — దక్షిణం : ఓపెన్ పార్క్

తేదీ : 22.02.2023
స్థలం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.
T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866, 27892377 & 27890117

NOTICE OF THE SECOND ANNUAL GENERAL MEETING

The Second Annual General Meeting of **A.P. Janata Co-operative Urban Bank Ltd.**, (TA No.1472/1999) for the year 2022-23 will be held at 5.00 PM on **Thursday the 16th March, 2023** at the Bank Premises, Minerva Complex, SD Road, Secunderabad-500003 to transact the business as per the following Agenda.

AGENDA

1. Confirmation of the minutes of the last General Body Meeting held on 31-07-2022.
2. To note and ratify the admission of new members, allotment of shares, allotment of Additional Shares, Share transfers and withdrawal/refund of Share Capital from 01-07-2022 to 28-02-2023.
3. To note and ratify all the Investments and Withdrawals / Redemptions made during the period from 01-07-2022 to 28-02-2023.
4. To note and ratify the Loans and Advances sanctioned including Cheques / DDs/BCs discounted/purchased during the period from 01-07-2022 to 28-02-2023.
5. To approve the Annual Budget estimates for the year 2023-24.
6. Appointment/reappointment of Statutory Auditors for Audit of our Bank accounts for the financial year 2022-23.
7. Any other matter with the permission of Chair.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Place : Secunderabad
Date : 27-02-2023

Sd/- (G.Haridhar)
Chief Executive Officer

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎస్ఎంఇసిసి సెంటర్, హైదరాబాద్, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్‌బిఐ గన్‌ఫౌండ్రి, స్టేట్ స్కూల్ ఎదురుగా, అబిడ్స్, హైదరాబాద్-500001, ఇ-మెయిల్: sbi.21122@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) & 8(2) ప్రకారం) (స్థిరాస్తి కోసం)

ఏదైతే, దిగువ పేర్కొన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎంఇ సెంటర్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన రూల్3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న రుణగ్రహీతకు తేది:25-10-2021 డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత పేరు: మెసర్స్ న్యూ అహ్మద్ టెక్స్‌టైల్స్, 21-1002/2, మొదటి అంతస్తు, మస్జిద్ మిర్జుమునావర్, హైకోర్టు రోడ్డు, రికాబ్‌గంజ్, హైదరాబాద్-500002 (9849234062), దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు: మొహమ్మద్ సలాహుద్దీన్, 20-7-44/29ఎ, ఖాజీపుర, షాలిబండ, హైదరాబాద్-500002. అకౌంట్ నెంబర్:35078802596 చిరునామాదారుకు నోటీసులో పేర్కొన్న విధంగా తేది:22-10-2021 నాటికి బకాయి ఉన్న రూ.7,85,905/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల ఐదు మాత్రమే) మొత్తాన్ని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీత/ హామీదారుడు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా, రుణగ్రహీత/హామీదారుడికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం 24, ఫిబ్రవరి,2023 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది మరియు ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న మరియు ఛార్జ్ అయి ఉన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఒకవేళ ఎలాంటి లావాదేవీలు నిర్వహించాల్సిన వచ్చినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎంఇ సెంటర్, హైదరాబాద్ వారికి తేది:22-10-2021 నాటికి బకాయి ఉన్న (ప్రస్తుత బకాయి ఉన్న మొత్తం రూ.4,23,176+ వడ్డీ) రూ.7,85,905/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల ఐదు మాత్రమే) మరియు ఇతర వ్యయాలను కలుపుకొని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్13 సబ్‌సెక్షన్8 ప్రకారం,తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తికి సంబంధించిన వివరాలు :
ఆస్తికి సంబంధించి మున్సిపల్ పరిధిలోని ఇంటి నెం.20-7-44/29/ఎ, విస్తీర్ణం 250.00 చ.గ. లేదా 202.50చ.మీ., ఖాజీపుర, హైదరాబాద్, ఏపి, దీని యొక్క ప్లాన్ ఎరుపు వర్ణంలో చూపబడింది మరియు దీనికి సంబంధించిన సేల్ డీడ్ యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి యొక్క నివాసం, దక్షిణం: సబ్-రోడ్డు 19'-8" వెడల్పు, తూర్పు: పొరుగువారి యొక్క ఇంటి నెం.20-7-44/32/ఎ, పడమర: సబ్-రోడ్డు 22'-6" వెడల్పు.
సదరు ఆస్తి శ్రీ మొహమ్మద్ సలాహుద్దీన్, తండ్రి: మొహమ్మద్ రుక్నుద్దీన్ పేరిట ఉన్నది, దీని యొక్క రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.750/2003, తేది:02-07-2003 ఎస్ఆర్ఓ. చార్మినార్ ఫైల్‌పై రిజిస్టర్ అయి ఉన్నది.

తేది:24-02-2023,
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

OFFER OPENING ADVERTISMENT FOR THE BUY BACK OF EQUITY SHARES THROUGH TENDER OFFER UNDER THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (BUYBACK OF SECURITIES) REGULATIONS, 2018, ("SEBI BUYBACK REGULATIONS") AS AMENDED FOR THE ATTENTION OF EQUITY SHAREHOLDERS / BENEFICIAL OWNERS OF THE EQUITY SHARES OF SOFTSOL INDIA LIMITED ("COMPANY")

SoftSol — Taking IT to the next level

SoftSol India Limited

CIN: L72200TG1990PLC011771
Registered Office: Plot No.4, Software Units Layout, Madhapur, Hyderabad – 500 081, Telangana, India.
Phone: + 91-40-4256 8500, Fax: +91-40-4256 8600 Website: www.softsolindia.com E-mail: cs@softsol.com

BUYBACK OF UPTO 20,58,824 FULLY PAID-UP EQUITY SHARES, OF FACE VALUE OF INR 10/- EACH ("EQUITY SHARES"), REPRESENTING 12.24% OF THE ISSUED, SUBSCRIBED AND PAID-UP EQUITY SHARE CAPITAL OF THE COMPANY AS ON MARCH 31, 2022 ("BUYBACK"). THE BUYBACK WILL BE UNDERTAKEN ON A PROPORTIONATE BASIS, FROM THE ELIGIBLE SHAREHOLDERS HOLDING EQUITY SHARES AS ON JANUARY 13, 2023 ("RECORD DATE"), BY WAY OF A TENDER OFFER THROUGH THE STOCK EXCHANGE MECHANISM ("TENDER OFFER"), FOR CASH AT A PRICE OF INR 170/- (INDIAN RUPEES ONE HUNDRED AND SEVENTY ONLY) ("BUYBACK PRICE") PER EQUITY SHARE FOR AN AGGREGATE AMOUNT OF UPTO INR 35,00,00,000/- (INDIAN RUPEES THIRTY FIVE CRORES ONLY) ("BUYBACK SIZE")

This Offer Opening Advertisement is to be read together with:

a) the public announcement in connection with the Buyback was published on December 23, 2022 in the following news papers: i) Financial Express (English - All Editions) ii) Jansatta (Hindi - All Editions) and (iii) Nava Telangana (Telugu – Hyderabad Edition) (**"Public Announcement"**);
b) the draft letter of offer dated December 29, 2022 in connection with the Buyback (**"Draft Letter of Offer"**); and
c) the letter of offer dated February 23, 2023 in connection with the Buyback (**"Letter of Offer"**).

Capitalised terms used but not defined in this Offer Opening Advertisement shall have the meaning assigned to such terms in the Letter of Offer.

In terms of Regulation 8(I) of the SEBI Buyback Regulations, the Draft Letter of Offer was submitted to SEBI on December 29, 2022. SEBI, vide its letter bearing reference no. SEBI/HO/CFD/CFD-RAC-DCR1/P/OW/2023/7671/1 dated February 22, 2023 ("SEBI Observation Letter"), issued its comments on the Draft Letter of Offer in terms of Regulation 8(ii) of the SEBI Buyback Regulations. These comments have been suitably incorporated in the Letter of Offer.

The dispatch of the Letter of Offer to the Eligible Shareholders of the Company holding Equity Shares on the Record Date i.e. Friday, January 13, 2023 has been completed by February 25, 2023 through electronic mode to the shareholders whose e-mail ids are available with the Company and also through professional courier at the address registered in India to all the shareholders.

The Letter of Offer and the Form of Acceptance-cum-Tender Form is available on the website of the Company (www.softsolindia.com), SEBI (www.sebi.gov.in), the Registrar to the Buyback https://kosmic.kfintech.com/karisma/buybackofferv2.aspx, the Manager to the Buyback (www.akasamconsulting.com), Stock Exchange: BSE (www.bseindia.com). In case of non-receipt of the Letter of Offer, the Eligible Shareholders, if they so desire, may download the Letter of Offer or the Form of Acceptance-cum-Tender Form from the websites indicated above.

Record Date and Ratio of Buyback as per the Buyback Entitlement in each Category:

The Buyback Entitlement ratio for the shareholders is as below:

Category	Entitlement Ratio in the Buyback
Reserved Category for Small Shareholders	9 Equity Shares for every 11 Equity Shares held as on the Record Date
General Category for all other Eligible Shareholders	5 Equity Shares for every 47 Equity Shares held as on the Record Date

*The above ratio of Buy back is approximate and provides an indicative Buyback Entitlement. Any computation of entitled Equity Shares using the above ratio may provide a slightly different number due to rounding off. The actual Buyback Entitlement for Reserved Category for Small Shareholders is 81.8163514% and General Category for all other eligible Shareholders is 10.6414981%.

For details, refer to "**Record Date and Ratio of Buyback as per the Buyback Entitlement in each Category**" on page 33 of the Letter of Offer.

Instruction to Eligible Shareholders

All the Eligible Shareholders of the Company, holding shares in dematerialized and physical form, registered or unregistered are eligible to participate in this Buyback at any time during the period from Buyback Opening Date (March 03, 2023) to Buyback Closing Date (March 17, 2023) ("Tendering Period") for this Buy-Back:

(a) In case the Shares are held in Dematerialised Form Eligible Shareholders who desire to tender their Equity Shares in the electronic form under the Buyback would have to do so through their respective Seller Member by indicating to their broker the details of Equity Shares they intend to tender under the Buyback as per the procedure specified in Clause 21.23 on page 39 of the Letter of Offer.
(b) In case the Shares are held in Physical Form: Eligible Shareholders holding Equity Shares in physical form may participate in the Buyback through their respective Selling Broker by providing the relevant information and documents as mentioned in Clause 21.24 on page 41 of the Letter of Offer.
(c) In case of non receipt of the Letter of Offer: The Eligible Shareholder may tender Equity Shares under the Offer in terms of the procedure specified in Clause 21 on page 36 of the Letter of Offer.

An Eligible Shareholder holding share in physical form may also participate in the Buyback by downloading the Tender Form from the website of the Company i.e., www.softsolindia.com or the website of the Registrar i.e., www.kfintech.com or by providing their application in writing on plain paper to the Registrar, signed by Eligible Shareholder or all Eligible Shareholders (in case Equity Shares are in joint name) stating name, address, folio number, number of Equity Shares held, share certificate number, number of Equity Shares tendered for the Buyback and the distinctive numbers thereof, bank account details together with the original share certificate(s), copy of Eligible Shareholders PAN card(s) and executed Form SH-4 in favour of the Company. The transfer Form (SH-4) can be downloaded from the website of the Company SoftSol India Limited i.e., www.softsolindia.com or the website of the Registrar; Kfin Technologies Limited i.e., www.kfintech.comor the website of the Manager to the Offer; akasam consulting private limited www.akasamconsulting.com Eligible Shareholders must ensure that the Tender Form, along with the TRS and requisite documents (as mentioned in clause 21.22.2 on page 39), reach the Registrar on or before the Buyback Closing Date (by 5:00 p.m.). If the signature(s) of the Eligible Shareholders provided in the plain paper application differs from the specimen signature(s) recorded with the Registrar / Company or are not in the same order (although attested), the Company / Registrar shall have a right to reject such applications. Registrar to the Buyback has created a web link https://kosmic.kfintech.com/karisma/buybackofferv2.aspx to enable the shareholders to access the offer related documents; Letter of Offer, Tender Forms, Transfer Deed, etc.

Eligible Shareholders have to ensure that their bid is entered by their respective Seller Member in the electronic platform to be made available by BSE before the Buyback Closing Date.

Sr. No.	Activity	Schedule of Activities	
		Day	Date
1.	Date of Board Meeting approving the proposal for the Buyback	Monday	November 14,2022
2.	Date of declaration of the result of the postal ballot for passing special resolution by the Equity Shareholders of the Company, approving the Buyback	Wednesday	December 21,2022
3.	Date of Public Announcement for the Buyback	Thursday	December 22,2022
4.	Date of publication of the Public Announcement for the Buyback in news papers	Friday	December 23, 2022
5.	Record Date for determining the names of the Eligible Shareholders and the Buyback Entitlement	Friday	January 13,2023
6.	Buyback Opening Date	Friday	March 03, 2023
7.	Buyback Closing Date	Friday	March 17, 2023
8.	Last date of receipt of completed Tender Form and other specified documents including physical certificates (if and as applicable) by the Registrar to the Buyback	Friday	March 17, 2023
9.	Last date of verification of Tender Forms by Registrar to the Buyback	Tuesday	March 21, 2023
10.	Last date of intimation to the Stock Exchanges regarding Acceptance / non-acceptance of tendered Equity Shares by the Registrar to the Buyback	Tuesday	March 21, 2023
11.	Last date of completion of settlement of bids on the DSE	Thursday	March 23, 2023
12.	Last date of dispatch of share certificate(s) by the Registrar to the Buyback//return of unaccepted Demat Shares by the Stock Exchanges to Eligible Shareholders/payment to Eligible Shareholders.	Thursday	March 23, 2023
13.	Last date of extinguishment of the Equity Shares bought back	Thursday	March 30, 2023

*Eligible Shareholders are required to submit their form(s) with their broker for bidding. After entering a valid bid, the seller member should send either by registered post / courier to the Registrar to the Buyback the Tender Forms along with the requisite documents, super scribing the envelope as **"SoftSol India Limited – Buyback 2022-23"**, or hand deliver the same to the Registrar to the Buyback at the address mentioned on the cover page or in Clause 19 of the Letter of Offer.

Note: Where last dates are mentioned for certain activities, such activities may happen on or before the respective last dates

Further, Eligible Shareholders are required to refer to Clause 21 of the Letter of Offer ("Procedure for Tender Offer and Settlement") in relation to the detailed procedure for tendering their Equity Shares in the Offer and are required to adhere to and follow the procedure outlined therein.

In terms of Regulation 24(i)(a) of the SEBI Buyback regulations, the Board of Directors accepts responsibility for all the information contained in this offer Opening Advertisement and confirms that this offer Opening Advertisement contains true, factual and material information and does not contain any misleading information.

akasam transcending horizons
akasam consulting private limited
CIN: U74140TG2000PTC035024
"akasam" 10-1-17/1/1, level 3 & 4,
Masab Tank, Hyderabad – 500 004, Telangana, India
Telephone No.: +91-40-6644 4999/55
Contact Person: M P Naidu (Mobile 99496 95940)
Email: info@akasamconsulting.com; mpnaidu@akasamconsulting.com
Website: www.akasamconsulting.com
SEBI Registration No.: INM000011658
Validity Period: Permanent

KFINTECH
Kfin Technologies Limited
CIN:U72400TG2017PTC117649
Selenium, Tower B, Plot No:- 31 & 32, Financial District Nanakramguda, Serilingampally Hyderabad, Rangareddy, Telangana 500032, India
Telephone No.:+9140 67162222;Toll free no: 1-800-3094-001 Fax: +91 4023001153
Contact Person: M Murali Krishna
Email:softsol.buyback@kfintech.com; Website: www.kfintech.com
Investor Grievance Email: einward.ris@kfintech.com
SEBI Registration No.: INR000000221 Validity Period: Permanent

For and on behalf of the Board of Directors of SoftSol India Limited

Sd/-	Sd/-	Sd/-
Bhaskara Rao Madala	**Dr. T Hanuman Chowdary**	**Baddam Laxman**
Whole-time Director	Director	Company Secretary & Compliance Officer
DIN: 00474589	DIN: 00107006	Membership No. ACS-20625

Date: February 27, 2023
Place: Hyderabad


సంపాదకీయం

ఎండలు మండే కాలం...

ఈ సారి వేసవిలో ఉష్ణోగ్రతలు గతం కన్నా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే వివిధ వాతావరణ సంస్థలు, శాస్త్రవేత్తలు ఈ రకమైన హెచ్చరికలు చేశారు. ఫిబ్రవరి నెల పూర్తికాకముందే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటకలో 35 నుండి 39 సెల్సియస్ డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ

> తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరా వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే అభాగ్యులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకునేదానికన్నా ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగు కార్యాచరణతో ముందుకు రావాలి.

రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకోగా, అనేక చోట్ల సాధారణం కన్నా ఐదు నుండి ఆరు డిగ్రీలు ఎక్కువగా నమోదయింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత పెరిగింది. మార్చి నెల ప్రారంభం కాకుండానే ఈ స్థాయిలో ఎండలు మండటం ఇటీవల సంవత్సరాల్లో ఇదే ప్రథమం. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ వేసవి ప్రభావం తీవ్రంగానే ఉంటుందన్న నివేదికలు కొంత కాలంగా వస్తూనే ఉన్నాయి. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో స్పందన కానరావడం లేదు. మండే ఎండలు ముంచుకొచ్చి, చుక్కనీటికి అంగలారుస్తూ వడగాలులకు జనం పిట్టల్లా రాలిపోతే కానీ కదలరా? ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోరా? అన్న ప్రశ్నలు సహజంగానే ఉదయిస్తాయి.



వాతావరణ శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణుల నుండి అందుతున్న వివిధ రకాల అంచనాలతో పాటు, ఈ వేసవికి సంబంధించి ఇప్పటికే మూడు హెచ్చరికలు మన దేశంలోని పరిశోధన సంస్థల నుండి కేంద్ర ప్రభుత్వానికి అందాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చి (ఐసిఎఆర్) దాదాపు వారం రోజుల క్రితం రైతుల కోసం విడుదల చేసిన సూచనలలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఉష్ణోగ్రతలతో పాటే పసుపుపచ్చ పురుగు కూడా విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించింది. వేసవి తీవ్రతకు సంబంధించి ఇది మొదటి హెచ్చరిక కాగా, ఆ తరువాత మూడు రోజులకే ఇండియన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండి) అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉత్తర భారత దేశంలో గోధుమ పంటతో పాటు, ఇతర పంటల ఉత్పత్తి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని హెచ్చరించింది. 21న విడుదల చేసిన మరో ప్రకటనలో ఉత్తరభారత దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా మూడు నుండి ఐదు డిగ్రీలు అదనపు ఉష్ణోగ్రతలు కొద్దిరోజుల పాటు నమోదయ్యే అవకాశం ఉందని, ఆ తరువాత కూడా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గత ఏడాది ఇటువంటి పరిస్థితుల కారణంగా ఉత్తరభారత దేశంలో గోధుమల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా మార్కెట్లో గోధుమలకు కొరత ఏర్పడింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద 11రాష్ట్రాలకు చేయవలసిన గోధుమల సరఫరాను చేయలేక కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. దాదాపుగా అవే పరిస్థితులు పునరావతమవుతున్నా కేంద్ర ప్రభుత్వంలో ఇంతవరకు చలనం లేకపోవడం బాధ్యతారాహిత్యం కాదా?

దీనికి తోడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న హెచ్చరికలు సైతం వెలువడుతున్నాయి. బ్రిటన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంట్‌తో పాటు, వివిధ అంతర్జాతీయ సంస్థల అంచనాల ప్రకారం ఎల్‌నినో కారణంగా మార్చి-ఏప్రిల్ నెలల మధ్య కాలం నుంచే ఉష్ణోగ్రతలు, వడగాలులు తీవ్రతరం కానున్నాయి. భూతాపం కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయిన సంవత్సరంగా 2016 ప్రపంచ చరిత్రలో నిలిచిపోయింది. ఎల్‌నినో కారణంగా మళ్ళీ అటువంటి పరిస్థితులే ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళనలు నిపుణుల్లో వ్యక్తమవు తున్నాయి. అంటే రానున్నది కేవలం ఎండాకాలం... మండేకాలం మాత్రమే కాదు! అంతకన్నా గడ్డు కాలం! ఈ నేపథ్యంలో అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరా వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే అభాగ్యులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకునేదానికన్నా ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగు కార్యాచరణతో ముందుకు రావాలి.

ఆశ్రిత విధానాలు, "జాతీయ ప్రయోజనాలు" అనే భ్రాంతి

సంజయ్ రాయ్

అదానీ గ్రూపు కంపెనీలపై హిండెన్‌బర్గ్ సంస్థ ఇచ్చిన నివేదిక చూపించిన ప్రభావంతోను, దానికి భారత ప్రభుత్వం రాజకీయంగా స్పందించిన తీరుతోను భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం చవిచూస్తున్న కొన్ని ఆందోళనకరమైన ధోరణులు బయటపడ్డాయి. భారత ప్రభుత్వం బడా పెట్టుబడికి రక్షణగా స్పందించిన విధానం అంత ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. నిజానికి గత రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రభుత్వం చేస్తున్నది అదే. ఇక ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అనేది కూడా అంత కొత్తదేమీ కాదని మనదేశంలో ప్రభుత్వానికి, పెట్టుబడి దారులకు మధ్య ఉండే సంబంధాల చరిత్రను పరిశీలించేవారికి తెలుస్తుంది. ఈ దేశంలో గుత్త పెట్టుబడిదారులు అమలులో ఉండే నియమ నిబంధనలను ప్రమాదకరమైన రీతిలో ఉల్లంఘించినప్పుడు వారిని అదుపు చేయవలసి వచ్చిన సందర్భాలలో ఏదో ఒక విధంగా వారికి ప్రయోజనాలు చేకూరేలా వ్యవహరిస్తూ, పాలకులు జాతీయ ప్రయోజనాలకు ద్రోహం చేస్తూనే ఉన్నారు.

తక్కినవారిని పక్కకు నెట్టి అత్యధిక ప్రయోజనాలను తమ స్వంతం చేసుకోడానికి అమలులో ఉండే నియమ నిబంధనలను మసిపూసి మారేడుకాయ చేయడం, అందుకోసం రాజకీయ అధినేతతో అత్యంత సన్నిహిత సంబంధాలను నెరపడం ఈ బడా పెట్టుబడిదారులకు మొదటినుంచీ అలవాటే. నయా ఉదారవాద విధానాల అమలు మొదలయ్యే మునుపు కొన్ని రంగాలలో కొద్ది బడా వ్యాపార సంస్థలమీదే అతి ఎక్కువగా ఆధారపడవలసిన సందర్భాలు తటస్థించినప్పుడు దానిని లోతుగా పరిశీలించిన దరిమిలా ఈ వ్యవస్థ రూపొందించిన నియమ నిబంధనలు గౌరవింపబడేటట్టు చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అలా ఏర్పరచిన కట్టుబాట్లను సైతం అతిక్రమించడం, బడా

> స్టాక్ మార్కెట్ జూదానికి ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను పణం ఒడ్డడం వలన కలిగే పర్యవసానాలు చాలా అవాంఛనీయమైనవిగా ఉంటాయి. అదానీ షేర్లు పడిపోవడం కొనసాగితే మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లుతుంది. దాని వలన అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా మార్కెట్ నుండి పెట్టుబడులు సేకరించడం దుస్సాధ్యం అవుతుంది. దాని వలన పెట్టుబడులు పెట్టే క్రమం దెబ్బ తింటుంది. ప్రస్తుతం నడుస్తున్న, త్వరలో మొదలు కానున్న మౌలిక వసతుల రంగ ప్రాజెక్టులు పూర్తి కావడం కష్టం అవుతుంది. కాబట్టి అదానీ ప్రయోజనాలు గనుక దెబ్బ తింటే దేశానికే నష్టం అనే చిత్త భ్రమ ఇక్కడి నుండే మొదలవుతుంది.

గుత్త పెట్టుబడిదారులు మరింత ఎక్కువగా ఆర్థిక సంపదను పోగేసుకోవడం కొనసాగింది.

ఇప్పుడు అదానీ వ్యవహారం మీద దుమారం రేగుతున్నప్పుడు దేశంలోని అత్యున్నత పదవిని అధిష్టించిన వ్యక్తి ఆ చర్చను పూర్తిగా వేరే దిశలో పక్కదోవ పట్టించేవిధంగా జోక్యం చేసుకున్న తీరుకు ఈ దేశ ప్రజానీకం ఆశ్చర్యపోయింది. దేశ ప్రధాని తన అధికారాన్ని ఉపయోగించి ఒక వ్యాపార సంస్థకి అత్యధిక ప్రయోజనాలు కల్పిస్తూ తక్కినవారికి అవకాశం లేకుండా చేసిన విధానాన్ని, కొందరిని బలవంతంగా లొంగదీసుకున్న విధానాన్ని అనేకులు అనేక విధాలుగా ప్రశ్నిస్తున్నారు. ఆ విధంగా సాగుతున్న అవినీతి పద్ధతులను, తప్పుడు మార్గాల ద్వారా అదానీ కంపెనీల షేర్లను ఎక్కువ విలువ ఉన్నట్టు చూపించడాన్ని ప్రశ్నించడం అంటే అది భారతదేశం సాధించిన విజయాలను ప్రశ్నించడమే అని, ప్రపంచవ్యాప్త మదుపుదారుల ముందు భారతదేశాన్ని తక్కువ చేసి చూపడమే అని ప్రధాని వ్యాఖ్యానించారు.

పార్లమెంటులో ఏ ప్రశ్న లేవనెత్తినా, తమకు మెజారిటీ ఉంది అన్న వాదనతో ఆ ప్రశ్నలను పట్టించుకోకపోవడమో, పక్కకు నెట్టివేయడమో, లేక బలవంతంగా తమ మాట నెగ్గించుకోవడమో పరిపాటి అయిపోయింది. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదం తెచ్చిపెట్టే ధోరణి. తమ పార్టీకి మెజారిటీ ఉంటే చాలు. ఇక ప్రజలకు ఏ విషయంలోనూ జవాబు చెప్పనవసరం లేదన్నమాట!

సరళీకరణ కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ యావత్తూ ఎటువంటి ఆర్థిక నిర్మాణ చట్రం పరిధిలో బిగించివేయ బడుతుందంటే అందులో ద్రవ్య పెట్టుబడి, కార్పొరేట్ల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా,ప్రజల ప్రయోజనాలుగా పరిగణించబడే పరిస్థితి ఏర్పడుతుంది. బడా కార్పొరేట్లు దేశ ఆర్థిక వ్యవస్థతో అంతకంతకూ మరింత ఎక్కువగా పెనవేసుకుపోతున్నారు. మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులు ఉపసంహరించ బడుతున్నాయి. వాటి వాటాలు స్టాక్‌మార్కెట్‌లో అమ్మకానికి పెడుతున్నారు. ఆ స్టాక్‌మార్కెట్ పదే పదే కుదేలవుతూ, షేర్ల విలువలు కరిగిపోతున్నాయి. మదుపుదారులలో అవి తీవ్ర ప్రకంపనలు కలిగిస్తున్నాయి. ఈ పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంగా లేదన్నదానికి సంకేతాలు. ఆర్థిక వ్యవస్థలో అంతకంతకూ ద్రవ్య పెట్టుబడి పాత్ర పెరుగుతూ పోతోంది. ఆ స్టాక్‌మార్కెట్ జూదంలో కార్పొరేట్ల లాభాలు అంతకంతకూ పెరుగుతుంటే మరోపక్క అక్కడ సంభవించే నష్టాలు మాత్రం సామాన్య మదుపుదారుల నెత్తిమీద పడుతున్నాయి. ఈ విధంగా జరగడం దేశ ప్రయోజనాలకోసమే అన్న భ్రమ, కార్పొరేట్ల ప్రయోజనాలే దేశ ప్రజల ప్రయోజనాలు అన్న భ్రమ అంతకంతకూ మరింత బలపడుతోంది. ఇప్పుడు అదానీ పెట్టుబడులు దేశంలో ఎంత ఎక్కువగా ఉన్నాయంటే, స్వయానా ప్రధాని ఆదరణతో అవి ఎంత విస్తరించాయంటే, దాని పర్యవసానంగా ఇప్పుడు అదానీ కుప్పకూలడం అంటే భారతదేశమే కుప్పకూలడం అన్న ఆందోళన కలుగుతుందన్నమాట.



మౌలిక వసతుల కల్పన రంగంలో అదానీ గ్రూపు

సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీకి చెందిన క్యాప్ ఎక్స్ వద్ద ఉన్న గణాంకాల ప్రకారం అదానీ గ్రూపు ప్రస్తుతం చేపట్టినవి గాని, చేపట్టనున్నట్టు ప్రకటించినవి గాని మౌలిక వసతుల కల్పన రంగపు ప్రాజెక్టులు 191 దాకా ఉన్నాయి. వాటిలో సుమారు ఏడు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు ఉన్నాయి. ఇవి గాక ఇప్పటికి 123 పెద్ద ప్రాజెక్టులు పూర్తి అయాయి. వాటి విలువ లక్ష కోట్ల రూపాయలకు పైబడే ఉంటుంది.

కొత్తగా పెట్టుబడులు పెడుతున్న ప్రాజెక్టులలో 13పోర్టులు, 33సౌర, పవన, జల విద్యుత్తు ప్రాజెక్టులు, 12సాంప్రదాయ విద్యుత్తు ప్రాజెక్టులు, విద్యుత్తు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు, సిమెంటు ప్రాజెక్టులు వంటివి ఉన్నాయి. భారీ ప్రాజెక్టుల పెట్టుబడులు రెండేండ్లపాటు పెడతారు. ప్రస్తుతం కొనసాగుతున్న పెట్టుబడుల విలువ సుమారు రూ.7.168 లక్షల కోట్లు. మన దేశంలో ఒక ఏడాదిలోపు పూర్తి అయ్యే మొత్తం ప్రాజెక్టుల విలువతో సమానమైన విలువ కల ప్రాజెక్టులు తాము చేపడుతున్నట్టు అదానీ గ్రూపు ప్రకటించింది. దానిని బట్టి భారతదేశంలో మౌలిక వసతుల కల్పన రంగంలో అదానీ గ్రూపు సంస్థలదే సింహభాగం అని స్పష్టం అవుతోంది.

ఇక అదానీ గ్రూపు సంస్థల ఆర్థిక పరిస్థితి చూద్దాం. అదానీ గ్రూపు సంస్థల మొత్తం ఆస్తులకు, ఆ కంపెనీలు చెల్లించవలసిన దానికి మధ్య నిష్పత్తి 2021-22లో 0.74గా ఉంది. మన దేశంలోని తక్కిన బడా కార్పొరేట్ కంపెనీల ఆస్తులు-అప్పుల నిష్పత్తితో పోల్చితే అదానీ గ్రూపు సంస్థలదే అతి తక్కువగా ఉంది. ఇక అప్పులకు, వాటాల విలువకు మధ్య నిష్పత్తి చూస్తే 1.5 నుండి 1.1మధ్య ఉంది. తక్కిన బడా కార్పొరేట్ సంస్థలతో పోల్చితే ఇదే అత్యధికంగా ఉంది. దీనిని బట్టి అదానీ గ్రూపు సంస్థలు తక్కిన కార్పొరేట్ సంస్థలకన్నా చాలా ఎక్కువ మోతాదులో రుణాల మీద ఆధారపడి నడుస్తున్నాయని కనపడుతోంది. చాలా ఎక్కువ పెట్టుబడులు మౌలిక వసతుల కల్పన రంగంలో పెడుతున్నా, అదానీ సంస్థల స్థిరాస్తులలో పెరుగుదల రేటు తక్కిన సంస్థల (ఆర్థికేతర సంస్థల) కన్నా చాలా తక్కువగా ఉంది. ఇది ఆసక్తి రేకెత్తించే మరో అంశం. గత మూడేండ్ల కాలంలో తక్కిన ఆర్థికేతర సంస్థల స్థిరాస్తుల విలువ పెరుగుదల రేటు (2019 నుంచి 2022 మధ్య) 5.3శాతం ఉంటే, అదానీ సంస్థల స్థిరాస్తుల పెరుగుదల రేటు మైనస్1.7గా ఉంది. ఈ వాస్తవ వివరాలన్నీ దేశంలోను, బయట ఉన్న మదుపుదారులకు ఆందోళన తప్పకుండా కలిగించే అంశాలే. హిండెన్‌బర్గ్ నివేదిక కూడా అదానీ గ్రూపు సంస్థలు తలకు మించిన అప్పులు చేశాయని, వాటి షేర్ల విలువను కృత్రిమంగా పెంచి చూపించాయని ప్రధానంగా ఆరోపించింది. అందుకే ఆ నివేదిక బహిర్గతం అయ్యాక ఆ షేర్ల విలువలు భారీగా పడిపోయాయి. దాని ఫలితంగా అదానీ గ్రూపు సంస్థలు తాము ప్రకటించిన రూ.20,000 కోట్ల విలువ గల ఫాలో అప్ ఆఫర్‌ను వెనక్కి తీసుకోవలసివచ్చింది. అంతేకాక, తమ రెవెన్యూ వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడి వ్యయం లక్ష్యాలను కూడా కుదించుకోవలసివచ్చింది.

"జాతీయప్రయోజనాలు అనే చిత్త భ్రమ"

అదానీ కంపెనీల వాటాల్లో చిక్కుకున్న ఎస్‌బిఐ పెట్టుబడుల విలువ రూ.27,000 కోట్లు వరకూ ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడాలకు కూడా అదానీ షేర్లలో పెట్టుబడులు ఉన్నాయి. ఇక ఎల్.ఐ.సి. పెట్టుబడులు రూ.36,500 కోట్లు వరకూ ఉన్నాయి. అయితే ఆర్థిక మంత్రితో సహా ఉన్నతాధికారులందరూ ఈ పెట్టుబడుల మోతాదు ఆ సంస్థలు తట్టుకోలేనంత ఎక్కువేమీ కాదని గట్టిగా చెప్పారు. ఒక వేళ అదానీ షేర్లు ఇంకా పడిపోయినా, ఎల్.ఐ.సి వద్ద బీమా క్లెయిములు చెల్లించడానికి కావలసినంత నిల్వలు ఉన్నాయని కూడా ప్రకటించారు. అదానీ గ్యాస్, అదానీ పోర్ట్స్ వంటి కంపెనీల్లో కూడా ఎల్.ఐ.సి పెట్టుబడులు ఉన్నాయి. మంత్రిగారు ఎంత నమ్మబలికినా, అదానీ షేర్ల విలువ ఇదే విధంగా పడిపోతూవుంటే ఈ ప్రభుత్వ రంగ సంస్థల షేర్ల విలువలు కూడా పడిపోక తప్పదు.

స్టాక్ మార్కెట్ జూదానికి ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ఫతంతణం ఒడ్డడం వలన కలిగే పర్యవసానాలు

> దేశ ప్రధాని తన అధికారాన్ని ఉపయోగించి ఒక వ్యాపార సంస్థకి అత్యధిక ప్రయోజనాలు కల్పిస్తూ తక్కినవారికి అవకాశం లేకుండా చేసిన విధానాన్ని, కొందరిని బలవంతంగా లొంగదీసుకున్న విధానాన్ని అనేకులు అనేక విధాలుగా ప్రశ్నిస్తున్నారు. ఆ విధంగా సాగుతున్న అవినీతి పద్ధతులను, తప్పుడు మార్గాల ద్వారా అదానీ కంపెనీల షేర్లను ఎక్కువ విలువ ఉన్నట్టు చూపించడాన్ని ప్రశ్నించడం అంటే అది భారతదేశం సాధించిన విజయాలను ప్రశ్నించడమే అని, ప్రపంచవ్యాప్త మదుపుదారుల ముందు భారతదేశాన్ని తక్కువ చేసి చూపడమే అని ప్రధాని వ్యాఖ్యానించారు.

చాలా అవాంఛనీయమైనవిగా ఉంటాయి. అదానీ షేర్లు పడిపోవడం కొనసాగితే మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లుతుంది. దాని వలన అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా మార్కెట్ నుండి పెట్టుబడులు సేకరించడం దుస్సాధ్యం అవుతుంది. దాని వలన పెట్టుబడులు పెట్టే క్రమం దెబ్బ తింటుంది. ప్రస్తుతం నడుస్తున్న, త్వరలో మొదలు కానున్న మౌలిక వసతుల రంగ ప్రాజెక్టులు పూర్తి కావడం కష్టం అవుతుంది. కాబట్టి అదానీ ప్రయోజనాలు గనుక దెబ్బ తింటే దేశానికే నష్టం అనే చిత్త భ్రమ ఇక్కడి నుండే మొదలవుతుంది. కాని ఈ పరిస్థితి ఏ విధంగా ఉత్పన్నం అయింది? కేవలం ఒక్కరి చేతుల్లో సంపద కేంద్రీకరించ బడడం, అందుకు ప్రధాని కార్యాలయం నేరుగా తోడ్పాటు, ఆశ్రయం కల్పించడం మాత్రమే ఈ పరిస్థితికి కారణాలు. అందువల్లనే పెట్టుబడుల కోసం ఒకే ఒక బడా కార్పొరేట్ సంస్థ మీద అతిగా ఆధారపడవలసిన పరిస్థితి దాపురించింది.

కేవలం అదానీ కంపెనీల షేర్లు కిందా మీదా అయినంతమాత్రాన దేశానికి, సామాన్య ప్రజానీకానికి అదేమీ పెద్ద సమస్యగా మారదు. నిజానికి ఇటువంటి స్టాక్‌మార్కెట్ జూదంలో ఎక్కువగా దెబ్బ తినేది చిన్న మదుపరులే. పెద్ద మదుపుదారులకి ఆ యా కంపెనీల లోపల జరుగుతున్న వ్యవహారాల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుతూనే ఉంటుంది. అంతే కాదు, ఇలా తరుచూ షేర్ల సూచిక పడిపోవడం, మళ్ళీ పెరగడం అనే ప్రక్రియ క్రమంగా కొద్దిమంది చేతుల్లో పెట్టుబడులు కేంద్రీకృతం కావడానికి దోహదం చేస్తుంది కూడా. అందుకనే ప్రస్తుతం అదానీ ఉదంతం తర్వాత కూడా ఏ విధంగా జోక్యం చేసుకుంటే స్టాక్ మార్కెట్ విశ్వసనీయత పెరుగుతుంది? అన్న కోణం నుంచే చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత నయా ఉదారవాద చట్రం పరిధిలోనే పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు.

ఇక్కడ ఆర్థిక వ్యవహారాలు అన్నీ సజావుగానే సాగుతున్నట్టు చిత్రీకరించడానికి, ఏదో విధంగా జాతీయ, అంతర్జాతీయ మదుపుదారులలో విశ్వాసాన్ని నెలకొల్పడానికి తంటాలు పడుతున్నారు. కాని ఈ విధమైన పరిస్థితి ఉత్పన్నం కావడానికి మూలకారణాలైన సంపద కేంద్రీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలోని వ్యవస్థీకృత అంతర్భాగాలే. అందుచేత ఇప్పుడు మొత్తం ఆర్థిక వ్యవస్థనే పూర్తిగా చక్కదిద్దడం, అందులో భాగంగా స్పెక్యులేటివ్ లావాదేవీలను పూర్తిగా నియంత్రించడం జరిగితేనే సరైన పరిష్కారం దొరుకుతుంది.

(స్వేచ్ఛానుసరణ)



డాక్టర్ ప్రీతి మరణం... కావాలి గుణపాఠం

ఒక గిరిజన కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాన్ని అధిరోహించి బంగారు భవిష్యత్తు మంచి జీవితాన్ని గడపవలసిన ఒక గిరిజన బిడ్డ సమాజంలో ఉన్నటువంటి కొన్ని రుగ్మతల వల్ల మరణించడం చాలా బాధాకరం అమె మరణం ఆ కుటుంబానికి గిరిజన సమాజానికి తీరని లోటు. ఈ అమ్మాయి మరణం వెనుక ఉన్న ఇటు కుటుంబం పరంగా చట్టాల పైన అవగాహన కలిగిన పోలీసు ఉద్యోగి అయిన తన తండ్రి, మంచి విద్యా వంతులైన తన కుటుంబ సభ్యులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఒక అమ్మాయి ఇంత దారుణమైన మరణానికి పాలు కావడానికి గల కారణాలేంటి? కళాశాలలో అమలుపరుస్తునా నియమ నిబంధనలేంటో పరిశీలిద్దాం... ప్రభుత్వం నియమ నిబంధనలు సుప్రీం కోర్టు సూచనల ప్రకారం ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షలను నిర్వహించాలి. కఠినమైన శిక్షలను విధించే అధికారం కూడా కళాశాల ప్రిన్సిపాల్‌కి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రతి కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ తరచుగా సమావేశాలు కావాలి. సమస్యలను కనుక్కోవడం వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడం, సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడడం కమిటీ సభ్యుల బాధ్యత. ఇంకా అమ్మాయి ఎస్సీ ఎస్టీ చట్టం కింద కూడా తనకు జరిగినటువంటి సాధక బాధలను చెప్పుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా కళాశాలలో విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఉంటుంది. ఇక్కడ కూడా తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు కళాశాలకు మరిన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్ క్రమశిక్షణ పేరిట రూపొందించుకునే అవకాశం ఉంటుంది. ఇన్ని నిబంధనలు, ఇన్ని చట్టాలు ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించిన అమ్మాయి వేధింపులకు గురై చనిపోవడం అనేది చాలా బాధాకరం. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్‌పై నియమ నిబంధనలను పర్యవేక్షిస్తున్నాడా లేదా అమ్మాయి ఫిర్యాదు ఇచ్చినట్టు అది మౌఖికంగా కావచ్చు, రాతపూర్వకంగా కావచ్చు, వాటి పైన చర్య తీసుకున్నాడా లేదా? ఇవన్నీ పరిశీలించాల్సిన అంశాలే. ఇంతకీ ఆ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ మీటింగ్‌లు తరుచుగా జరిగాయా లేదా చూడాలి. అమ్మాయిల పైన జరిగే వేధింపులకు ఇంతవరకు ఎప్పుడైనా కేసులు నమోదు అయ్యాయా? అనేది ప్రభుత్వం ఆలోచించాలి. చూసీ చూడనట్టు ఉండకుండా ఈ చట్టాలు, నియమ నిబంధనల ప్రకారం ఆయా కళాశాల సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారా లేదా అనే కోణంలో కూడా విచారణ చేయాలి. అన్నింటిని పరిశీలలించిన తర్వాత నిందితులకు తగిన శిక్ష విధించేలా చూడటంతో పాటు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి. ఇప్పుడు కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు గురికాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఈ సంఘటన జరిగిన తర్వాత సానుభూతి తెలపడం కాదు సంఘటన జరగకుండా పిరియాడికల్ రివ్యూ మీటింగ్ జరుగుతున్నాయా లేదా అనే దానిపైన ఫోకస్‌చేయాలి. అన్ని జాగ్రత్తలు తీసుకుని బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులను సమాజానికి అందించాలి. పాలకులు, అధికారులు ఉన్నత విద్యావ్యవస్థలో జరుగుతున్న పరిణామాలను సమగ్రంగా అధ్యయనం చేయాలి. ప్రీతిలాంటి మరణాలు పునరావృతం కాకుండా చూడాలి.

- డాక్టర్ శంకర్ నాయక్, సెల్:9110716674

శాస్త్రీయ దృక్పథం... హేతుబద్ధ విశ్లేషణ అవసరం

వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న కాంతి పుంజం. ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన యోధుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి చరిత్ర పుటల్లో నిలిచారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న ఏకైక ఆసియా వాసిగా చరిత్ర సృష్టించారు. సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం ఆ రోజుని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై నేచర్ పత్రికలో సి.వి.రామన్ ప్రచురించిన వ్యాసాలను చూసి ప్రపంచం ఆశ్చర్యపడింది. 1930 డిసెంబర్‌లో సి.వి.రామన్‌కు నోబెల్ బహుమతి ప్రకటింపబడింది. 1954లో భారతరత్న బహుకరింపబడింది. భౌతిక శాస్త్రంలో భారత కీర్తి కిరీటి సి.వి రామన్. ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశపు కీర్తి బావుటాను ఎగురవేసి, భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా, అన్నింటికీ మించి భారతరత్నగా మనందరికి సుపరిచితుడు శ్రీ చంద్రశేఖర్ వెంకటరామన్. యేటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారు. ఈ ఏడాది ' గ్లోబల్ సైన్స్ ఫార్ గ్లోబల్ వెల్ బీయింగ్' అనే థీమ్‌ను తీసుకున్నారు. విశ్వంపై సైన్స్ ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపాలని, అభ్యాసకులు సైన్స్, ఆవిష్కరణలపై ఎక్కువ ఆసక్తిని కలిగి ఉండాలని ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. ప్రస్తుత శాస్త్రీయ సమస్యలు, వృత్తి, అభ్యసనం, సామర్థ్యంలో చిక్కుముడులను విప్పడానికి జ్ఞానాన్ని మరింత ప్రోత్సహించడం కోసం ఈ అంశం ఎంపిక చేశారు. కొత్త రాతియుగం సమాజంలో అభివృద్ధి చెందిన సామాజిక స్థిరీకరణకు శాస్త్రీయ ఆధారాలు తక్కువగా ఉన్నాయి. సాంఘిక స్థిరీకరణ తరువాతి కాంస్య యుగంతో ముడిపడి ఉంది. పాఠశాల స్థాయిలోనే యువ మేధస్సులను ఉత్తేజపరిచి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా ప్రతి పాఠశాల నూతన ఆవిష్కరణల వేదికగా రూపొందించాల్సిన ఆవశ్యకత నేటి సాంకేతిక యుగంలో ఎంతైనా ఉంది. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న ప్రయోగశాలలు సంప్రదాయ పాఠ్యాంశాలకు అనుగుణంగా రూపొందించినవే కానీ ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మాత్రం లేవు, చాలా పాఠశాలల్లో ప్రయోగశాలలే లేవు .



ఇంటర్మీడియేట్ కళాశాలల్లోనూ ప్రయోగ శాలలు లేకుండానే ప్రయోగ పరీక్షల్లో మార్కులు వేసి విద్యార్థుల్ని ఏమరుస్తున్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి. పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైనా కష్టపడాలి, పిల్లలకు లేని పోని భ్రమలు కల్పించకూడదు. పిల్లలు సొంత వ్యక్తిత్వ వికాసం కోసం కృషి చేయాలి, అన్నింటికీ ఇతరులపై భారం వేస్తే పిల్లలు బలహీనమైయిపోతారు. పిల్లల్లో మేధావితనం పెరగాలి, విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి. కుల, మత భావనలు వ్యతిరేకించి, చదువు కేవలం జీవితంలో విజయం సాధించడానికి కాదు. జీవితంలో పరిపూర్ణత సాధించడానికి ఏ స్థాయిలోనైనా పాఠ్యాంశాలు విద్యార్థి కేంద్రంగా సాగి అతనికి సంపూర్ణ సంతృప్తిని కలిగించాలి. విద్యార్థుల మానసిక, భౌతిక, ఆరోగ్యం సామాజిక అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని వారి భావోద్వేగాలు, సకారాత్మక నడవడికకు అవసరమైన పాఠ్యాంశాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారిపై ఎటువంటి ఒత్తిడిలేని, సున్నితమైన సంరక్షణతో కూడిన విద్యను రూపొందించాలి. ప్రశ్నించేతత్వం, ప్రతి అంశాన్ని హేతుబద్ధంగా విశ్లేషించడం, సృజనాత్మక, ఊహాత్మక భావ స్వేచ్ఛ వంటి వాటికి పెద్దపీట వేయాలి. విద్యార్థులు తమ లక్ష్యం చేరుకోవడానికి, సరైన మార్గంలో ప్రయాణించ డానికి మేధోపరమైన సంభావితంగా అభివృద్ధికి విద్యాసంస్థలు చోదకశక్తిగా ఉపయోగపడాలి. ఉపాధ్యాయులు కూడా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటేనే బోధనలో నాణ్యత పెరుగుతుంది. విద్యార్థులు రకరకాలుగా విద్యను నేర్చుకుంటారు. ఎవరికి కావలసిన రీతిలో వారికి బోధించడం ఉపాధ్యాయుల విధి. అందుకే అభ్యసన ఎంతో ముఖ్యమైనది. మన శాస్త్ర సాంకేతిక పాఠాలన్నీ పాత చింతకాయ పచ్చడి లాంటివే. ఆధునికయుగంలో చోటు చేసుకుంటాయి. సాంకేతిక అభివృద్ధిని ఏమాత్రం పాఠ్యాంశాలలో జోడించలేదు. కొత్త పాఠాలు చేరిస్తే వాటిని ముందుగా ఉపాధ్యాయులు నేర్చుకోవాలి. అందుకని వాటిని సిలబస్‌లో చేర్చడానికి వీరు ముందుకురారు. కానీ విద్యార్థులు మాత్రం వీరి ఆలోచనా పరిధి దాటి పోతున్నారనే సంగతి గ్రహించడం లేదు. అధ్యాపకులకు బోధనా సామర్థ్యాలు పెరిగేట్లు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ఆధునిక, శాస్త్ర సాంకేతిక విద్య విద్యార్థులకు అందించినప్పుడే దేశంలో ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుంది. చిన్న వయస్సు నుండే పిల్లలకు శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యం అలవడడానికి కావలసిన ప్రాథమిక అంశాలు పాఠ్యాంశాలలో చేర్చాలి. దీంతో మూఢ నమ్మకాలు, మూఢవిశ్వాసాలకు దూరంగా హేతుబద్ధంగా ఆలోచించడం నేర్చుకుంటారు. అంతేకాకుండా

> పిల్లలకు శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యం అలవడడానికి కావలసిన ప్రాథమిక అంశాలు పాఠ్యాంశాలలో చేర్చాలి. దీంతో మూఢ నమ్మకాలు, మూఢవిశ్వాసాలకు దూరంగా హేతుబద్ధంగా ఆలోచించడం నేర్చుకుంటారు. అంతేకాకుండా కళాశాల స్థాయి వచ్చేసరికి విద్యార్థులు సొంత సాంకేతిక అంశాలు రూపొందించే సామర్థ్యాన్ని పుణికి పుచ్చుకుంటారు. పాఠశాలలో ప్రప్రథమంగా పరిసరాల విజ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పాలి. తమ చుట్టూ జరుగుతున్న భౌతిక రసాయన, వృక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి. దీనివల్ల విద్యార్థులకు సమాజంపై అవగాహన, బాధ్యత పెరుగుతుంది.

కళాశాల స్థాయి వచ్చేసరికి విద్యార్థులు సొంత సాంకేతిక అంశాలు రూపొందించే సామర్థ్యాన్ని పుణికి పుచ్చుకుంటారు. పాఠశాలలో ప్రప్రథమంగా పరిసరాల విజ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పాలి. తమ చుట్టూ జరుగుతున్న భౌతిక రసాయన, వృక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి. దీనివల్ల విద్యార్థులకు సమాజంపై అవగాహన, బాధ్యత పెరుగుతుంది. పిల్లలకు నైతిక విలువలు, మానవ సంబంధాలు, సానుకూల దృక్పథం, లక్ష్య సాధన గురించి వారంలో ఒక రోజు పాటు విధిగా బోధించాల్సిన అవసరం ఉన్నది.

(ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవం)

- డా. ముచ్చుకోట సురేష్‌బాబు

బిజినెస్ ఉమెన్

తల్లి అవసరం అన్వేషణకు పురిగొల్పింది

అదొక పిల్లల వార్డ్. ఎందరో చిన్నారులు తల్లుల వడిలో కూర్చోలేక.. అమ్మ కిందికి ఎందుకు దించటం లేదో అర్థంకాక బిత్తరచూపులు చూస్తున్నారు. తమ పక్కనే ఉన్న చిన్నారుల ఏడ్పులకు తామూ వంతకలుపుతూ కొందరు, సెల్ ఫోన్లో కార్టూన్లు చూస్తూ ఇంకొందరు మొత్తంగా ఆ వార్డంతా అమ్మలు, పిల్లలే. అంతలో ఓ పిల్లాడి తల్లికి పిలుపొచ్చింది. లోపలికి వెళ్ళగానే దద్దర్లు తేలి ఉన్న పిల్లాడి చర్మాన్ని చూపించిందా తల్లి డాక్టర్‌కి. "పసిపిల్లల చర్మం బాగా సున్నితం, మీరు వాడుతున్న చర్మ సంబంధ క్రీమ్స్ వాడికి సరిపడటం లేదు" పిల్లాడిని ముద్దుచేస్తూ చెప్పిందా డాక్టర్. అమెరికాలో ఉన్నప్పుడు బాబుకి ఎప్పుడూ ఇలా కాలేదని ఇండియాకి వచ్చాకే ఇలా జరుగుతుందని వివరించిందా తల్లి. 'ఇక్కడి ఉత్పత్తులు బాబుకి సరిపడటం లేదు, మీరు ఇక ఇక్కడే ఉంటారా' అడిగింది డాక్టర్. 'అవునండీ! అమెరికా నుండి మేమిక్కడికి షిఫ్ట్ అయ్యాము. వస్తున్నప్పుడు మాతో తెచ్చుకున్నవి అయిపోయాయి. ప్రతిసారీ అమెరికా నుండి సబ్బులు, షాంపులు తెప్పించుకోలేం కదా మరి ఇప్పుడెలా' అదే కంగారుగా అడిగింది. పెదవి విరిచిందా డాక్టర్. ఆ సమస్యకు పరిష్కారం దొరకలేదు. తన బాబు చర్మమేమో చాలా సెన్సిటివ్. తల్లడిల్లింది ఆ తల్లి మనసు. తాను ఫార్మసీలో గోల్డ్ మెడలిస్ట్. తానే ఎందుకు ప్రయత్నం చేయకూడదు అనుకుంది. తన అవసరం అన్వేషణకు పురిగొల్పింది. ఆ అన్వేషణ మరో అవకాశాన్ని అందించింది. ఇక వెనక్కి తిరిగి చూసుకోనవసరం రాలేదు. తనలాగా ఎందరో తల్లులకు ఒక నిశ్చింత, సాంత్వన కల్గించింది. అలా ఉద్భవించిందే ఆయుష ఆమోదించిన ప్రొడక్ట్ షుషూ బేబీస్ నేచురల్ వెల్ నెల్ బ్రాండ్ - హై క్వాలిటీ స్కిన్ కేర్ ప్రొడక్ట్. ఆ తల్లి పేరే సులక్షణ మందాడి.



పిల్లలకు అసలైన ఆస్తులు భవంతులు బంగారాలో కాదు ఆరోగ్యం. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకే వాతావరణ కాలుష్యాలు, పంటల కాలుష్యాలు, నీటి కాలుష్యాలు అన్నిటి మధ్యా ఈ లోకంలోకి అడుగు పెడుతున్న చిన్నారులకు మళ్ళీ మనం రసాయనాల ఉత్పత్తులే అందిస్తే ఎలా? ప్రకృతి సిద్ధమైన, ప్రకృతి వరప్రసాదితాలైన దినుసులతోనే పిల్లల ఆరోగ్యానికి అవసరమైన వస్తువుల్ని తయారు చేయలేమా? అని ఆలోచించింది సులక్షణ.

ఓ ఆరోగ్య ప్రస్థానం

ఎన్ని ఉత్పత్తులనో బేరీజు వేసుకుని బజార్లో దొరికేవాటిని పరిశీలించి, పరిశోధించి అప్పుడే అమ్మ బొజ్జలోంచి భూమ్మీద కొచ్చిన బంగారు పిల్లలకి ఈ రసాయనిక లేపనాలు రాయడం ఇష్టం లేక తన బిడ్డ కోసం ఓ ఆరోగ్య ప్రస్థానం సాగించింది. అవసరాల్లోంచే కదా అవకాశాల కల్పన దొరుకుతుంది. తన చిన్నబిడ్డ కోసం తాను అన్వేషించిన, రూపొందించిన ఆరోగ్య చర్మ సంబంధ ఉత్పత్తులు ఆ తర్వాత ఎందరో పిల్లలకు ఒప్పేశాయి. వారి తల్లులకు తెగ నచ్చేశాయి. ఇక అప్పుడు 'షుషూ బేబీస్' పేరుతో ప్రకృతి సిద్ధమైన చర్మ, కేశ సంరక్షణ ఉత్పత్తులను లాంచ్ చేసింది సులక్షణ.

అంచనాలు తలకిందులు చేస్తూ...

'ఏంటమ్మా.. మళ్ళీ ఈ సేంద్రీయ ఉత్పత్తులు. ఉన్నవే అమ్మలేక చస్తున్నాం. ఎవరు కొంటారమ్మా. వద్దు తీసుకెళ్ళండి' ప్రొడక్ట్ తయారు చేశాక షాపులవాళ్ళు చెప్పిన మాటలు. 'ఏమిటీ! నువ్వొక పిల్లల చర్మపు సబ్బు తయారుచేశావా? నీ



బిడ్డకు వాడి చూశావా' అని హేళనగా కొందరు మిత్రులు. 'బాబోయ్ లోకల్‌గా చేస్తే ఎవరు కొంటారు మేము గ్లోబల్ బ్రాండ్సే చూస్తాం' దాబుసరి చూపించింది ఒక బంధువు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ లాంచ్ చేసిన కొద్ది కాలానికే మంచి ఫలితాలు సాధించింది షుషూ బేబీస్

మెళకువలు తెలీదు

షుషూ బేబీస్ ఉత్పత్తులకోసం ముందుగా సంప్రదించింది తన మిత్రురాలైన ఓ ఆయుర్వేద వైద్యురాల్ని కావటం వల్ల సులక్షణకి ఆదిలోనే మంచి గైడెన్స్ దొరికినట్లనిపించింది. క్లినికల్ ట్రయల్స్ కూడా మంచి సంతృప్తినే కలిగించాయి. ఆయుష్ లైసెన్స్ కూడా సులభంగానే వచ్చింది. కానీ ఆమెకు మార్కెటింగ్ మెళకువలు తెలియలేదు. ఏదైనా ఒక ఉత్పత్తిని మేథస్సుతో తయారు చేయొచ్చుకానీ ఆ ఉత్పత్తి ఎంత గొప్పదైనా ప్రజల దగ్గరికి చేర్చటంలో డీలా పడిపోతున్నాయి ఎన్నో సంస్థలు. మౌత్ పబ్లిసిటీ ద్వారానే అప్పటివరకు షుషూబేబీస్ ప్రోడక్ట్స్ తీసుకుని వెళుతున్నారు అమ్మలు. ఎంత కష్టపడ్డా పెద్దగా లాభాలు రావటం లేదు. శ్రమ మిగిలిపోతోంది. మళ్ళీ వెనక్కు వెళ్ళి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరి రాత్రుళ్ళు విధినిర్వహణలో ఉండిపోయి కుటుంబాన్ని పట్టించుకోలేక ఇబ్బందులు పడడానికి ఆమె మనసు అంగీకరించటం లేదు. ఇది తాను ఇష్టపడి చదివిన రంగం. కష్టపడి ఒక ఉత్పత్తిని తయారుచేసిన రంగం. ఎలాగైనా ఈ రంగంలోనే తాను ఎదగాలి, నిలదొక్కుకోవాలి. ఇది తనదైన ఫీల్డ్ అనుకుంది. కొంతకాలానికి ఆర్థిక సమస్యలు ఎదురొచ్చాయి. వినియోగదారులు కూడా ధర ఎక్కువంటూ మొఖం చాటేస్తున్నారు. పెద్ద ఎత్తున చేస్తే తప్ప వినియోగదారులకి గిట్టుబాటు ధర రాకపోవచ్చు. తక్కువ మోతాదులో తయారు చేస్తుంటే అమ్మకం ధర ఎక్కువగా ఉండటం వల్ల ప్రోడక్ట్‌కి వచ్చిన పేరు తిరిగి మసకబారొచ్చు. దిక్కుతోచని స్థితిలో డీలా పడిపోయింది.

మేనేజ్ మెంట్ టెక్నిక్స్ నేర్చుకుంది

ఆ సమయంలో మళ్ళీ ఆదుకుంది మిత్రులే. వాళ్ళు Wehub గురించి చెప్పారు. ధైర్యంగా మహిళా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పెట్టిన ఆ పారిశ్రామిక మండలికి వెళ్ళింది. తన ప్రాజెక్ట్ అవసరం సమాజానికి ఎంతుందో చక్కగా వివరించింది. డబ్బు లేకపోవటం వల్ల తన ఉత్పత్తిని అవసరం ఉన్న అమ్మలందరికీ చేరవేయలేకపోతున్నానన్న తన అసహాయతను కూడా వెళ్ళగక్కింది. మార్కెట్ చేసుకోవడానికి కొంత అండగా నిలబడే వ్యవస్థ కావాలని కోరింది. అప్పుడే తాను ప్రెజెంట్ చేసిన విధానం నచ్చిన Wehub తాను కోరిన విధంగా తనకు కావలసిన అవకాశాన్ని, సదుపాయాల్ని అందిస్తామని ముందుకొచ్చింది. ముందుగా ఒక మెంటర్‌ని ఏర్పాటు చేశారు. తన ద్వారా ఎలా ఒక ప్రాజెక్ట్‌ని వివరించగలమో, ఎలా ప్రణాళిక వేసుకోవాలో మార్కెటింగ్ కోసం మనం నిర్దేశించుకునే లక్ష్యాన్ని చేరుకోవటానికి కావలసినవి ఏమిటి అన్నది తెలియపరిచారు. వారు ఏర్పాటు చేసిన కొన్ని తరగతులకు హాజరై వారి నిర్వహణలో మేనేజ్ మెంట్ టెక్నిక్స్ నేర్చుకుంది. ఆ తర్వాత వాళ్ళే 15 లక్షల రుణం కూడా మంజూరు చేశారు. ఎక్కడో ఒక షాప్ పెట్టి దానికి రెంట్ కట్టి ఓ మనిషిని పెట్టి అమ్ముకుంటూ కూర్చుంటే ఉత్పత్తులను ఎవరు తయారుచేస్తారు. తాను సూపర్ వైజ్ చేయకుండా ఉత్పత్తుల క్వాలిటీ దెబ్బతినకుండా దగ్గరుండి చూసుకోవాలనుకుంది. అందుకే ఆన్ లైన్ బిజినెస్‌ను ఎంచుకుంది.

ఏ బ్రాండ్ అయినా ఒక పసిపాపే

నిజమే పసిపాపలను ఎలాగైతే కంటికి రెప్పలా చూసుకోవాలో, స్టార్టప్ కంపెనీలను కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ పోటీ ప్రపంచంలో అడుగడుగునా ఛాలెంజ్ లే. ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవుతూనే ఉండాలి. ఇవ్వాల్టి తల్లులు విజ్ఞానవంతులు. పిల్లలకు నచ్చే ప్రతి ఉత్పత్తి ముందుగా తల్లులే మెచ్చాలి. వారు మెచ్చితేనే కదా పిల్లలకి వాడతారు. రసాయనిక ఉత్పత్తులను చూసి చూసి విసుగుతో ఉన్నారు. కాబట్టే పిల్లల బాడీ వాష్, ఫేస్ వాష్, ఆయిల్ మసాజ్, హెయిర్ ఆయిల్, కండీషనర్స్, షాంపూలు ఇలా నవజాత శిశువుల నుంచి మూడేండ్ల వరకు, మూడేండ్ల నుంచి 12 ఏండ్ల వరకు తమ ఉత్పత్తులన్ని



అమ్ముతున్నారు. ఇవన్నీ ఉసిరి, ఆల్మండ్ ఆయిల్, కొబ్బరినూనె వంటి సేంద్రియ వస్తువులతోనే తయారుచేస్తున్నారు. ఇంతేకాకుండా వేగన్ బ్రాండ్‌గా కూడా తయారు చేస్తున్నారు.

మార్కెటింగ్

ఏ రంగం చేతకాదని తాను భీతిల్లిందో, వెనకడుగు వేసిందో ఆ రంగంలోనే ఇప్పుడు పరుగులు పెడుతోంది. లక్ష్యం కోసం కనే కలలు కమ్మగా ఉంటాయి కానీ మార్గంలోనే ముళ్ళు ఎక్కువగా ఉంటాయి. భయపడి ఆగిపోకూడదు. వాటిని ఏరుకుంటూ ముందుకు సాగిపోతూ ఉండాలి. మారే తల్లుల అంతరంగాన్ని గమనించి వారికి కావలసిన విధంగా అన్ని అందించటంతో షుషూ బేబీస్ ఉత్పత్తి తల్లుల ఇష్టంగా మారింది. ఈ ఉత్పత్తులన్నీ Flipkart, Big basket, Meeshow, Myntra, Misthy, Amazon లలో దొరుకుతున్నాయి.ఇప్పుడు అవసరం ఉన్నవారే ఆర్డర్ చేస్తున్నారు. డబ్బులు పంపించి మరీ ఆర్డర్స్ ముందే బుక్ చేసుకుంటున్నారు. కొంతమంది ఐడెంటిటీ క్రైసెస్ వల్లే కదా ఈ స్టార్టప్ వచ్చింది అన్నారు. అది విని సులక్షణా ఒక చిరునవ్వు నవ్వింది. దీపం నిశ్శబ్దంగా, నిశ్చలంగా ఉంటుంది. ముందు చీకట్లోనే ఉంటుంది. ఆ చీకటిని చీల్చాకే ఆ వెలుగుతోనే తన పరిచయాన్ని మొదలెడుతుంది. సులక్షణా అలాంటిదే. తాను విజయం సాధించాకే లోకానికి తన పరిచయాన్ని చేసుకుంది. తాను చదివిన చదువును జ్ఞాపకం చేసుకుంది. ఎంతో ఇష్టపడి చదివితేనే కదా గోల్డ్ మెడల్ వచ్చింది. పొట్టకూటికోసం తనది కాని సాఫ్ట్‌వేర్‌ని పట్టుకొని వేళ్ళాడటం ఎందుకు అన్న మీమాంసలో కొంతకాలం ఊగిసలాడింది. చివరికి మనసు చెప్పిందే విని సులక్షణ ఇప్పుడు సలక్షణంగా తనదైన సొంత వ్యాపారంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుంది. తన కాళ్ళమీద తను నిలబడి పిల్లల చర్మ ఆరోగ్య సంరక్షకురాలిగా ఎదిగింది. ఏదైతే ఉద్యోగం లేదని, తాను కుటుంబానికి ఆధారంగా నిలబడలేకపోతున్నానని భయపడిందో తానే ఇప్పుడు దాదాపు 50 మంది నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇవ్వగలిగింది. ఇందులో ఎక్కువగా మహిళలే ఉండటం విశేషం.

వారి నవ్వుల్లోని సంతృప్తి

సులక్షణ చిన్నప్పటి నుండీ అంతే. ఆలోచించందే నిర్ణయం తీసుకోదు. కష్టపడందే అవకాశం తెచ్చుకోదు. గొప్ప వ్యక్తిత్వం వల్ల గౌరవం ఆలస్యం కావచ్చుకానీ అసలు రాకుండా మాత్రం ఉండదని గట్టిగా నమ్మింది. కాబట్టే 'ఈ భూమ్మీదకి అతిథులుగా వచ్చిన మనం అరువుగా ఉండి రేపటి మానవాళి ఆరోగ్య సమాజానికి ఎరువుగా ఉపయోగపడదాం' అంటుంది. పిల్లలకి మన ద్వారా కలిగే సౌకర్యం, సదుపాయాలతో వచ్చే వారి నవ్వుల్లోని సంతృప్తి తననెంతో ఆనందానికి గురిచేస్తున్నాయంటుంది. ఇటుక ఇటుక పేర్చినట్టుగా శ్రమపడి సంపాదిస్తుంది .సులక్షణా థ్యాంక్స్ చెప్తుంది Wehubకి మాత్రమే కాదు తమ పిల్లలకి కాలుష్య రహితమైన ఆరోగ్య ప్రదమైన ఆయుష్ ఉత్పత్తుల్ని ముందుచూపుతో అందిస్తున్న తల్లులందరికీ కూడా.

అయినంపూడి శ్రీలక్ష్మి, 9989928562

మెరిపించే స్ట్రాబెర్రీలు



స్ట్రాబెర్రీలు గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా గుండెకు రక్త ప్రసరణ వ్యవస్థకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే పీచు పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా పీచు జీర్ణవ్యవస్థను కూడా మెరుగు పరుస్తుంది.

- చాలా మంది కీళ్ల నొప్పుల సమస్యతో బాధపడుతున్నారు. అయితే స్ట్రాబెర్రీలను క్రమం తప్పకుండా తీసుకుంటే ఇందులోని యాంటీఆక్సిడెంట్స్, ఫైటోకెమికల్స్ కీళ్లనొప్పులను తగ్గిస్తుంది.
- స్ట్రాబెర్రీస్‌లో ప్రక్షాళన లక్షణాలు ఉంటాయి. ఇవి చర్మంపై డెడ్ సెల్స్‌ని తొలగించి చర్మాన్ని శుభ్రపరుస్తాయి. మొటిమల నివారణ కోసం స్ట్రాబెర్రీ ఫేస్ వాష్‌ను కూడా ఉపయోగించవచ్చు.
- మెరిసే చర్మం కోసం స్ట్రాబెర్రీ స్క్రబ్ ఉపయోగించవచ్చు. అందుకోసం మీరు 5 నుంచి 6 స్ట్రాబెర్రీలను విత్తనాలతో సహా మెత్తగా నలిపి దానికి రెండు టీ స్పూన్ల తేనె కలపాలి. తర్వాత అందులో కొన్ని చుక్కల వేడినీరు వేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పది నిమిషాల పాటు అలాగే ఉంచి మసాజ్ చేయండి. ఇలా వారానికి మూడు రోజులు ప్రయోగిస్తే కొన్ని వారాల్లో మెరిసే చర్మం సొంతమవుతుంది.

గాంధీకి బదులు...

(మొదటిపేజీ తరువాయి)

కాషాయశక్తులు చేస్తున్న ప్రయత్నాలు ఊపందుకుంటున్నాయి. ఇందులో భాగంగా కొత్త డిమాండ్‌తో ముందుకొచ్చాయి. కరెన్సీ నోట్లపై గాంధీ బొమ్మ స్థానంలో సావర్కర్ బొమ్మను ముద్రించాలని ఆలిండియా హిందూ మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి ఒక బహిరంగ లేఖను సైతం రాసింది. ఆలిండియా హిందూ మహాసభ చేసిన డిమాండ్ ప్రకారం.. కరెన్సీ నోట్లపై గాంధీ బొమ్మ స్థానాన్ని వి.డి సావర్కర్, ఇతర స్వాతంత్ర్య సమరయోధులతో భర్తీ చేయాలి. అలాగే, పార్లమెంటుకు వెళ్లే రోడ్డుకు సావర్కర్ పేరు పెట్టాలి. హిందూ మహాసభ మాజీ అధ్యక్షులు, స్వాతంత్ర్య సమరయోధులైన సావర్కర్‌కు మోడీ ప్రభుత్వం నుంచి లభించే నిజమైన నివాళి ఇదే అని హిందూ మహాసభ నాయకులు అన్నారు.

ఆలిండియా హిందూ మహాసభ డిమాండ్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. హిందూ మహాసభ డిమాండ్ ఏ మాత్రమూ ఆమోదయోగ్యము కాదని గాంధేయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సావర్కర్, గాడ్సే వంటి వారిని బీజేపీ, ఇతర హిందూత్వ శక్తులు కీర్తించడం.. అసలైన స్వాతంత్ర్యసమరయోధులను కించపరిచినట్టే అవుతుందని ఆరోపించాయి. సోషల్ మీడియాలోనూ, పార్టీ, సంస్థల కార్యాలయాల్లో బీజేపీ నాయకులు, హిందూత్వ నాయకులు సావర్కర్, గాడ్సే వంటి వ్యక్తులను కీర్తిస్తున్నాయని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. జయంతి, వర్ధంతుల పేరిట వారిని గొప్ప వ్యక్తులుగా ప్రచారం చేస్తున్నాయని అన్నారు.

కోర్టు ఆదేశాలు పాటించరా?

న్యూఢిల్లీ : వన్ ర్యాంక్...వన్ పెన్షన్ (ఓఆర్‌ఓపీ)కి సంబంధించి న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల్ని పాటించరా? ఇదేం పద్ధతి? అంటూ కేంద్ర ప్రభుత్వ తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. "కోర్టు ధిక్కారణ నోటీసులు పంపాల్సి ఉంటుంది" అంటూ రక్షణ శాఖను హెచ్చరించింది. సైనిక బలగాలకు చెందిన అర్హులైన పెన్షనదారులకు 'ఓఆర్‌ఓపీ' బకాయిల్ని ఒకే విడతలో చెల్లించాలని, మార్చి 15కల్లా చెల్లింపుల ప్రక్రియ పూర్తిచేయాలని జనవరి 9న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పును పరిగణలోకి తీసుకోకుండా పెన్షన్‌దారులకు నాలుగువిడుతల్లో బకాయిలు చెల్లించబోతున్నామని జనవరి 20న రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం 'ఓఆర్‌ఓపీ' కేసుపై విచారణ జరిపింది. కోర్టు ఉత్తర్వుల్ని ధిక్కరిస్తూ రక్షణ శాఖ నోటిఫికేషన్ జారీచేయటం ఏంటని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటిఫికేషన్‌ను రద్దు చేయకపోతే కోర్టు ధిక్కారణ నోటీసులు పంపాల్సి ఉంటుందని హెచ్చరించింది. "సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఓఆర్‌ఓపీ కేసులో అర్హులైన పెన్షనదారులకు బకాయిల్ని చెల్లించాలి. కోర్టు ఉత్తర్వులు వెలువడ్డాక కూడా..నాలుగు వాయిదాల్లో బకాయిలు చెల్లిస్తామని రక్షణ శాఖ ఎలా నిర్ణయించింది?" అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి వ్యక్తిగతంగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ హోలి పండుగ తర్వాత చేపడతామని కేసును వాయిదా వేసింది.

జనవరి 9 నాటి సుప్రీం విచారణకు కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంటకరమణి హాజరయ్యారు. "వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పరిశీలిస్తాను. వీలైనంత త్వరలో బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటా"మని న్యాయస్థానానికి ఆయన హామీ ఇచ్చారు. కేంద్రం కోరిన మీదట సుప్రీంకోర్టు బకాయిల చెల్లింపు గడువు ఇప్పటికే రెండుమార్లు పొడగించింది.

లక్షలాది కుటుంబాలకు సంబంధించినది : మాజీ సైనికాధికారులు

సైనిక బలగాల్లో పనిచేసి రిటైర్ అయినవారి ర్యాంక్, సర్వీస్ కాల వ్యవధిని మాత్రమే లెక్కలోకి తీసుకొని పెన్షన్ నిర్ణయించాలన్నదే 'ఓఆర్‌ఓపీ'. రిటైర్ అయిన తేదీని బట్టి పెన్షన్ నిర్ణయించరాదని 'ఓఆర్‌ఓపీ' చెబుతోంది. జులై 1, 2014 నుంచి ఓఆర్‌ఓపీ అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోమారు పెన్షన్ చెల్లింపులో సవరణలు ఉంటాయి. అర్హులైన పెన్షన్‌దారుల బకాయిల చెల్లింపు ప్రక్రియ మూడు నెలల్లోగా పూర్తిచేయాలని గతంలో సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. తమకు రావాల్సిన బకాయిల్ని ఒకే విడతలో చెల్లించాలని కోరుతూ కొంతమంది మాజీ సైనికాధికారుల బృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణ పెండింగ్‌లో ఉండిపోవటంతో ఈ సమయంలో దాదాపు 4లక్షల మంది పెన్షనర్లు చనిపోయారని, దీనివల్ల అనేక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని సుప్రీం ముందు వారు గోడువెళ్లబోసుకున్నారు. దీంతో ఈ అంశంపై విచారణ పూర్తిచేసిన సుప్రీంకోర్టు జనవరి 9న తీర్పు వెలువరించింది. పెన్షన్‌దారులకు ఒకే విడతలో బకాయిలు చెల్లించాలని చెప్పింది.

మార్చి 23న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు స్థానాలకు... మార్చి 29తో పదవీకాలం ముగియనున్నది. దీంతో ఆయా స్థానాలకు షెడ్యూల్ ను విడుదల చేసింది. తెలంగాణలో ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వూళ్ళోల్ల గంగాధర్ గౌడ్, కూర్మయ్యగారి నవీన్ కుమార్ , ఏపీ నుంచి ఎమ్మెల్సీలు చల్లా భగీరథ్ రెడ్డి (2022 నవంబర్ 2 నుంచి ఖాళీ), నారా లోకేశ్, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాదరావు, పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు, గంగుల ప్రభాకర్ రెడ్డిల పదవీకాలం మార్చి 29తో ముగియనున్నది..

నోటిఫికేషన్	మార్చి 6
నామినేషన్లకు గడువు	మార్చి 13
నామినేషన్ల పరిశీలన.	మార్చి 14
నామినేషన్ల ఉపసంహరణ	మార్చి 16
పోలింగ్	మార్చి 23
ఓట్ల లెక్కింపు	మార్చి 23

ప్రీతి మరణంపై సమగ్ర విచారణ చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సీనియర్ విద్యార్థి వేధింపులు తట్టుకోలేక మెడికో డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకుని మరణించడం అత్యంత బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఆమె మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధానికి పర్యవేక్షణ కమిటీలు, కౌన్సిలింగ్ కేంద్రాలు, టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలి కాలంలో ర్యాగింగ్, సీనియర్ల వేధింపులు, పని ఒత్తిడి తదితర కారణాల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్‌లోని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని తోటి విద్యార్థులు ఆమె ఫొటోలు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు.

ఫిర్యాదులు వస్తే అలసత్వం తగదు

ప్రతి విద్యాసంస్థల్లోనూ ర్యాగింగ్ నిరోధక కమిటీలు వేయాలని తమ్మినేని సూచించారు. 1997లో ర్యాగింగ్ నిరోధక చట్టం, 2009లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నప్పటికీ ఈ కృషి జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 సంవత్సరంలో రాష్ట్రంలో 32 ర్యాగింగ్ కేసులు యూసీజీకి వచ్చినట్టు స్వయంగా కేంద్ర మానవ వనరుల శాఖనే పేర్కొన్నదంటే ర్యాగింగ్ ఎంత ప్రమాదకరంగా ఉన్నదో అర్థమవుతున్నదని పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి పూనుకోవడంలో సంబంధిత బాధ్యులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనీ, ఇది తగదని హెచ్చరించారు. ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం, ఎంతో కొంత ఎక్స్‌గ్రేషియో ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప దీనిపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చడంలేదని విమర్శించారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు యూజీసీ, ర్యాగింగ్ మార్గదర్శకాలు పాటించాలనీ, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి ఆయా నెంబర్లను బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ప్రతి విద్యా సంస్థలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని, కమిటీల్లో తల్లిదండ్రులతోపాటు, సైకియాట్రిస్ట్, సైకాలజిస్టులను కూడా భాగస్వాములను చేసి తరచుగా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

కన్నీటి వీడ్కోలు...

(మొదటిపేజీ తరువాయి)

అంత్రక్రియలు ముగిశాయి. గత ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడి చివరకు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ప్రీతి మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించిన విషయం తెలిసిందే. పోస్టుమార్టం అనంతరం గిర్ని తండాకు సోమవారం ఉదయం తెల్లవారుజామున ప్రీతి భౌతికకాయం చేరుకుంది. ఈ సందర్భంగా జనగామ డీసీపీ సీతారాం, వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యగా పోలీసు బలగాలు గిర్ని తండాలో భారీగా మోహరించాయి. ప్రీతి తండ్రి నరేందర్‌నాయక్ అన్ని కష్టాలకోర్చి రైల్వేలో ఏఎస్ఐ ఉద్యోగం సంపాదించుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సురేందర్ నాయక్‌కు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెల వివాహం చేశాడు. చిన్న కూతురు, కుమారుడు చదువుల కోసం తన స్వగ్రామమైన గిర్నితండాలో తన వాటాకు వచ్చిన రెండు ఎకరాల భూమిని అమ్మారు. బిడ్డ డాక్టర్ కావాలని సంకల్పంతో డాక్టర్‌ను చేశాడు. కాగా ఆమె మృతితో కుటుంబంలో విషాధ చాయలు అలుముకున్నాయి. కాగా విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, పలు పార్టీల నాయకులు ప్రీతి కుటుంబాన్ని పరామర్శించి ఘటనకు కారకుడైన సీనియర్ డాక్టర్ సైఫ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

నా కూతురు చావుకు హెచ్‌డీఓ ప్రిన్సిపాలే.. కారణం : నరేందర్ నాయక్, ప్రీతి తండ్రి

నా కూతుర్ని డాక్టర్ చేయాలనే సంకల్పంతో స్వగ్రామంలో నాకు వచ్చిన వాటాను అమ్ముకొని ప్రీతిని చదివించాను. ప్రీతి చావుకు ప్రధాన కారణమైన హెచ్‌ఓడీ ప్రిన్సిపాల్ బాధ్యత వహిస్తూ నా కూతురిని వేధింపులకు గురిచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను వరంగల్ నడిబొడ్డున ఉరితీయాలి. ప్రీతికి జరిగినట్టు మరో ఆడ కూతురికి అన్యాయం జరగకూడదని, వెంటనే న్యాయ విచారణ జరిపి నిందితునికి కఠిన శిక్ష విధించాలి. మళ్లీ ఇలాంటి సంఘటన చోటు చేసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కేసు తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయవిచారణ జరిపి సైఫ్‌ను ఉరితీయాలి.

కొవ్వొత్తులతో పీఎంఎస్ఎస్వై సిబ్బంది ఘన నివాళి

కేఎంసీలో పీజీ అనస్థీషియా మొదటి సంవత్సరం చదువుతున్న డాక్టర్ దారావత్ ప్రీతి మృతి చెందడంతో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సోమవారం హన్మకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీ అవరణలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నోడల్ అధికారి డాక్టర్ దుగ్యాల గోపాలరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది ప్రీతి చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. కేఎంసి విద్యార్థిని చనిపోవడం అత్యంత దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగవద్దని వారు అన్నారు. అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ చంద్రశేఖర్, ఆర్ఎంఓలు డాక్టర్ హీన, డాక్టర్ కరిష్మా నర్సింగ్ సూపర్ డెంట్ సుశీల, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : ఐద్వా



మెడికో విద్యార్థి ప్రీతిబాయి మృతి ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపి సైఫ్‌తోపాటు ఉన్న మిగతా వారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు మల్లు లక్ష్మి, అరుణ జ్యోతి అన్నారు. సోమవారం జనగామ జిల్లా గిర్నితండాలో మెడికో విద్యార్థి ప్రీతి నాయక్ అంత్యక్రియల్లో పాల్గొని ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించి ప్రీతికి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు ప్రీతి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ప్రీతితల్లి పేర్కొందన్నారు. బాధిత కుటుంబానికి ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను వెంటనే అమలు చేయాలని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఐద్వా ఉంటుందని అన్నారు. అనేక కళాశాలలో జూనియర్లను సీనియర్లు వేధించడం కొన్ని కళాశాలలో హెచ్‌ఓడీలు సైతం ఇబ్బంది పెట్టడం మిగతా పనులు చేయించడం సరైంది కాదని అన్నారు. చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం లాంటి వారి పోరాట స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని, నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల హైమావతి, ఆశాలత జిల్లా అధ్యక్షులు ఇర్రి అహల్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ, వరంగల్‌లో ఐద్వా నిరసన ర్యాలీ

డాక్టర్ ప్రీతి బాయ్ మతికి కారణమైన డాక్టర్ సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం జనగామ ఆర్టీసీ చౌరస్తా నుండి నూరుపార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మల్లు లక్ష్మీ, అరుణ జ్యోతి, బత్తుల హైమావతి, ఆశాలత, జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, జిల్లా కార్యదర్శి ఎండి షబానా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత జిల్లా సహాయ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, జిల్లా నాయకురాలు బూడిద అంజమ్మ, ఎస్ శిరీష, ఎర్ర అనిత, చంద్రకళ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వరంగల్ ఎంజీఎం కూడలి నుండి కేఎంసీ వరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన తెలిపిన ఐద్వా నాయకులను పోలీసులు అడ్డుకొని వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో ఇంతేజారుగాంజ్, మిల్స్ కాలనీ సీఐల ఆధ్వర్యంలో వారిని పోలీసులు అరెస్టు చేసి వ్యాన్ లో ఎక్కించి హసన్‌పర్తి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల ప్రీతి తండ్రి నరేంద్ర తన కూతురిని హత్య చేశాడని మీడియా పరంగా ఆరోపించాడన్నారు. నిజ నిర్ధారణ కోసం విచారణను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా.జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ ప్రత్యూష, జిల్లా కమిటీ సభ్యులు భవాని, జ్యోతి, సుజాత, సునీత, వెంకటలక్ష్మి, కవిత, దీప, ఉదయశ్రీ, వాజియా, స్వాతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

వైద్య విద్యార్థిని ప్రీతి మరణం వైద్య రంగానికి తీరని లోటు అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ప్రీతి కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రీతి మృతిచెందిందిందని, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక హరిజన గిరిజనులపై మర్డర్లు మానభంగాలు హత్యలు ప్రేరేపించడానికి ఈ ప్రభుత్వ చేతగానితనమే అన్నారు. పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ కొడకండ్ల దేవరుప్పుల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ గిన్ని తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధీర్ నాయక్ కార్యకర్తలు మహేష్ భార్గవ్ మహేందర్ హేమాని తదితరులు పాల్గొన్నారు.

ప్రీతిది ముమ్మాటికి హత్యే :జంగా రాఘవరెడ్డి

మెడికల్ పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతిది హత్యనే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. అమ్మాయిలను వేధించే వారి పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఇంకో ఆడబిడ్డ పట్ల ఇలాంటి నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. ప్రీతి కుటుంబానికి రూ.5 కోట్లు ఎక్స్‌గ్రేషియా చెల్లించి బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.10లక్షల ఎక్ష్రేషియా పేరుతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రీతి మృతదేహం గిర్ని తండాకు వచ్చినా మంత్రి దయాకర్ రావు పరామర్శించేందుకు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. సిట్టింగ్ జడ్జితో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి పది రోజుల్లో నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ లక్ష్మీ నారాయణనాయక్,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దరావత్ రాజేష్ నాయక్,కొడకండ్ల, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు దరవత్ సురేష్ నాయక్, పెద్ది కష్ణమూర్తి, నాయకులు మేడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం సక్సెస్

నవతెలంగాణ-వనస్థలిపురం



యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ ఎండో అండ్ డయాబెటిక్ సెంటర్ వనస్థలిపురంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సలహా మేరకు ఈ శిబిరం నందు ఉచితంగా కార్డియాలజీ కన్సల్టేషన్, 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 100 మంది ఈసీజీ, 2డీ ఎకో, కార్డియాలజీ కన్సల్టేషన్ సేవలు వినియోగించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్డియాలజీ డాక్టర్ జగదీష్ మేడ్ రెడ్డి, డాక్టర్ నరేందర్ రెడ్డిలు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు.

పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీటీజేఏసీ బలపరచిన పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సికింద్రాబాద్ మండలంలో వివిధ పాఠశాలల్లో సోమవారం పీఆర్‌టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించి ఉపాధ్యాయులందరికి కరపత్రాలను అందజేశారు. ఈ సమావేశాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు గుర్రం చెన్నకేశవరెడ్డికిఓటు వేస్తామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మండల అధ్యక్షులు సీహెచ్ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎంబీ రవీందర్ , జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- పాఠశాలల్లో విద్యార్థులకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన
- యానిమల్ సెంటర్‌కు కుక్కల తరలింపు



నవతెలంగాణ-ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ పరిధిలోని కాప్రా, ఉప్పల్, హయ త్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్లో వీధి కుక్కల బెడద నివారణకు అధికారులు నడుం బిగిం చారు. సోమవారం పలు కాలనీలో కుక్కలను పట్టు కొని యానిమల్ సెంటర్‌కు తరలించారు. పలు స్కూల్స్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుక్కలను రాళ్లతో కొట్టవద్దు అన్నారు. వేసవి కాలంలో కుక్కలకు తాగు నీరు అందుబాటులో పెట్టాలని సూచించారు. రోజుకు ఒక్క హయత్ నగర్ సర్కిల్ లోనే 800 ఫిర్యాదులు వస్తున్నాయని హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ తెలిపారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో కుక్కల సమస్య నివారణ కోసం చేపడుతున్న చర్యలలో భాగంగా వెటర్నరీ విభాగము 7 డాగ్ స్క్వాడ్ టీమ్స్ ను ఏర్పాటుచేసింది. వీధి కుక్కల వలన ఇబ్బంది కలి గే ప్రదేశాలైనటువంటి మూసి పరివాహక ప్రాంతాలు గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటుంది. అధిక జనసాంద్రత కలిగిన కొన్ని మురికివాడలు స్కూల్స్ ను సందర్శించి విద్యార్థుల కు అవగాహన కల్పి స్తున్నారు. కుటుంబ నియంత్రణ కానీ వీధి కుక్కలను గుర్తించి సెంటర్‌కు తరలిస్తున్నారు. ఇబ్బంది కలి గించి వెంబడించే వీధి కుక్కలను పట్టుకొని పత్తుల గూడాలోని యానిమల్ కేర్ సెంటర్‌కు తరలించి వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం, రేబిస్ వ్యాధి నివారణ టీకాలు చేయడం చేస్తున్నారు. కుక్కలకు చర్మవ్యాధి రాకుండా డివార్మింగ్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఐదు రోజుల తర్వాత ఎక్కడి నుంచి అయితే తీసుకొచ్చారో అక్కడే వదిలేస్తున్నారు. ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం జరిగే కార్యక్రమాల్లో సంబంధిత డిప్యూటీ కమిషనర్లు, వెట ర్నరీ ఆఫీసర్లు, డిప్యూటీ డైరెక్టర్, శానిటేషన్ సిబ్బంది జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్స్ ఉప్పల్, హయత్ నగర్, రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అయినటువంటి ఓల్డ్ హయత్ నగర్ విలేజ్, ప్రభాత్ నగర్ - సరూర్ నగర్, కాప్రా సర్కిల్లోని గ్రీన్ హిల్స్, మల్లాపూర్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ జాగ్రత్తలు తీసుకోవలసినదిగా సూచించారు.

(1) వీధి కుక్కలను చూసి పరిగెత్తడం చేయవద్దు. (2) నిద్రిస్తున్న కుక్కలను కొట్టవద్దు. (3) ఆహారం తింటున్న, నీరు తాగుతున్న కుక్కల జోలికి పోవద్దు. (4) పిల్లలతో ఉన్న తల్లి కుక్కలను తరిమి కొట్టడం వంటి పనులు చేయకూడదు.(5) వీధి కుక్కల తోక లాగడం, కట్టెలు రాళ్లతో కొట్టడం చేయవద్దు.(6)కుక్కల కండ్లలోకి దీర్ఘముగా చూడటం లాంటివి చేయవద్దు. (7) మిగిలిన ఆహార పదార్థాలు, మాంసపు వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయవద్దు. (8) చెడిపోయిన మాంసపు ముక్కలు కాలనీలో వేస్తే వీధి కుక్కలు గుంపులుగా జమ అయ్యే అవకాశాలున్నాయి. సాధ్యమైనంత వరకు వీధి కుక్కలకు ఆహారం, తాగునీరు జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశాలలో పెట్టాలి. చెవి కత్తిరించనటువంటి, కుటుంబ నియంత్రణ కానటువంటి వీధి కుక్కలు మీ ప్రాంతంలో ఉంటే జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్:040-21111111 కు ఫోన్ చేసి నెంబరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, కృష్ణయ్య, అరుణకుమారి, మారుతి దివాకర్, శంకర్, సురేందర్ రెడ్డిలు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రంజిత్, వెటర్నరీ ఆఫీసర్లు డాక్టర్ జేవ్యనాయక్, డాక్టర్ యాదగిరి శానిటేషన్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నేడు హైదరాబాద్‌కు మాజీ ఎంపీ బృందాకరత్ రాక

- రాజ్యాంగ హక్కులు-సవాళ్లు అంశంపై సదస్సు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ హక్కులు-సవాళు అంశంపై మంగళవారం హుసేని ఆలంలోని పాల్కి గార్డెన్ ఫంక్షన్ ప్యాలెస్‌లో సదస్సు జరుగుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంతోషనగర్‌లోని జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో, దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మతపరమైన అంశాలపై నడుస్తున్న రాజకీయ పరిణా మాలు భారత సమాజాన్ని విచ్ఛినంవైపు నెడుతున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ సదస్సులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలిన కోరారు.

ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగించుకోవాలి

- కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుమ ప్యారేజ్ నుంచి సికింద్రాబాద్ వరకు తిరిగే బస్సును సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా కాలనీ వాసులకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని మిధాని డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లటంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు కాలనీ వాసుల సౌకర్యం కోసం నూతనంగా బస్సును ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగన్ నాయక్, రామచంద్రారెడ్డి, మహేష్, నారాయణ చారి, రాధాకష్ణ, రమణమూర్తి,రిటైర్ బ్యాంక్ మేనేజర్ డానియల్, అరుణ్, భవాని, చంద్రకళ, అనిత, సరోజ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

- నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకల్లో నటుడు సుమన్



నవతెలంగాణ-సరూర్‌నగర్

విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, తల్లిదండ్రులపై గౌరవం ఎంతో ముఖ్యం అని హీరో సుమన్ అన్నారు. నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు ఎస్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథిలుగా హీరో సుమన్, రిటైర్డ్ జడ్జ్ బి మధు సూదన్, అబాకస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ రెడ్డి , మిసెస్ యూనివర్సిటీ 2022 సజనా, చైల్డ్ ఆర్టిస్ట్ సాయి హన్సిక, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, తల్లిదండ్రులను గౌరవిం చడం, సొసైటీలో మానవత్వ విలువలను పెంపొందించుకోవడం కచ్చితంగా నేర్పించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులతో పాటు టీచర్ల చేతిలో కూడా ఉందన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన అద్భుతమైన ప్రదర్శనలతో వార్షికోత్సవ వేడుక కోలాహాలంగా జరిగింది.

హయత్‌నగర్‌లో మూడు ఇండ్లలో చోరీ

- ఓ చోట చైన్ స్నాచింగ్..

నవతెలంగాణ-హయత్ నగర్

తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు మూడు ఇండ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా, లక్ష్మీ ప్రియ కాలనీలలో ఆదివారం రాత్రి తాళం వేసి ఉన్న మూడు ఇండ్లలో గుర్తు తెలియని దుండగులు చొరబడి 2 తులాల బంగారం,20 తులాల వెండి,70 వేల నగదు అపహరించారు. ఇదిలా ఉండగా హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనీలో ఉన్న ఓ దుకాణంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఓ మహిళ మెడలో ఉన్న నకిలీ గోలుసును అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు



డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎకరం స్థలం కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సుభాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తరగతులు నిర్వహణ జరిగేలా కషి చేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత , అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మౌలిక వసతులు కల్పించండి

- సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



పెద్ద అంబర్ పేట మున్సిపాల్టీ పాపయ్య గూడ పేస్-3లో భూ పోరాట క్షేత్రంలో పేదల దాహార్తి తీర్చేందుకు మంచినీటి దాహర్తి దాత కిరణ్ సహాయంతో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్ర చారి , సీపీఐ(ఎం) కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట మున్సిపాల్టీ కుంట్లూర్ గ్రామ రెవెన్యూ సర్వేనెం. 215 నుంచి 224 గల భూదాన్ భూమిలో గూడు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోవడం జరిగిందని, గత 37 రోజులుగా ఇంటి స్థలాల కోసం అర్ధాకలితో భూ పోరాటం చేపడుతున్నారని తెలిపారు. ఇక్కడే నివాసం ఉంటూ వేలాదిగా పేదలు మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని మౌలిక వసతులు ఏర్పాటుకు కషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎవరైనా స్వచ్ఛంద సంస్థ దాతలు మానవీయ కోణంలో ముందుకొచ్చి పేదలకు మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణు గోపాల చారి, బీటీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ప్రసాద్, పార్టీ మండలకార్యవర్గ సభ్యులు దాదిమల్ల నారాయణ, చిలుకూరు పుల్లయ్య, ధూపం నిరంజన్, వట్టి నవనీత, కాటి అరుణా, ఎగిరేపల్లి దేవమ్మ, సుజాత ,చందన తదితరులు పాల్గొన్నారు.

కండ్లలోకి దుమ్ము ,ధూళి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- సర్పంచ్ యశోద

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



కండ్లను పరిశుభ్రంగా ఉంచుకొని ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇనాం గూడ సర్పంచ్ అంతటి యశోద ఊశయ్య అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంతటి యశోద ఊశయ్య ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ తో కలిసి వైద్య బందం ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని,అనేక కుటుంబాలు కంటివెలుగు ద్వారా కంటి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వైద్యం పొందడం జరిగిందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం, ఆకుకూరలు తీసుకోవడంతో కండ్లకు మేలుజరుగు తుందన్నారు. కంటి చూపు లేని జీవితాలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుమ్ము ,ధూళి కండ్లలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగస్వామి, హెల్త్ సూపర్వైజర్ సాగర్, ఏఎన్ఎంలు ఎస్ భాగ్య, భారతమ్మ , డీఈఓ ప్రవళిక, ఆప్తమాలజిస్టు వైష్ణవి, ఆశా వర్కర్స్ శారద, మాధవి, కవిత, అజ్మత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

పేద అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-నాగోల్

చర్లపల్లిలో నివాసం ఉంటున్న నిరుపేద వైశ్య కుటుంబానికి చెందిన లహరి వివాహం కోసం ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చి ఆదుకుంది. వరుడు అర్జున్ ,వధువు లహరిలు సోమవారం రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ ఛైర్మెన్, ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్తను కోరారు. దాంతో ఆయన వెంటనే స్పందించి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను వారి చేతికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కులాలకతీతంగా అన్ని కులాల వారికి విరాళాలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వధువు లహరి ,వరుడు అర్జున్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సరూర్‌నగర్ / వనస్థలిపురం

మార్చి 1,2,3 వ తేదీలలో మిర్యాలగూడ లో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహా సభ్యలను జయప్రదం చేయాలని కోరుతూ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం గోపి నాయక్ ఆధ్వర్యంలో మహాసభ వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మార్చి 1వ తేదిన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు లంబాడీ, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేయాలని అన్నారు. ధరావత్ ప్రీతీ మృతికి కారుకులైన ఎండీ సైఫ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ శ్రీను నాయక్ ,కే దస్య నాయక్, కే నగేష్ నాయక్, ఆర్ హర్యానాయక్, ఈ పాండు నాయక్, ఆర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

- ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్

నవతెలంగాణ- సరూర్‌నగర్



వరంగల్‌లో ర్యాగింగ్‌కు బలైన ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్ అన్నారు. సోమవారం సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రీతి చనిపోవడం బాధాకరమన్నారు. గిరిజన బాలిక చదువుకోవడమే గగనమని.. అలాంటిది అన్ని కష్టాలు దాటి వచ్చి అందమైన జీవితాన్ని నిర్మిం చుకొందాం అని ఆశతో కాలేజీ లోకి అడుగుపెడితే రాగింగ్ భూతానికి బలైంది అన్నారు. వేధించే మగాలు, కుల అహంకారం తో ఆమెను, ఆమె ఆశయాలను ముఖ్యంగా ఆ పిల్లల తల్లిదండ్రుల ఆశలను అర్ధాంతరంగా తుంచి వేసిందన్నారు. నిందితుడిని కాపాడటానికి అదే కాలేజ్ లో నిరసన చేపట్టిన సీనియర్ విద్యార్థుల అహంకార మూర్ఖత్వం సిగ్గుచేటన్నారు.

శ్రీ సంత్ సేవా లాల్ జీవితం అందరికి ఆదర్శం

- కార్పొరేటర్ దడిగ శంకర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్



సమాజంలో మానవ విలువలను పెంపొందించడానికి శ్రీ సంత్ సేవా లాల్ చేసిన సేవలు అభినంద నీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని గుర్రం గూడ కార్పొరేటర్ దడిగ శంకర్ అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగుడలో గుర్రంగూడ బంజార అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మహిపాల్ నాయక్ ఆధ్వ ర్యంలో సంత్ సేవా లాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివళులర్పించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ శంకర్‌తో పాటు వివిధ కాలనీల బంజార సంఘం నాయకులు పాల్గన్నారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజంలో మానవుల మధ్య నెలకొని ఉన్న మూఢ నమ్మకాలను రూపు మాప డానికి తన శక్తి వంచన లేకుండా కషి చేయటం జరిగిం దన్నారు. బంజార జాతి పితామహులు శ్రీశ్రీ సంత్ సేవా లాల్ తన జాతి ఉద్ధరణ కోసం ప్రత్యేకంగా కషి చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికి చదువుతోనే సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని అందుకోసం ప్రతీ ఒక్కరు తమ పిల్లలను చదువుకునేలా ప్రోతహించాలని తెలిపారు. అంతకు ముందు బంజార నాయకులు, మహిళలు గిరిజన సంస్కతి, సాంప్రదాయాలతో ఆట పాటలతో ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక మంలో మాజీ కౌన్సిలర్ గుర్రం సాయి కిరణ్ రెడ్డి, బంజార సంఘం నాయకులు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, కమిటీ సభ్యులు కే.శంకర్ నాయక్, సోమా నాయక్, శ్రీరాం నాయక్, గణేష్ నాయక్, పాండు నాయక్, మోహన్ నాయక్, వివిధ కాలనీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీసీలకు ఎమ్మెల్యే సీట్లు ప్రకటించిన ఘనత టీడీపీదే

- పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కూతాడి నరసింహ

నవతెలంగాణ-బోడుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో పటేల్ పట్వారీ వ్యవస్థను సమూలంగా తొలగించి బీసీలకు రాజ్యాధికారం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని టీడీపీ పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కూతాడి నరసింహ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నాయిబ్రహ్మణ, రజకులకు ఎమ్మెల్యే సీట్లు ప్రకటించి బడుగు వర్గాలకు న్యాయం చేసేది టీడీపీ పార్టీయే అని మరోసారి రుజువు చేసిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు చెబుతున్నట్టు తెలిపారు.

మూడునెలల ముందే హత్యకు స్కెచ్..

- రెండునెలల క్రితం సూపర్ మార్కెట్‌లోలో కత్తి కొనుగోలు
- హత్య విషయాన్ని తండ్రి, ప్రియురాలికి చెప్పిన నిందితుడు
- విద్యార్థి నవీన్ హత్య కేసు రిమాండ్ రిపోర్టులో సంచలనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసు నిందితుడు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. మూడు నెలల క్రితమే నవీన్ హత్యకు హరిహరకృష్ణ పథకం వేశాడు. మలక్‌పేట్‌లోని ఓ సూపర్ మార్కెట్‌లో కత్తిని కొనుగోలు చేశాడు. గెట్ టు గెదర్ పేరుతో జనవరి 16న హత్యకు కుట్ర చేశాడు. అయితే అప్పుడు వీలుకాకపోవడంతో ఫిబ్రవరి 17కు మార్చుకున్నాడు. పక్కాప్లాన్‌తో ఈ నెల17న హత్యకు పాల్పడ్డాడు. 17వ తేదీ రాత్రి 9గంటలకు పెద్ద అంబర్‌పేట్‌లోని తిరుమల వైన్స్ వద్ద నవీన్, హరిహరకృష్ణ మద్యం సేవించారు. ఎల్బీనగర్, నాగోల్, మూసారాంబాగ్, సైదాబాద్, చైతన్యపురి, కొత్తపేట్ ప్రాంతాల్లో ఇద్దరు కలిసి తిరిగారు. రాత్రి 12 గంటలకు యువతి ప్రేమ వ్యవహారంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తిన్నగా ఓఆర్ఆర్ వైపు వెళ్లారు. మద్యం మత్తులోవున్న నవీన్‌ను హరిహరా సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో గొంతు నులిమి హత్యచేశాడు. ఆ తర్వాత కత్తితో శరీరాన్ని విడిభాగాలుగా చేసిన హరిహరా తలా, వేళ్లు, దుస్తువులు ఇతర శరీర విడిభాగాలను బ్యాగులో వేసుకొని పరారయ్యాడు. బ్రాహ్మణపల్లిలోని నిర్మానుష్య ప్రదేశంలో వాటిని పడేసిన నిందితుడు అదే ప్రాంతంలోని స్నేహితుడు హసన్ వద్దకు వెళ్లాడు. నవీన్‌ను హత్య చేసిన విషయాన్ని చెప్పాడు. అక్కడే స్నానం చేసుకుని అతని ఇంట్లోనే నిందితుడు హరిహరకృష్ణ గడిపినట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. మరుసటి రోజు ప్రియురాలిని కలిసి విషయం తెలిపాడు. అయితే పోలీసులకు లొంగిపోవాలని ప్రియురాలు చెప్పినప్పటికీ వినకుండా వరంగల్‌కు పారిపో యాడు. అక్కడి నుంచి కోదాడ, ఖమ్మం, వైజాగ్ పారిపోయాడు. 23న తిరిగి వరంగల్ చేరుకుని తండ్రికి ఫోన్‌చేసి విషయం చెప్పాడు. 24న తిరిగి బ్రాహ్మణ పల్లికి వెళ్లాడు. నవీన్ శరీర భాగాలతోపాటు ఆధారాలను తగలబెట్టాడు. ఆ తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు లొంగిపోయాడు. హరిహరకృష్ణకు న్యాయస్థానం 14రోజుల రిమాండ్ విధించడంతో నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించారు.

ఎల్ఓసీ అందజేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసచారి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆస్పత్రి ఖర్చుల కోసం కార్పొరేటర్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ 95000 మంజూరు అయ్యాయి. అందుకు సంబంధించిన ఎల్ఓసిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సోమవారం బాధితుడి కొడుకు అఖిల్ ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మీర్ పేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ : జల్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీరామ కాలనీ 20వ వార్డులో తమ సమస్యలను పరిష్కారించాలని కోరు తూ అధ్యక్షులు నవాపేట ఆంజనేయులు ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుకు సీసీ రోడ్లు, తాగునీటి పైప్ లైన్ నిర్మాణ పనులు, కరెంట్ స్తంభాలు. మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మంత్రి స్పందించినందుకు గాను సంతోషం వ్యక్తం చేస్తూ కాలనీవాసులు మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



రాష్ట్రపతి ఉత్తర్వులు వచ్చినా ఎంఈఓ బదిలీలు ముందుకు సాగలే

నవతెలంగాణ-హయత్‌నగర్

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్, ప్రభుత్వం టీచర్లు ఉండగా 1998లో మండల విద్యాధికారిగా పదోన్నతులు వచ్చాయి. మొత్తం 12మంది ఉన్నారు. వారిలో ఒకరికొకరు పోటీ పడి తమకే కావాలంటే, తమకే కావాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో రాష్ట్రపతి సైతం ఉత్తర్వులు జారీచేశారు. అయితే హైకోర్టులో కేసు వేయడంతో ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను తీర్చకపోవడంతో ఇప్పటికి డిప్యూటీ డీఈఓగా పదోన్నతులు మరో 5 సంవత్సరాల్లో వారు పదవీ విరమణ పొందే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యపై ప్రభుత్వం స్పందించాలి - ఎంఈఓ హీర్యా నాయక్



గత 18 సంవత్సరాలుగా ఎంఈఓగానే విధులు నిర్వహిస్తున్నాను. కేవలం 3 సంవత్సరాలకే పదోన్నతి రావాల్సి ఉన్నా ప్రభుత్వ జాప్యం వలన ఇంకా పదోన్నతులు రాకుండా పదవి విరమణ పొందాల్సి వస్తుందేమో.

- హీర్యా నాయక్, హయత్ నగర్, అబ్దుల్లా పూర్ మెట్ మండలాల విద్యాధికారి

అప్పుడే భానుడు భగభగ



మార్చి నెల ప్రారంభం కాకముందే అప్పుడే ఎండలు బాగా మండుతున్నాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ ఎండ వేడిమికి ఉపశమనం నుంచి బయటపడేందుకుగాను గొడుగు, కంటికి కండ్లద్దాలు ధరించి చెరుకు రసాన్ని సేవిస్తున్నది. ఈ దృశ్యం నవతెలంగాణ కెమెరాకు చిక్కింది.

నవతెలంగాణ-హయత్‌నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ కైలాసగిరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర‌రెడ్డి, చంద్రయ్య, రేణిగుంట ఎల్లయ్య జంపల్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని నవోదయ నగర్ కాలనీకి చెందిన గడ్డపురం పోచమ్మ-ఐలయ్య కుమార్తె సులోచన వివాహానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు గుమ్మడి జంపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్, మనీష్, నరసింహా పాల్గొన్నారు.



ప్రజావాణిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణి వినతులు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా అధికారులు
- జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో 83 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు తెలిపిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ అన్నారు. సోమవారం శామీర్‌పేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌తో పాటు లా ఆఫీసర్ చంద్రావతి, సీపీవో మోహన్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులు, ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజలకు సంబంధించి సమస్యలు తీర్చేందుకు నిర్వహించే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు సంబంధించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటే ప్రజల ఇబ్బందులు తీర్చినవారమవుతామని అన్నారు. ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన 83 దరఖాస్తులను స్వీకరించి ఆయా శాఖల అధికారులకు పరిష్కరించాల్సిందిగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చర్యలు

- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్చి 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డీఐవో) కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈవో) విజయకుమారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతాయని, ఈ పరీక్షల నిర్వహణలో అధికారులు సమన్వయంతో తమ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 133 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, అందులో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సరఫరా, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి వసతి, వాష్ రూమ్‌లు అన్నీ ఉండేలా చూడాలని, ఈ విషయంలో ముందస్తుగానే ఏర్పాట్లు చేయాలని, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ సమావేశంలో సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో జనరల్ 62,342 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల్లో 1,452 మంది మొత్తం 63,794 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్లో 54,146 మంది, ఒకేషన్ కోర్సుల్లో 995 విద్యార్థులు, మొత్తం 55.141 పరీక్షలు రాస్తారని వివరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా జనరల్లో 1,16,488 మంది, ఒకేషనల్ కోర్సుల్లో 2,447 మంది విద్యార్థులు మొత్తం 1,18,935 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని లింగ్యానాయక్ వివరించారు. పరీక్షల కేంద్రాల వద్ద అన్నిరకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

- లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కట్టంగూరు హరీష్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కట్టంగూరు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ 320సీ డిస్ట్రిక్ట్ గవర్నరుగా భారీ మెజార్టీతో ఎన్నికైన సందర్భంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు చర్లపల్లి బీఎస్ రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన డయాలిసిస్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు అయన తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ భవనమును అందుబాటులోకి తీసుకువచ్చి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు అయన తెలిపారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నరుగా ఎన్నిక చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ 1గా కృష్ణ ప్రసాద్, వైస్ గవర్నర్ 2గా ఇన్నారెడ్డి, ముఖ్య సలహాదారులుగా భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, జీఏటీ వైస్ చైర్‌పర్సన్‌గా కొంపెల్ల కృష్ణమూర్తి, కాబినెట్ సెక్రటరీగా డాక్టర్ లక్ష్మి మూర్తి, కాబినెట్ ట్రెజరరుగా హరికృష్ణ రెడ్డి, జాయింట్ సెక్రటరిగా ప్రభాకర రెడ్డి, జాయింట్ ట్రెజరరుగా సుధాకర్, చీఫ్ కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు. సభ్యులుగా వై.సుధాకర్ రెడ్డి(వైఎస్ఆర్) అప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవయ్య, పైళ్ల మధుసూదన్ రెడ్డి, శ్యామ్ ప్రసాద్, సుందర్ రావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ గౌడ్, రూపా రెడ్డి, పజ్జూరి పావని రెడ్డి, మంద సురేష్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రమేష్ లక్ష్మణ్, బీవీ.రావులు వ్యవహరించారు. ఈ కార్యక్రంలో అతిథులు సునీల్ కుమార్, సీవీఎస్ రెడ్డి, బాబురావు, జగని భీమయ్య, విద్యాసాగర్ రెడ్డి, పీఎంసీసీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్. రావు, కేవెన్ రెడ్డి, దత్తు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మెడికో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర



నవతెలంగాణ-కాప్రా

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన తోటి మెడికో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఈసీఐఎల్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద ర్యాగింగ్‌కు పాల్పడిన సైఫ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ ఐదురోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం తీసుకుంటూ ఆదివారం మృతి చెందినట్లు ఆస్పత్రివర్గాలు ప్రకటించాయని, ప్రీతిని కాపాడేందుకు ప్రత్యేక వైద్య బృందం అన్నివిధాలుగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ల పట్ల సీనియర్లు స్నేహ భావంతో మెలగాలే తప్ప, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు. ఇప్పటికే ర్యాగింగ్‌ల పట్ల అనేక రూపాలుగా విద్యార్థి, యువతకు అవగాహన కల్పిస్తున్నా కొంతమంది తోటి విద్యార్థినుల పట్ల కనబరుస్తున్న తీరు సిగ్గుచేటని వారు అన్నారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో వైద్య కళాశాలల్లో ర్యాగింగ్‌లు పెరిగాయని, జూనియర్లపై సీనియర్ల ఆగడాలు అధికామయ్యాయని, వీటిని కట్టడి చేయాల్సిన కళాశాలలు, అధ్యాపకులు అలసత్వం వహిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. కళాశాలలలో విద్యార్థినుల భద్రత కరువైందని, మార్కులతో ముడిపడి వున్న ప్రస్తుత విద్యా విధానం కారణంగా ప్రిన్సిపాల్, హెచ్ఓడీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రీతి ఫిర్యాదు ను నిర్లక్ష్యం చేసిన కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఓడీలను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఉపాధ్యక్షుడు ఏడే. సతీష్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల నాగరాజు, అబ్దుల్ ఘని, సుజాత, ఏఐఎస్ఎఫ్ నేతలు రవి, కుమార్, సందీప్, అంకుష్, శైలజ, దీప్తి, కుముదిని, గీత తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి



నవతెలంగాణ-కాప్రా

భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ కమలానగర్ ఆఫీసులో జరిగింది. చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వర రావు, రమణయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో అనేక పాయలుగా పోరాట పద్ధతులు జరిగాయి. శాంతియుత ఉద్యమాలతోపాటు, విప్లవ ఉద్యమాలు కూడా ఆంగ్లేయులను గడగడలాడించాయి. రైతాంగ పోరాటాలు కార్మిక ఉద్యమాలు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగాను సంస్థానాధీశులకు వ్యతిరేకంగానూ పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి.

హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీ ఆధ్వర్యంలో గొప్ప గొప్ప పోరాటాలు జరిగాయి. దానిలో భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్‌లు వారితోపాటు శివవర్మ లాంటి విప్లవ యోధులు భాగస్వామ్యం అయ్యారన్నారు. అనంతరం సభికులందరూ చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విబి శంకర్రావు, శ్రీనివాస రావు, గౌసియా, శోభ, బసవ పున్నయ్య, శివరామకృష్ణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అన్ని రకాల ఆర్థిక బిల్లులను వెంటనే చెల్లించాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్



నవతెలంగాణ -సిటీబ్యూరో

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి స్వతంత్ర అభ్యర్థి, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త, జేఎన్టీయూ మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వినయ బాబును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ముత్యాల రవీందర్ కోరారు. సోమవారం నగరంలోని పలు పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల వారికి నాణ్యమైన విద్య అందించాలంటే, ఎప్పటికప్పుడు ఏర్పడ్డ ఉపాధ్యాయ ఖాళీలను పదోన్నతులు ఇచ్చి నింపాలని, ఉన్నోళ్లకైనా లేనోళ్లకైనా ప్రమాణాలతో కూడిన సమాన విద్యావకాశాలు కల్పించాలని, ఉద్యోగులందరికీ సకాలంలో మెడికల్ రీయంబర్స్‌మెంట్, అన్ని రకాల ఆర్థిక బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.రామానందయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వ్యక్తిని సమస్యల గురించి మండలిలో ప్రశ్నించే వ్యక్తిని, ఉద్యమ భావాలు కలిగిన వ్యక్తిని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, ఉపాధ్యక్షులు సీతారామశాస్త్రి, కార్యదర్శులు సోమిరెడ్డి, అందేకర్ రవి, మండల బాధ్యులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలివ్వొద్దు

- వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి : ఏసీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మైనర్లకు వాహనాలివ్వొద్దని బేగంపేట్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్ రాజు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. సోమవారం ఆసీఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 'ప్రియాంకా డిగ్రీ కాలేజీ'ల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలతోపాటు సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్‌లో ఎదురయ్యే సమస్యలతోపాటు రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. త్రిబుల్ రైడింగ్ మంచిది కాదన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్ నుంచే రోడ్డు దాటాలని కోరారు. ఈ సమావేశంలో దాదాపు 300మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్సిల్‌లో పాచిపోయిన అన్నం

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం - ప్రశ్నిస్తే దబాయింపు





నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్‌లో ఓ హోటల్ నుంచి తెచ్చుకున్న పార్సిల్‌లో అన్నం పాచిపోయి ఉండడం కలకలం రేపింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా అనేక టిఫిన్ సెంటర్లు, మీల్స్ హోటళ్లు ఉన్నాయి. తాజాగా హోటల్ స్వాతి నుంచి ఓ వ్యక్తి ఆదివారం రాత్రి భోజనం పార్సిల్ తీసుకుని వెళ్లాడు. అయితే ఇంటికి వెళ్లి చూడగా పార్సిల్‌లో అన్నం పాచిపోయి కనిపించింది. దాంతో అతను సోమవారం ఉదయం వెళ్లి హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు 'నేను దారికారిని ఏమనుకుంటున్నావు.. ఎవరికి చెప్పుకుంటావు... అధికారులకు చెప్పుకుంటావా మావి రెండు హోటల్స్ నడుస్తున్నాయి, అన్నం ఇలానే ఉంటుంది. ఇష్టముంటే తీసుకోండి లేకపోతే లేదు' అంటూ దురుసుగా సమాధానం చెప్పారు. దాంతో అధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కుక్కల పట్ల కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలి

- చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని బంగారు మైసమ్మ టెంపుల్, చిన్న చర్లపల్లి, పెద్దచర్లపల్లి, ఈసీనగర్, భరత్‌నగర్, సెయింట్ జోసెఫ్ కాలనీ, కుషాయిగూడ, ఆదర్శ్ నగర్, డీ మార్ట్ పక్కన స్థలంలో కుక్కల బెడద ఎక్కువ ఉందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఉప్పల్ జోన్ వెటర్నరీ అధికారి జెబి నాయక్‌తో మాట్లాడి త్వరగా వాటిని పట్టుకొని వ్యాక్సిన్లు, కుటుంబ నియంత్రణ టీకాలు వేయించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్‌వాసులకు కొన్ని సూచనలు పాటించాలని సూచించారు. ఎండాకాలంలో సరైన ఆహారం నీళ్ళు దొరక్కపోవడంతో కుక్కలు వింతగా ప్రవర్తిస్తూ మనుషులపైకి వచ్చి గాయపరుస్తాయి కాబట్టి జాగ్రత్త ఉండాలన్నారు. ఎండాకాలంలో కుక్కలకు కొన్ని రకాల చర్మవ్యాధులు సోకుతాయి కాబట్టి అసాధారణంగా ప్రవర్తిస్తాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 51ఎ ప్రకారం జాతీయ జంతు సంరక్షణ బోర్డ్ వారి సూచనల ప్రకారం కుక్కలకు రేబిస్ టీకాలు మరియు కుటుంబ నియంత్రణ టీకాలు మాత్రమే వేసి, ఎక్కడ నుంచి అయితే పట్టుకున్నామో అక్కడ మాత్రమే వాటిని వదిలివేయాలని సూచించడం జరుగుతుంది. వాటిని పూర్తిగా తీసుకెళ్ళడం అనేది జరుగదు కాబట్టి ఆయా కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. టీకాలు వేయడం ద్వారానే వాటి సంతతి పెరగకుండా నియంత్రించగలం. చికెన్, మటన్ షాప్ యజమానులు కూడా మాంసం కళేబరాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శానిటేషన్ వెహికిల్ వారికి ఇవ్వాలని కోరారు. వీధుల్లో పడేస్తే కుక్కలు వాటికి అలవాటు పడి మళ్ళీ అవి దొరకని సమయంలో ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తాయని తెలిపారు

బాధితునికి కార్పొరేటర్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఓల్డ్ బోయిన్‌పల్లి 119 వ డివిజన్, ఆర్ఆర్ నగర్‌లో కరెంట్ షాక్‌తో కిరాణా షాప్ అగ్నికి ఆహుతి కావడంతో యజమానికి సోమవారం డివిజన్ కార్పొ రేటర్ ముద్దం నరసింహ యాదవ్ 50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. షార్ట్ సర్క్యూట్ వల్ల షాప్ మొత్తం దగ్ధం కావడంతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ షాప్‌ను పరిశీలించి బాధితున్ని పరామర్శించి 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. వారి వంతుగా సహాయం చేయాలని ఇంటి ఓనర్‌ని, కాలనీ పెద్దలను ఆయన కోరారు. అలాగే మార్వాడి సంఘం వారికి కూడా విజ్ఞప్తి చేయడంతో వారు కూడా ప్రతి ఒక్కరూ 5వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటి యజమాని, కాలనీ పెద్దలు మార్వాడి కిరాణా షాప్ ఓనర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Smt. Pardham Sunitha W/o Pardham Shankar Aged about 42 Years Occ:- House Wife R/o H-No:- 1-3, SHamierpet (Village), Shamirpet (Mandal), Medchal-Malakjgiri District has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad for depositing his title deeds by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Smt. Pardham Sunitha W/o Pardham Shankar and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that Part and Parcel of the House bearing No. 1-7/28/10/1 (Assessment No. 2608) having built-up area 780.00 Sq.ft (RCC) together with the land admeasuring 121.0 Sq.yds equivalent to 101.15 Sq.mtrs in Gramakantam, Situated at Shamirpet (Village & Mandal), Medchal-Malakjgiri District and Bounded as Follows:
North : Open place of Bathini Sathyam, South : Neighbours land, East : Land of Church, West : Road

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE - CUM – Vth ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT - UPPAL, AT :: L.B.NAGAR
O.S. No. 106 of 2023

Between:
Mohammad Ahmed & others ....Petitioner/Plaintiffs
AND
The Thasildhar, Uppal
All Concerns. ....Respondent/Defendants

NOTICE

To,
All Concerned,
Please take notice that, Plaintiffs herein have filed the above suit for Declaration to declare Plaintiffs No. 1 to 5 as Legal Heirs of Late Noorjahan Tabassum W/o Mohammad Ahmed. If anyone has any objections, make it convenient to appear on 10-03-2023 at 10:30 A.M before the above Hon'ble Court either in person or through your Advocates, failing which the matter will be decided as per Law.

SUIT SCHEDULE PROPERTY

All the Suit Schedule Property bearing H. No. 3-4-46/2/A, admeasuring 53 Sq. Yds or 44 Sq. Mts, Situated at Rajendra Nagar, Ramamthapur Village, Uppal Mandal, in Medhacl-Malkajgiri Dist., Under the Deed of Gift Settlement vide Document No. 5357/2008 on dated 10thJune 2008, and boundaries are as follows:
North : 10" wide Road
South : House of Veeraiah
East : Neighbour's House
West : House of Anand

(By order of the Court)
M/s KGB LAW SOLUTIONS
K.GIRI BABU
S. PRADEEP CHANDRA
ADVOCATES
O/o H.NO 3-10-20/79, R.T.C. Colony,
Ramanthapur, Hyderabad. 500013.
Cell: 9063435330

Notice to Show Cause (General Form)
IN THE COURT OF XXV ADDITIONAL CHIEF JUDGE; CITY CIVIL COURT; HYDERABAD
I.A.No. 178 OF 2023
IN
O.S.No. 51 OF 2023

Between :-
Sri Mujeeb Shariff ...Petitioner/Plaintiff
AND
Sri Naqeeb Shariff & others ...Respondents/Defendants

To
1. Sri Mujeeb Shariff S/o. Sri Omer Shariff R/o. MIGH-20, ITI Colony, Brindavan Nagar, Bahadurpura, Hyderabad - 500 064. (respondent No.3)
2. Smt. Hajra Tasneem W/o. Sri Vikaruddin Ali Akbar R/o.19-2-137/A/15, Brindavan Nagar Colony, Bahadurpura, Hyderabad - 500 064. (respondent No.4)
3. Smt. Maria W/o. Sri Mohammed Sirajuddin All Ather R/o.19-2-137/A/15, Brindavan Nagar Colony, Bahadurpura, Hyderabad - 500 064. (respondent No.5)

WHEREAS the above named petitioner has made an application to this Court for temporary injunction and you are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the 9th day of March, 2022 at 10-30 '0' Clock in the forenoon to Show Cause of against the application, failing which the said application will be heard and determined exparte.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S. AGRAWAL,
Babita Agrawal
L. Praveen Kumar &
L. Pradhan Kumar,
Advocates
101, R.K.Residency, 3-6-237/1, Street No.15, Himayatnagar, Hyderabad-500 029, Phones : 2322 2700. 988 567 3168
email: shyamsagrawa@yahoo.com

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : MAHESHWARAM
O.S. No. 61 of 2021

Between:-
M. Satish Goud .....Plaintiff
AND
S. Beesanna Babji Goud and another .....Defendants

To,
1. S. BeesannaBabii Goud, S/o Sri D.S. Yugandhar Goud, Aged about 34 years, Occ: Business, R/o H.No.3-5-78, Flat No.501, Harinilaya Apartments, Raj Mohalla, Narayanguda, Hyderabad.
2. Gangula Jaya Prakash, S/o G. Narsimha Rao, Aged about 43 years, Occ: Business, R/o .H.No.6-1-297/ 2, Plot No.5, Venkatapuram Colony, Walker Town, Padma Rao Nagar, Hyderabad-500 025.

NOTICE

It is hereby take notice that the plaintiff herein has filed the suit for Perpetual Injunction against you and another defendant in the above mentioned court and the above matters is posted on 09-03-2023 for your appearance and written statement. Therefore it is here by informed that, you should appear in the above-mentioned court by 10:30 A.M., either in person or through an advocate on the above mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

// BY ORDER OF COURT //
V.SANJEEVA GOUD
Advocate,
Office at 8-5-283/185, Road no.6
Madhavanagar Colony,
Karmarighat Hyderabad.

ప్రమాదకర స్పీడ్ బ్రేకర్ల తొలగింపు

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీ లో ప్రమాదకరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను సోమవారం అధికారులు తొలగించారు. ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, జీహెచ్ఎంసీ సర్కిల్ 19 ఇంజినీరింగ్ అధికారి ఈఈ రాజ్ కుమార్‌తో కలిసి కాలనీలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించారు. స్పీడ్ బ్రేకర్లను తిరిగి ప్రమాదం లేకుండా, రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు వేస్తామనీ, హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేస్తామని కాలనీవాసులకు తెలిపారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ర్యాగింగ్ వేధింపులు భరించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమనీ, ర్యాగింగ్ నియంత్రణ చట్టాలు తేవాలనీ, ర్యాగింగ్‌కి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలనీ, ప్రీతి ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద ర్యాగింగ్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న ప్రీతి మరణానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ 'ర్యాగింగ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నెల్లి సత్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్వర్, హరీష్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ శ్రీమాన్, నాయకులు సందీప్‌రెడ్డి, అబ్దుల్, వెంకటేష్, నవీన్, వంశీ, అమ్జాద్ పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

బీసీల బడ్జెట్‌ను రూ.20వేల కోట్లకు పెంచాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

ఆర్థికశాఖ మంత్రి టి.హరీష్‌రావుకు వినతి



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ బడ్జెట్ రూ.20వేల కోట్లకు పెంచాలనీ, కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ బందు ప్రవేశపెట్టి ప్రతి బీసీ కుటుంబానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం రూ.4 వేల కోట్లు, కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలను నెలకు రూ.1500 నుంచి రూ.3వేలు, పాఠశాల హాస్టళ్లకు - గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు చార్జీలు 8 నుంచి 10వ తరగతి వారికి రూ.1100 నుంచి రూ.2500 కు, 3వ తరగతి నుంచి 7 తరగతి వారికి రూ.950 నుంచి రూ.2వేలకు పెంచాలన్నారు. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ కింద అర్హులందరికీ స్టై ఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ రూ.60 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచాలన్నారు. 295 బీసీగురుకుల పాఠశాలలు అన్నీ అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. బీసీల న్యాయమైన డిమాండ్‌లకు స్పందించిన మంత్రి బీసీల బడ్జెటును పెద్దయెత్తున పెంచుతామని హామీనిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి బీసీల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీనిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, భూపేశ్ సాగర్, వేముల రామకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహబూబియా ప్రభుత్వ పాఠశాల సందర్శన

'తొలిమెట్టు' కార్యక్రమం పరిశీలన

ఉపాధ్యాయ బృందానికి అభినందనలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వం తీసుకొచ్చిన తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ, విద్యార్థులు చేపట్టిన ప్రాక్టికల్స్, చదవడం, రాయడం చూసి కేంద్ర అధికారుల బృందం సంతోషించింది. సోమవారం గన్‌ఫౌండ్రీలోని మహబూబియా ప్రభుత్వ ప్రైమరీ స్కూలుకు కేంద్ర అధికారి కార్తీక్ మురళిశరన్, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణతో కలిసి ప్రైమరీ స్కూలను సందర్శించారు. ఈ సందర్భంగా తొలిమెటు కార్యక్రమం ద్వారా విద్యార్థులు చదవడం, భాషను అర్థం చేసుకోవడం, గణితంలో సంఖ్యలు అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం లాంటి వల్ల విద్యార్థులు ఉన్నతంగా ప్రతిభను కనబరచడం ద్వారా కేంద్ర బృందం హెచ్ఎం సుధారాణి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెబుతూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో డీఈవో రోహిణి, ఎస్‌టీఆర్‌టీ వినాయక్, డిప్యూటీ ఐఓఎస్ సత్యవతి, పాఠశాల హెచ్ఎం సుధారాణి, హైస్కూల్ హెచ్ఎం ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తితో ముందుకెళ్లాలి : జి.దేవరాజన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పి నేతాజీ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ అన్నారు. ఇటీవలే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జి.దేవరాజన్‌ను పార్టీ జాతీయ వైస్ చైర్మన్‌ను నూతనంగా ఎన్నికైన పి.వి.కతిరవన్ను ఏ.ఐ.ఎఫ్.బి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాములు యాదవ్ నాయకులు పంజాగుట్టలోని ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం కలసి శాలువా, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరాజన్ మాట్లాడుతూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ పై ఇప్పటికి జనాలపై ప్రభావం ఉందన్నారు. నేతాజీ దేశంలోని వాస్తవికతలకు పాతుకుపోయిన వామ పక్ష భావజాలానికి ప్రతిపాదకుడు అన్నారు. నేతాజీ జీవితం పోరాటం గురించి యువతలో చాలా గౌరవం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న నేతాజీ అభిమానులు గుర్తించే ప్రత్యేక గుర్తింపు మనకు ఉంటుం దన్నారు. యువతను ఏ.ఐ.ఎఫ్.బి వైపు ఆకర్షించే ప్రయ త్నాలు చేస్తూ పార్టీ పటిష్టతతో పాటు తదుపరి తరం నాయకులను తీర్చి దిద్దడం కోసం బలమైన ప్రణాళికలు రూపొందించి చేసి అమలు చేయాలని ఆయన కోరారు. దేశాన్ని విడదీస్తున్న మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడేం దుకు అన్ని వర్గాలనూ ఏకం చేయాలనే నేతాజీ సిద్ధాం తాన్ని దేశమంతటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.బి రంగారెడ్డి జిల్లా నాయకులు ఎం.నరసింహులు, ఎండి.ఖాదర్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రను కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఖైరతాబాద్ నియోజక వర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రతాప్ నగర్, పంజాగుట్ట ప్రాంతాల్లో హాత్ సే హాత్ జోడో యాత్రలో ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

డిప్యూటీ కమిషనర్‌తో కార్పొరేటర్ చర్చ



నవతెలంగాణ-అంబర్‌పేట

జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌తో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లపై గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ చర్చించారు. ఇప్పటివరకు శంకుస్థాపన చేసిన పనులన్నీ పూర్తి చేసిన తర్వాతనే కొత్త ఇనాగ్రేషన్స్ పెట్టాలన్నారు. ఇనాగ్రేషన్స్ తప్ప తప్ప పనులు జరగడం లేదనీ, స్థానిక ప్రజల నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. మొదట పెండింగ్ పనులు జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ ప్రసాద్, కిషోర్, ఇన్‌స్పెక్టర్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ జి.శంకర్ రాజు

సుజాత డిగ్రీ కాలేజీలో అవగాహన



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన ఉండాలని ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ జి.శంకర్‌రాజు అన్నారు. బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని చాపల్ రోడ్డులో గల సుజాత డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమంను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగంతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం సరికాదన్నారు. మైనర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్ రూట్, ట్రిబల్ రైడింగ్, ఫోన్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్ వాటిపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, ముఖ్యంగా ఆడపిల్లకు సమాజంలో జరిగే మంచి, చెడుల పరిణామాలు వారి దృష్టికి తీసుకువచ్చారు. చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, ఏకగ్రత, సమయం వృథా కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎస్సై జ్యోతి, ఎస్.వెంకట ప్రసాద్, కళాశాల డైరెక్టర్ జయప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ మనోహర్ సింగ్, ఎం.చక్రధర్, 150 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తిచేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ ప్రేమనగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అవసరం ఉన్న చోట నూతన సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ప్రేమ్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులు చేపట్టినట్టు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, స్థానిక బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఆమనూరి సతీష్, లింగరావు, రామారావు యాదవ్, మహేష్ ముదిరాజ్, రూబీ, లవంగు నాగరాజు, సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్ అత్యవసర విభాగానికి ఇస్రో ప్రతిష్టాత్మక అవార్డు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి హెల్త్ క్వెస్ట్, పేషెంట్ సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను అభివృద్ధి చేయడంలో సంస్థ అపారమైన సహకారానికి గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన సర్టిఫికేట్ ఆఫ్ అప్రిషియేషన్‌ను ప్రదానం చేసింది. బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రభుత్వం, ఇస్రో, అంతరిక్ష శాఖ, చైర్మెన్ కార్యదర్శి, శ్రీ ఎస్.సోమనాథ్ అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ ఎమర్జెన్సీ మెడిసిన్ హెడ్, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా, ఎమర్జెన్సీ టీమ్ ఆఫ్ అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇమ్రాన్ సుభాన్‌కు ఈ అవార్డును అందించారు. హెల్త్ క్వెస్ట్ (అంతరిక్ష సాంకేతికత ద్వారా ఆరోగ్య నాణ్యతను మెరుగుపరచడం) అనేది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకార ప్రాజెక్ట్. అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏహెచ్‌పిఐ), సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (ఎస్ఇఎంఐ) ఈ జీరో ఎర్రర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రోటోకాల్‌లు, దేశవ్యాప్తంగా ఉన్న హాస్పిటల్స్‌లోని అత్యవసర విభాగాలకు ప్రామాణిక ఆపరేటింగ్ ప్రోసీజర్‌లుగా పని చేస్తాయి. అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ నిపుణుల ఇన్‌పుట్‌లను అందించడానికి, అలాగే రోగి భద్రతా ప్రమాణాల తుది ప్రమాణాలను అమలు చేయడానికి గుర్తింపు పొందింది.

హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులకు 'కంటివెలుగు' కార్యక్రమం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులకు ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి నేతృత్వంలోని బృందం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఎ.రాజేష్ పర్యవేక్షించారు. మొదటి రోజు 160 మంది జర్నలిస్టులు పరీక్షలు చేయించుకున్నారు. కొంతమందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు చెప్పారు. 120 మందికి కండ్ల అద్దాలు పంపిణీ చేశారు. నేడు కూడా కార్యక్రమం కొనసాగుతుందని ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-జూబ్లిహిల్స్

జనవరి నుంచి రేషన్ దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం తన కోటా కింద రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వడ లేదని సీపీఐ(ఎం) నాయకులు ప్రశ్నించారు. మార్చి నుంచి సబ్సిడీ బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ నాయకులు బ్యానర్‌తో నిరసన తెలిపారు. కొత్తగా పెండ్లి చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయడం లేదన్నారు. అసలు సైట్ పనిచేయటం లేదనీ, వెంటనే సైట్ ఓపెన్ చేసి, అర్హులైన కొత్తవారి కి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్పులు, చేర్పులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి శేషగిరిరావు, అశోక్, స్వామి, సికిందర్, బాలయ్య, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటికి టీడీపీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గంలోని నాలుగు డివిజన్లకు 'ఇంటింటి టీడీపీ' ప్రోగ్రాం కిట్లను పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆరీఫ్, జూబ్లీహిల్స్ డివిజన్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింహులు, బంజారాహిల్స్ నాయకులు బాలాజీ గోస్వామి, వేంకటేశ్వర కాలనీ డివిజన్ నాయకులు మాసారం ప్రవీన్, సోమాజిగూడ డివిజన్ నాయకులు గడ్డి శ్రీనివాసులకు అందజేశారు



ర్యాగింగ్ కట్టడికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్

డాక్టర్ ప్రీతి నాయక్‌కు కొవ్వొత్తులతో నివాళి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ర్యాగింగ్ భూతం కట్టడి చేయడంలో కాలేజీల యాజమాన్యాలు పూర్తిగా విఫలమయ్యాయనీ, ప్రభుత్వమే ర్యాగింగ్‌ను అట్టడుగు స్థాయి నుంచి నిర్మూలించడానికి నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డ కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతి నాయక్ మృత్యువుతో పోరాడి కన్ను మూసిందనీ, సమాజం యువ వైద్యురాలిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. సోమవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులు వెలిగించి డాక్టర్ ప్రీతి నాయక్‌కు ఆమ్ ఆద్మీ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల కాలేజీల్లో ర్యాగింగ్ వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ర్యాగింగ్ నిరోధక కమిటీలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా సభ్యునిగా చేర్చాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత కాలేజ్ నుంచి శాశ్వతంగా తొలిగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రీతి లాంటి ఘటనలు రాష్ట్రంలో మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆఫస, నేతలు టి.రాకేష్, గఫ్ఫార్, పరీక్షణ్, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలి అని అధికారులకు గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచించారు. అరుంధతి నగర్ బస్తీవాసులు కలుషిత మంచినీటి సరఫరాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ, మంచినీటి లోప్రెజర్ సమస్య సేవరేజ్ సమస్యతో డ్రయినేజీ ఓవర్ ఫ్లో సమస్య అధికంగా ఉందని కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయగా.. వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తిక్ రెడ్డి, మేనేజర్ కృష్ణ మోహన్ వారి సిబ్బందితో అరుంధతి నగర్ బస్తీలో పర్యటించారు. సమస్యను అధికారులకు ప్రత్యక్షంగా చూపించి స్థానిక బస్తీవాసుల ద్వారా వివరించారు. ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కలుషిత, మంచినీటి సరఫరా సమస్య, లోప్రెజర్ సమస్య, డ్రయినేజీ ఓవర్ ఫ్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్‌కుమార్, ఉమేష్, బస్తీవాసులు పాల్గొన్నారు.

సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ రామ వీధిలో గల సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో జరుగుతున్న నూతన ధ్వజస్తంభ ప్రతిష్టా మహెూత్సవానికి ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ డి.వెల్దండ వెంకటేష్ హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో ఇంద్రానగర్ బస్తీ ఆలయ ధర్మకర్త ఎస్.బాలరాజు, ప్రధాన ఆచార్యులు కిరణ్ శర్మ, ప్రెసిడెంట్ సింహం, డివిజన్ మహిళా మండలి అధ్యక్షులు దీపాదేవి, జ్యోతి, సునీల్, శంకర్, మల్లేష్, రుద్రముని, చంద్రకళ, శాంతి, శారద, చంద్రకళ, రమణ, రాణి, పుంటీ, పద్మారావు, నాని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్సులో రాణించాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ గణేష్‌నగర్ కాలనీలోని నారాయణ స్కూల్‌లో సోమవారం సైన్స్ ఫెయిర్ పోగ్రాం ప్రారంభించారు. హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్, స్కూల్ మేనేజ్మెంట్, కార్పొరేటర్ విద్యార్థుల సైన్స్ ఫెయిర్‌లో చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. స్కూల్లో ఇలాంటి పోగ్రాంలు చేసి విద్యార్థుల ప్రతిభని ప్రోత్సహించాలని స్కూల్ యాజమాన్యాన్ని కోరారు.

'కంటి వెలుగు' కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శన



నవతెలంగాణ-ఓయూ

ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ సందర్శించారు. రోజుకు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారనీ, ఆశా వర్కర్స్ పనితీరు ఎలా ఉందనీ, ఇప్పటి వరకు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంధత్వరహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శన

బ్రాహ్మణ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కార్పొరేటర్ సామల హేమ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం సరిగా అందిస్తున్నారా.. అని అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రతగా ఉండాలనీ, శుభ్రమైన నీరు తాగాలనీ, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శుభ్రంగా చేతులు కడుక్కొని ఆహారం తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలతో జాగ్రత్త ఉండాలనీ, ఒంటరిగా బయటికి వెళ్ళొద్దని పిల్లలకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్సిల్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుమతి, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎర్రగడ్డలోని డాక్టర్ బీఆర్‌కేఆర్ గవర్నమెంట్ ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజీలో సోమవారం ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ శివరంజనీ సంతోష్ ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 300 మంది ఆయుర్వేద స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కాలేజీ ప్రిన్సిపాల్ అనసూయ, వైస్ ప్రిన్సిపాల్ సీ.హెచ్.రమాదేవి, డాక్టర్ ఉమా శ్రీనివాస్ కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.

తుపాకీతో కాల్చుకుని డాక్టర్ ఆత్మహత్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూబ్లీహిల్స్‌లో విషాదం చోటు చేసుకుంది. బజార్ డెక్కన్ ఆస్పత్రిలో వైద్యునిగా పని చేస్తున్న డాక్టర్ మజార్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం రేపింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 12లో నివాసముంటున్న మజార్ అలీ సోమవారం మధ్యాహ్నం తుపాకీతో పాయింట్ బ్లాంక్‌లో కాల్చుకున్నాడు. అప్రమత్తమైన కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మజార్ మృతి చెందారు. మృతుడు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి సమీప బంధువు. విషయం తెలిసుకున్న అసదుద్దీన్, అక్బరుద్దీన్ అపోలో ఆస్పత్రికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే స్వయంగా ఘటనా స్థలానికి చేరుకున్న వెస్టుజోన్ డీసీపీ జోయల్ డేవీస్ పరిస్థితిని పరిశీలించారు. స్థానిక పోలీసులతోపాటు క్లూస్ బృందాలను రంగంలో దించారు. పోలీసులు మజార్ నివాసంలో తనిఖీలను నిర్వహించారు. కేసు నమోద చేసుకున్న పోలీసులు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ తగాదాల కారణంగానే వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కేసును అన్ని కోణాల్లో విచారిస్తున్నామని డీసీపీ తెలిపారు.

మేడ్చల్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాములును సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు కౌడే మహేష్, జాకట దేవ,పెంజర్ల స్వామియాదవ్, రామన్నగారి మణికంఠ గౌడ్, సముద్రం సాయి కుమార్, జంగా హరికృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బత్తుల మధుకర్ యాదవ్,అత్వెల్లి సందీప్ గౌడ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, సాటే నరేందర్ వంజరిలు మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు.

అక్రమ వాటర్ ప్లాంట్ లను తొలగించాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డినగర్‌లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్‌లను తొలగించాలంటూ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున బస్తీ వాసులు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్వచ్ఛందంగా నడిపిస్తున్న వాటర్ ప్లాంట్‌ను మినహాయించి పెద్ద మొత్తంలో నీటిని విక్రయిస్తూ రానున్న తరాలకు జలవనరుల కొరతకు కరణమయ్యే వాటర్ ప్లాంట్‌లను వెంటనే తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రాంరెడ్డి, కనకా రెడ్డి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారకుడైన నిందితుని కఠినంగా శిక్షించాలి

మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి కే కృష్ణా నాయక్

నవతెలంగాణ-కేపీహెచ్‌బి :

డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన హంతకులను కఠినంగా శిక్షించాలని మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి కే.కృష్ణా నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ డాక్టర్ వృత్తి విద్యలో పీజీ చదువుతున్న విద్యార్థినిపై అదే కాలేజీకి చెందిన సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులకు గురిచేసి మృతికి కారకుడయ్యాడన్నారు. వేధింపులకు గురిచేసిన సైట్ పై అనేక మార్లు ప్రీతి యాజమాన్యంతో చెప్పిందని అక్కడ ప్రిన్సిపాల్ గాని, హెచ్ డి ఓ కానీ పట్టించుకోలేదని, వారిని కూడా విధుల నుంచి తప్పించాలన్నారు. ప్రీతి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియ చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో కులం పేరుతో మతాల పేరుతో ఇప్పటికీ దాడులు అణిచివేతలు జరుగుతున్నాయని, అగ్రవర్ణ దురహంకారం ఇప్పటికి గిరిజనుల కు దళితులకు వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మానవ మృగాల ను కఠినంగా శిక్షించాలని సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పునరావృతం కాకూడ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటన అనేక మంది విద్యార్థినీయులను బాధ కలిగించిందని వేధింపులు ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు విద్యార్థులు ధైర్యంగా ఉండి ఒకటిగా ఎదుర్కోనాలని కోరారు. ప్రీతి కుటుంబానికి మేడ్చల్ మల్కాజ్గిరి గిరిజన సంఘం జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్ సింగోటి సిఐటియు కూకట్ పల్లి నాయకులు మహేష్ రెడ్డి,



భాస్కర్, ప్రభాకర్, సాయిరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

- **మెడికో డాక్టర్ ప్రీతి మరణం బాధాకరం :**
- **ఆమె కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలి**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్**



నవతెలంగాణ-మేడ్చల్

కేఎంసీ మెడికో విద్యార్థిని డాక్టర్ ప్రీతి మరణం తీవ్ర బాధాక రమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రీతి మరణం పట్ల ఎస్ఎఫ్ఐ మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా పక్షాన సంతాపని వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నట్టుగా తెలిపారు.ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేసి, ఆమె కుటుంబాని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. అలాగే నర్సంపేట జమున ఇంజినీరింగ్ కళాశాలలో ఫోటో మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసిన ఘటనలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రక్షిత మరణం కూడా అత్యంత దారుణమైన ఘటనని అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు ర్యాగింగ్, వేధింపుల ఘటనలు పెరిగిపోతున్నాయని, ఈ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ చర్యలు మాత్రం శూన్యం అన్నారు. ర్యాగింగ్ నిరోధక కమిటీలు ప్రతి విద్యాసంస్థలో ఉండాలని 1997 ర్యాగింగ్ నిరోధక చట్టం,2009 సుప్రీం కోర్ట్ గైడ్ లైన్స్ తెలియజేస్తున్నాయని తెలిపారు. వాటిని రాష్ట్రంలో అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రీతి ర్యాగింగ్ గురైన కళాశాలలో గతంలో ర్యాగింగ్ చేస్తున్నారంటు ప్రధానికి 20మంది విద్యార్థులు ట్వీట్ చేసిన కళాశాల యాజమాన్యం ర్యాగింగ్ కాదని కొట్టిపారేశారని ఆరోపించారు. మెడికల్ కళాశాలలో పెరుతున్న ర్యాగింగ్ సంస్కృతిని తరిమేందుకు "యూజీసీ,ర్యాగింగ్ మార్గదర్శకాలు" పాటించాలని యాంటి ర్యాగింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

కార్మికుల రిలే నిరాహారదీక్షకు హాజరై సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని కార్మికులకు హామీ

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఇండస్ట్రియల్ లో గల సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులు గత 7 నెలల నుంచి వేతనాలు లేక, మరణించిన, రిటైర్ అయిన, రీజైన్ చేసిన, కార్మికులకు రావాల్సిన బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం కంపెనీ వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద మూడు యూనియన్లకు అధ్యక్షులు, బీఆర్ఎస్‌కేవీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి, హెచ్ ఎం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయూ మల్లికార్జున్ లతో కలిసి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. అసెంబ్లీ వేదికగా కార్మికుల సమస్యలను ప్రస్తావించడం జరిగిందన్నారు.



త్వరలోనే మంత్రి కేటీఆర్‌తో సమావేశమై కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు ఐ ఎస్ రావు , లక్ష్మారెడ్డి ,ఈశ్వర్ రావు, సిద్ది రాములు ,రామచంద్ర రెడ్డి, యూనియన్ల నాయకులు, కార్మిక సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సైన్స్ ఫేర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ శారద విద్యా భవన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన "సైన్స్ ఫేర్"ను సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ మేరకు విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ స్కూల్లో నూతనం గా ఏర్పాటు చేసిన లైబ్రరీ అండ్ సైన్స్ లైబ్రరీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ యూత్ ప్రెసిడెంట్ దూదిమెట్ల సోమేష్ యాదవ్, బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు నాగిళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మధుమోహన్ ,రెహమాన్ ,సాజిద్, అరుణ స్కూల్ కరస్పాండెంట్ ఇందిరా, ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, హెడ్మాస్టర్ మల్లేశ్వరి, శివయ్య , శ్రీనివాస్ గౌడ్ , దయాకర్ , నరసింహులు గౌడ్, వరప్రసాద్, మహేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ కోరుకున్నది సోషలిస్టు రాజ్యం, మతతత్వ రాజ్యం కాదు

సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చంద్రశేఖర్ ఆజాద్ కోరుకున్నది సోషలిస్టు రాజ్యమని మతతత్వరాజ్యం కాదని కుత్బుల్లాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ఈ ఉమా మహేష్ అన్నారు. సోమవారం చంద్రశేఖర్ ఆజాద్ 92 వ వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కె ఏసురత్నం, మండల కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ ఆజాద్ హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లిక్ పార్టీని స్థాపించి సోషలిస్టు రాజ్యంతోనే ప్రజల సమస్యలు తీరుతాయని ఆనాడే పేర్కొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది అమర వీరులు కోరుకున్నది సోషలిస్టు రాజ్యమని, ఆజాద్, అంబేడ్కర్, భగత్‌సింగ్ లాంటి అనేకమంది సోషలిస్టు రాజ్యం కోసమే పోరాడరని వ్యాఖ్యానించారు. కానీ నేడు మతతత్వ రాజ్యం కోసం మాట్లాడే బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి వారు ఆ మహానుభావుల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారి ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి విషయాలను నేడు ప్రజలకు చెప్పి అవగాహన తీసుకురావడం ద్వారా సోషలిస్టు సమాజం నిర్మాణంలో అభ్యుదయవాదులందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్‌రావు ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు ఆకు బత్తిని ప్రవీణ్, మండల కార్యవర్గ సభ్యులు సహదేవ్ రెడ్డి, రాములు,శ్రీనివాస్, సాయిలు, ఇమామ్, చారి, తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలోని శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో సోమవారం జరిగిన గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మనుమడి అన్న ప్రాసన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ , కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, కౌన్సిలర్ శంకర్ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫి, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, రషీద్ బేగ్, అజయ్, అరిగే సురేష్,నగేష్, మల్లేష్ నయీమ్, నర్సింహా, మురళి, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలో సోమవారం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ ఆలయ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పద్మా రావు, కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, నర్సింగం భారత్ కుమార్, బౌరంపేట పాక్స్ డైరెక్టర్ అర్కల జితయ్య, దులపల్లీ పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మెన్ కొమురయ్య యాదవ్ (ఎక్స్ సర్పంచ్), మాజీ ఎక్స్ ఉపసర్పంచ్ అశోక్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శామీర్‌పేట రంగయ్య, శివ యాదవ్, నాయకులు శివనురి మల్లేష్, సగ్గిడి శ్రీనివాస్, సగ్గిడి నర్సింగ్ రావు, మధన్ రావు, ప్రేమ కుమార్, బాలయ్య గౌడ్, అశోక్, శ్రీశైలం యాదవ్, మహేష్, నవీన్, చిన్న, యూత్ మునిసిపల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, అశోక్, కుమార్, క్రిష్ణ, నర్సింహ, మలేష్, శ్రీను, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

భాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ పారిశ్రామిక వాడలో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నాలుగు స్క్రాప్ దుకాణాలు, ప్లాస్టిక్ పరిశ్రమలతో పాటు దుకాణాల పక్కనే నిలిపి ఉన్న లారీ, ఓ కారు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రమాదంలో నష్టపోయిన బాధిత యజమానులను కలసి ఎమ్మార్వో తో చర్చించి నష్టపరిహారం అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు షేక్ అరబ్,మొహమ్మద్ మోయిజ్,మొహమ్మద్ యూసుఫ్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, కందుల రమేష్, మహేందర్ రెడ్డి, ఎం.సుధాకర్ రెడ్డి తోపాటు పరిశ్రమల యాజమాన్యం పాల్గొన్నారు.

శెట్టిబలిజ కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలి

మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి పత్రం అందజేసిన శెట్టిబలిజ కులస్తులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తులను బీసీలుగా గుర్తించే వారిని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుంచి తొలగించడంతో తమ శెట్టిబలిజ కులస్తులకు చాలా ఇబ్బంది అవుతుందని అప్పటి ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, శెట్టిబలిజ కులస్తుల సలహాదారులు, పితాని సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు (వై.ఎఫ్.సి.ఏ)ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి తమ శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితాలో చేర్చే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ జాబితాలో లేని కారణంగా తమ పిల్లలకు విద్య ,ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు రాక తీరని అన్యాయం జరుగుతుందని మంత్రికి వివరించారు. తక్షణమే బీసీ జాబితాలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి గంగుల కమలాకర్ ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బీసీ జాబితాలో చేర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంట నగరాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు (వైఎఫ్ సి ఏ) దంపనబోయిన శ్రీనివాస్, సంఘ ప్రతినిధులు కే.ఎల్.బి.కుమార్, పి.వి.వి.సత్యనారాయణ, పిచ్చెట్టి దేవేంద్ర, మోతినగర్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, బేబిరావు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్



నవతెలంగాణ- మేడ్చల్

మెడికో డాక్టర్ ప్రీతిని వేధించి మతికి కారకులైన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ర్యాగింగ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసిన కేఎంసి పీజీ విద్యార్థిని ప్రీతి గత ఐదు రోజులగా మత్యువుతో పోరాడి మతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ప్రతిష్టాత్మక వైద్య విద్యను కొనసాగిస్తూ సైఫ్ వేధింపులకు తాళలేక ఇలా నిష్క్రమించడం చాలా విషాదకరమన్నరు. కేఎంసి ప్రిన్సిపాల్, హెచ్ ఓడి,స్థానిక పోలీసులు విద్యా సంస్థల్లో ర్యాగింగ్ చేస్తున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి మతికి పూర్తి గా భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రీతి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు తన మొబైల్ ఉపయోగించి కేసులు నీరుగార్చడానికి ప్రయత్నించిన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రీతి ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించాలని చెప్పారు. ర్యాగింగ్ వల్ల ప్రీతి ఆత్మహత్యకు కారణమైతే కొంతమంది రాజకీయ నాయకులు లవ్ జిహాద్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.


కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో అమలు చెయ్యాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులో ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తక్కువగా కేటాయించారని సీపీఎం పార్టీ మండల నాయకురాలు ఎ. విజయ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలపై నరేంద్రమోదీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, ఈ వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. పేద ప్రజలను దోసి కార్పొరేట్ గద్దలను మేపుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న ప్రజలకూలీల ధరలు పెంచాలని, అదేవిధంగా ఆహారం, మందులపై జీఎస్టీని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబిరా, ఫాతిమా, నాజ్, నాగమ్మ, హానిపా ఇంకా బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం సందర్శన



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు నేతి రాజ, సీనియర్ నాయకులు చెక్క సురేష్, రోషన్ మైనార్టీ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that GUNDRA ROSY D/O. G.BALASWAMY, aged about 28 years, Om Social Worker, Resident of H.No. 7-19/1, Shanthinagar, Chandanagar, Serilingampally Mandal, Ranga Reddy District., has approached the Shriram finance Ltd., Chandanagar Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall he sanctioned to GUNDRA ROSY D/O. G.BALASWAMY, and no claim or no objection of any kind thereafter will be entertained.

R. VENKATESHWAR RAO
Advocate
5-3-29, Ramalayam Temple,
Kukatpally, Hyderabad-500072
Cell: 8519935749, 939109356E
Email: Venkateshwarraoadv@gmail.com

IN THE COURT OF THE HON'BLE PRL. JR.CIVIL JUDGE : MEDCHAL - MALKAJGIRI DIST AT:: L.B.NAGAR OS.NO.2339 OF 2022

Between:
Smt.Chitukuri Varalaxmi & Others ....Plaintiffs
AND
All Concerned & another ....Defendants

NOTICE

To,
All Concerned

Subject : Notice in O.S.No.2339/2022 on the file of the Hon'ble Prl.Jr.Civil Judge, Medchal - Malkajgiri Dist, at L.B.Nagar :-

Please take Notice that the above said case filed by the Plaintiffs for declare them as legal heirs of Late Sri Chitukuri Rajasekar S/o. C.Sharkar Rao. Who died on 11-04-2022, over the suit schedule property i.e. open plot no.82, Eastern Par, Sector G,in Sy.No.723, Adm.100 Sq.Yards, or 83.6 mtrs. Situated at Korremula Village & Gramapanchayath. Ghatkesar Mandal, R.R.Dist. now called Medchal - Malkajgiri District. Telangana State, and release of Gold arnament articles from Defendant no.2&3, and this Hon'ble Court pleased to passed order Notice All Concerned by paper public Notice. If anybody have right, interest, or title over the suit schedule property and may apper on 16-03-2023 by directly of through Advocate by 10.30 A.M. or otherwise the matter will be decided your absence.

//BY HON'BLE COURT ORDER//

M/S N.E. MAHENDAR
P. KRISHNAIAH
Advocates, Hyderabad
Counsel for Plaintiffs
Phone : 9848285589, 9848471267

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : R.R.DISTRICT : AT IBRAHIMPATAN O.S.NO.526 OF 2021

Between:
A. Kavitha & another ....Plaintiffs
AND
M/s. Sree Mithra Estates & another ....Defendants

To,
1. M/s. Sree Mithra Estates Private Limited, Rep., by its Managing Director, Sri.N.R.Giridhar Kumar S/o. Janardhan Rao, Aged about 57 Years, Occ: Business, R/o. Plot No.110, Phase - IV, Vanastalipuram, Hyderabad # Office At.16-11-486/C, 1st Floor, Dilsukhnagar, Hyderabad - 500060.
2. Ranganath Vanaparthy, S/o. late Pandurangam Vanaparthy, aged 34 years, Occ: Software Engineer, R/o. 1-8-229/12, Natrajan colony, P.G. Road. Secunderabad - 500 003. ....Defendants

Please take Notice that the Plaintiffs herein have filed a suit for declaration to declare the Regd., Sale deed vide document No.3768/2006, dated 8-3-2006 as null and void and not binding on the plaintiffs and consequential injunction against the Defendants vide O.S.No. 526/2021, on the file of the Hon'ble Prl.Junior Civil Judge, R.R. District, at Ibrahimpatan and You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on 01-03-2023, at 10-30 A.M., Take notice in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.

//BY ORDER OF COURT//

A.SRINIVAS KUMAR
Advocates,
Sagar Road, Opp. Market Yard,
Ibrahimpatnam, R.R.District.
Ph: 9948772999

IN THE COURT OF THE HON`BLE PRL., SENIOR CIVIL JUDGE: IBRAHIMAPTAN: AT IBRAHIMPATAN O.S.No. 71 of 2021 (Old O.S.No. 1998 of 2016)

Between: -
Kamarunnisa Begum & another ...Petitioners/Petitioners/Plaintiffs
And
Mohd Raheem & others ...Respondents/Respondents/Defendants

To:
3. Mahaboob Bee W/o Late Mohd. Osman Aged 55 years Occ. Agril., R/o Madipally village, Yacharam Mandal, Ranga Reddy District.
4. Mohd. Rafiq S/o Late Mohd. Osman Aged 40 years Occ. Agri., R/o Madipally village, Yacharam Mandal, Ranga Reddy District.
5. Mohd Khader S/o Late Mohd. Osman Aged 35 years Occ. Agri., R/o Madipally village, Yacharam Mandal, Ranga Reddy District.
14.Mohd Ghousia Begum W/o Late Mohd Raheem Aged 69 years, Occ. House-wife R/o.H.No.1-391/G/G/67, Singareni huts, Saidabad, Hyderabad- 500059.
15.Nusrat Jahan W/o Muniruddin D/o Late Mohd RaheemAged 47 yearsOcc. House-wife R/o.H.No 17-1-182/S/51/1 Banu nagar, Madhannapet, Saidabad, Hyderabad- 500059.
16.Mohammad Sahajan Begum W/o Masood D/o Late Mohd RaheemAged 39 Years Occ.House-wife R/o.H.No 17-1-391/G/G/12, Singareni Colony, Hyderabad- 500069.
17.Mohammed NoorJahan Begum W/o Md Shoukath Ali D/o Late MohdRaheem, Aged 39 years Occ. House-wife R/o.H.No 17-1-391/G/G/7, Singareni Colony, Hyderabad-500069.
18.Mohammad Gaffar S/o Late Mohd Raheem Aged 36 years Occ. House-wife R/o. 17-1-391/G/G/68, Singareni Colony, Saidabad, Hyderabad-500059
19.Mohammed Nazim S/o. Late Mohd Raheem Aged 38 years Occ. Agril., R/o.H.No.1-391/G/G/67,Singareni Huts, Saidabad, Hyderabad-500059.
20.Mohammed Khadheer S/o LateMohd Raheem Aged 34 Years Occ. Agril. R/o. H.No 1-391/G/G/67, Singareni Colony, Hyderabad -500059. 21.Mohammed Azeem S/oLate Mohd. Raheem Aged 40 Years Occ.Agril, R/o.H.No.17-1-391/G/G/12, Singareni Colony, Saidabad, Hyderabad-500059.
..Respondent/Defendant No.3 to5,14to21

Please take notice that the Petitioners/Plaintiffs herein have filed IA's under order 22 rule 9, order 22 rule 4 of CPC and section 5 of Limitation Act inthe above mentioned suit vide I.A.No.211 of 2021, I.A.No.212 of 2021, I.A.No.210 of 2021, in O.S.No.71 of 2021, for restoration of the said suit against you the Respondent/Defendant No.3 to 5, 14 to 21 as cited above and the saidcaseareposted to 14.03.2023 at 10-30 A,M for your appearance either in personorthrough your Advocate to file your counter in the matter if any failing whichthematter will be decided as per the record available with the court.

// By order of the Hon`ble court //

Guru Prasad
Advocate
H.No. 7-749 Ibrahimpatan
Ibrahimpatan Mandal, R.R.District.
Cell: 9399909785
Email: guruprasadpullabhatla@gmail.com



ప్రాక్టీస్ సెషన్లో ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్, కెప్టెన్ స్మిత్

ఆ ఇద్దరు మెరిస్తేనే..!

• ఇండోర్ టెస్టులో ఆసీస్‌కు ఆశలు

నవతెలంగాణ-ఇండోర్

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 0-2తో ఇప్పటికే వెనుకంజలో నిలిచింది. తొలి రెండు టెస్టుల్లో పరాజయాలతో సిరీస్‌ను గెల్చుకునే అవకాశం కోల్పోయింది. ఇక మిగిలింది సిరీస్‌లో వైట్‌వాష్ ప్రమాదం నుంచి తప్పించుకుని, నేరుగా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ప్రవేశించటం. స్పిన్ స్వర్గధామ పిచ్‌లపై కంగారూ బ్యాటర్లు మూడు రోజుల్లోనే చేతులెత్తేస్తున్నారు. నాగ్‌పూర్, న్యూఢిల్లీలో నాణ్యమైన స్పిన్ ఆడటంలో ఆసీస్ బ్యాటర్లు తేలిపోయారు. తాజాగా ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో సైతం స్పిన్ పిచ్ సిద్ధమవుతోంది. పిచ్‌కు ఇరు వైపుల క్రీజు దగ్గర పచ్చికను పూర్తిగా తొలగించిన క్యూరేటర్.. పిచ్ మధ్యలో మాత్రం పచ్చికను అలాగే ఉంచాడు. బహుశా, నేడు సాయంత్రం పిచ్ మధ్యలో ఉంచిన పచ్చికను సైతం తొలగించే అవకాశం ఉంది.

స్మిత్, లబుషేన్‌పైనే ఆశలు : ఆస్ట్రేలియా క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా స్టీవ్ స్మిత్ కితాబు అందుకున్నాడు. రానున్న కాలంలో ఎలైట్ బ్యాటర్ల క్లబ్‌లో మార్నస్ లబుషేన్‌కు సైతం చోటు ఖాయం. ఐదు రోజుల ఆటలో స్మిత్, లబుషేన్ బ్యాటింగ్ ఆస్ట్రేలియాకు అత్యంత కీలకం. నాగ్‌పూర్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 49 పరుగులే లబుషేన్‌కు రెండు టెస్టుల్లో అత్యధికం కాగా..స్మిత్ తొలి టెస్టులో 37, 25 నాటౌట్ ఇన్నింగ్స్‌లే సిరీస్‌లో అత్యుత్తమం. న్యూఢిల్లీలో 0, 9 పరుగులే నిష్క్రమించగా.. లబుషేన్ 18, 35 పరుగులు చేశాడు. రెండు టెస్టుల్లో ఏడుసార్లు ఈ ఇద్దరు బ్యాటర్లు వికెట్ కోల్పోయారు. ప్రతిసారీ అసహనంతోనే క్రీజు విడిచి వెళ్లారు. ట్రావిశ్ హెడ్, ఉస్మాన్ ఖవాజకు తోడు హ్యాండ్స్‌కాంబ్‌లు బ్యాట్‌తో ఆకట్టుకున్నారు. స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్ సైతం పరుగులు సాధిస్తే కనీసం ఇండోర్‌లైనా భారత్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. పాట్ కమిన్స్ గైర్హాజరీలో కెప్టెన్సీ చేపట్టనున్న స్టీవ్ స్మిత్ నాయకత్వ ఉత్సాహంలో సరికొత్తగా రాణిస్తాడేమో చూడాలి. ఇక స్పిన్ పిచ్‌లపై ముగ్గురు స్పిన్నర్లతో ఆడటం ఆస్ట్రేలియాకు కలిసి రాలేదు. దీంతో ఇండోర్‌లో ఇద్దరు స్పిన్నర్లతోనే బరిలోకి దిగనుంది. గాయం నుంచి కోలుకున్న మిచెల్ స్టార్క్ తుది జట్టులో నిలువనున్నాడు. హోల్కర్ పిచ్‌పై రివర్స్ స్వింగ్‌తో టీమ్ ఇండియాను దెబ్బకొట్టేందుకు నెట్స్‌లో స్టార్క్ చెమటోడ్చాడు. స్పిన్నర్లు లయాన్, టాడ్ మర్ఫీలకు తోడు మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్ (ఫిట్‌నెస్ సాధిస్తే) అంచనాలను అందుకుంటే ఇండోర్‌లో ఆస్ట్రేలియా కథ మారవచ్చని కంగారూ శిబిరం బలంగా విశ్వసిస్తోంది.

తైక్వాండో జాతీయ చాంప్ హర్యానా



హైదరాబాద్ : 5వ జాతీయ క్యాడెట్ తైక్వాండో చాంపియన్‌షిప్స్ ఓవరాల్ చాంపియన్‌గా హర్యానా నిలిచింది. 105 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి టైటిల్ సొంతం చేసుకుంది. 98 పాయింట్లతో అస్సాం రెండో స్థానంలో నిలిచింది. మెన్స్ విభాగంలో హర్యానా, అస్సాం, మహారాష్ట్ర తొలి మూడు స్థానాల్లో నిలువగా.. మహిళల విభాగంలో ఉత్తరాఖాండ్, అస్సాం, గుజరాత్‌లు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాయి. ఎన్ఐటి కాలికట్ చైర్‌పర్సన్ జీ. యోగానంద్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో భారత, తెలంగాణ తైక్వాండో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

తుది జట్టు ఎంపిక ఎప్పుడైనా తలనొప్పి వ్యవహారమే. ఇద్దరు ఆటగాళ్లు సూపర్ ఫామ్‌లో ఉన్నప్పుడు తుది జట్టులోకి ఒకరినే తీసుకోవాల్సిన సమయంలో జట్టు మేనేజ్‌మెంట్‌కు, అభిమానులకు అది తీయని తలనొప్పి. అదే ఓ ఆటగాడు చెత్తగా ఆడుతుండగా, మరో ఆటగాడు మంచి ఫామ్‌లో ఉన్నప్పుడూ తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారితే.. అది అటు జట్టు మేనేజ్‌మెంట్‌కు, ఇటు అభిమానులకు ఇరకాటమే. కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ విషయంలో ప్రస్తుతం భారత క్రికెట్ ఈ తలనొప్పిని అనుభవిస్తోంది!.

ఓపెనింగ్ డైలామా!

• రాహుల్, గిల్‌లలో ఎవరు?
• భారత్‌కు తుది జట్టు ఎంపిక తలనొప్పి

నవతెలంగాణ క్రీడావిభాగం

రాహుల్‌కు ఇంకెన్ని అవకాశాలు?!

కెఎల్ రాహుల్ అంశంలో భారత క్రికెట్ రెండుగా చీలింది!. 47 టెస్టుల అనంతరం 33.44 సగటు కలిగిన బ్యాటర్‌ను జట్టులో కొనసాగించటంపై వెంకటేశ్ ప్రసాద్ తీవ్రంగా తప్పుబట్టాడు. ప్రతిభావంతుడైన రాహుల్‌కు అవకాశం ఇవ్వటం సబబేనని ఆకాశ్ చోప్రా వాదించాడు. సోషల్ మీడియా వేదికగా మాజీ క్రికెటర్లు రాహుల్‌కు జట్టులో స్థానంపై వాగ్వివాదానికి దిగారు. అభిమానులు సైతం రెండు వర్గాలుగా చీలి ఎవరి వాదనను వారు సమర్థించుకున్నారు. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రెండు టెస్టుల్లో రాహుల్ చెత్తగా ఆడాడు. ఫలితంగా చివరి రెండు టెస్టులకు వైస్ కెప్టెన్సీ కోల్పోయాడు. విదేశీ గడ్డపై, స్వదేశీ గడ్డపై అత్యంత పేలవ ప్రదర్శన చేస్తున్న రాహుల్‌కు సెలక్టర్లు నిలకడగా అవకాశాలు కల్పించటం ఏంటనే విమర్శలు వినిపిస్తున్నాయి. భారత క్రికెట్‌లో ప్రతిభావంతులకు కొదవ లేదు. సర్ఫరాజ్ ఖాన్, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షాలు దేశవాళీలో పరుగుల వరద పారించి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్ బెంచ్‌పై కూర్చున్నాడు. ప్రతిభ పేరుతో ఇంకెన్ని అవకాశాలు ఇస్తారు? ఇంకెన్ని మ్యాచుల్లో రాహుల్ వైఫల్యాన్ని సమర్థిస్తారు? అనే వాదన బలంగా వినిపిస్తోంది.

శుభ్‌మన్‌కు చోటివ్వరా?

కెఎల్ రాహుల్ వైఫల్యం కంటే శుభ్‌మన్ గిల్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవటం భారత్‌కు చేటు చేస్తుందని విశ్లేషకుల అభిప్రాయం. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు రోజుల ఆటలో అరంగ్రేటం చేసిన గిల్.. 13 మ్యాచుల్లో 25 ఇన్నింగ్స్‌ల్లో 32 సగటుతో 736 పరుగులు



చేశాడు. ఇందులో ఓ సెంచరీ, నాలుగు అర్థ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల వైట్‌బాల్ ఫార్మాట్‌లో శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. వన్డేలు, టీ20ల్లో శతకాల మోత మోగించాడు. భీకర ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌ను కాదని.. రాహుల్‌ను తుది జట్టులోకి తీసుకోవటం అభిమానులకు ఏమాత్రం గిట్టలేదు. ఆస్ట్రేలియాతో చివరి రెండు టెస్టులకు అయినా శుభ్‌మన్ గిల్‌ను తుది జట్టులోకి ఎంచుకోవాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. మూడు ఫార్మాట్లలో దుమ్మురేపుతున్న శుభ్‌మన్ గిల్ భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లి వారసుడిగా ప్రశంసలు అందుకుంటున్నాడు.


రాహుల్, గిల్ సాధనను పర్యవేక్షిస్తున్న రోహిత్, ద్రవిడ్

పక్కపక్కనే జోరుగా ప్రాక్టీస్

భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టు మార్చి 1 నుంచి ఇండోర్‌లో ఆరంభం కానుంది. టెస్టు సమరానికి రెండు రోజుల ముందు నుంచే ఇరు జట్లు హోల్కర్ స్టేడియంలో ప్రాక్టీస్‌లో నిమగ్నం అయ్యాయి. సోమవారం నాడు భారత క్రికెటర్ల ప్రాక్టీస్ సెషన్ ఆసక్తికరంగా సాగింది. తుది జట్టు ఎంపికలో మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారిన కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ నెట్స్‌లో పక్క పక్కనే సాధన చేయటం విశేషం. త్రో డైన్ స్పెషలిస్ట్ శుభ్‌మన్ గిల్‌కు మిచెల్ స్టార్క్‌ను ఎదుర్కొనేలా బంతులు సంధించాడు. పక్కనే కెఎల్ రాహుల్ సైతం అంతే ఏకాగ్రతతో ప్రాక్టీస్ చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు సైతం ఒకే సమయంలో నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ అధిక సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. రాహుల్, గిల్ నెట్స్‌లో బ్యాటింగ్ సాధన చేస్తుండగా కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లు దగ్గరుండి పర్యవేక్షించటం గమనార్హం.


నెట్స్‌లో పక్క పక్కనే రాహుల్, గిల్ బ్యాటింగ్ ప్రాక్టీస్

తుది జట్టు సమీకరణాలు, ప్రశ్నలకు ప్రాక్టీస్ సెషన్లో సమాధానం లభిస్తుందని అంటారు. కానీ భారత క్రికెట్ జట్టు తుది జట్టు ఎంపికపై ప్రాక్టీస్ సెషన్లో చాలా అరుదుగానే సంకేతాలు అందించింది. గిల్ ఎక్కువసేపు సాధన చేసినా, రాహుల్ బ్యాటింగ్‌తో పాటు స్లిప్స్‌లో క్యాచింగ్ ప్రాక్టీస్ చేసినా.. జట్టు మేనేజ్‌మెంట్ ఎవరి వైపు మొగ్గు చూపిందనే విషయం చెప్పటం కష్టమే. ప్రతిభ పేరుతో వైఫల్య ఆటగాడిని ఎక్కువ కాలం తుది జట్టులో ఉంచలేరు, ప్రతిభ కలిగిన క్రికెటర్‌ను ఎక్కువకాలం బెంచ్‌కు పరిమితం చేయలేరు. మరి, ఇండోర్ టెస్టుకు టీమ్ ఇండియా తుది జట్టు ఫార్ములా ఎలా ఉంటుందో చూడాలి.



గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ బెత్ మూనీ



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియా ఓపెనర్, స్టార్ క్రికెటర్ బెత్ మూనీ మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అజేయ 74 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియాకు రికార్డు ఆరో టైటిల్ అందించిన బెత్ మూనీ.. తొలిసారి ఓ విదేశీ టీ20 లీగ్‌లో కెప్టెన్సీ వహించనుంది. భారత ఆల్‌రౌండర్ స్నేహ్ రానా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రేచల్ హేన్స్ గుజరాత్ జెయింట్స్ హెడ్ కోచ్‌గా నియమితులైన సంగతి తెలిసిందే. 'చారిత్రక మహిళల ప్రీమియర్ లీగ్ తొలి సీజన్‌లో ఆదాని గ్రూపు గుజరాత్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం లభించటం గొప్పగా ఉంది. స్నేహ్ రానా, రేచల్, మిథాలీ రాజ్‌తో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అని బెత్ మూనీ తెలిపింది. మహిళల బిగ్‌బాష్ లీగ్, ది హండ్రెడ్‌లో బెత్ మూనీ మంచి రికార్డు నమోదు చేసింది. రూ.2 కోట్లకు బెత్ మూనీని గుజరాత్ జెయింట్స్ సొంతం చేసుకుంది.

రసవత్తరంగా ఇంగ్లాండ్, కివీస్ రెండో టెస్టు



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్, ఇంగ్లాండ్ రెండో టెస్టు రసవత్తర ముగింపునకు చేరుకుంది. బజ్‌బాల్ ధనాధన్‌తో న్యూజిలాండ్‌ను ఫాలోఆన్ ఆడించిన ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్‌లో సవాల్‌తో కూడిన లక్ష్యాన్ని ఛేదించేందుకు రంగంలోకి దిగింది. 258 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ 48/1తో కొనసాగుతోంది. బెన్ డకెట్ (23 నాటౌట్), ఒలీ రాబిన్సన్ (1 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. జాక్ క్రాప్లీ (24) వికెట్ కోల్పోయాడు. నేడు చివరి రోజు ఆటలో ఇంగ్లాండ్‌కు 210 పరుగులు అవసరం కాగా, న్యూజిలాండ్ మరో 9 వికెట్ల పడగొట్టేందుకు చూస్తుంది. ధనాధన్ క్రికెట్‌తో టెస్టుల్లో కొత్త ఒరవడి సృష్టించిన ఇంగ్లాండ్.. నేడు కీలక సవాల్‌కు సిద్ధమవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 435/8 పరుగులకు డిక్లరేషన్ ఇవ్వగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 209 పరుగులకు కుప్పకూలింది. ఫాలోఆన్‌లో న్యూజిలాండ్ గొప్పగా పుంజుకుంది. కేన్ విలియమ్సన్ (132), టామ్ లేథమ్ (83), టామ్ బ్లండెల్ (90), కాన్వే (61), డార్లీ మిచెల్ (54) రాణించటంతో 483 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

టీ20 ప్రపంచకప్ జట్టులో రిచా ఘోష్



దుబాయ్ : ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ విలువైన జట్టులో భారత్ నుంచి వికెట్‌కీపర్ బ్యాటర్ రిచా ఘోష్‌కు మాత్రమే చోటు లభించింది. ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో సత్తా చాటిన రిచా ఘోష్.. ఉమెన్స్ టీ20 ప్రపంచకప్‌లోనూ రాణించింది. టోర్నీలో 130.76 స్ట్రయిక్‌రేట్‌తో 136 పరుగులు నమోదు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్.. పాకిస్థాన్‌పై 31 నాటౌట్, వెస్టిండీస్‌పై 44 నాటౌట్, ఇంగ్లాండ్‌పై 47 నాటౌట్ ఇన్నింగ్స్‌లు ఆడింది. టీ20 ప్రపంచకప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు రేసులో సైతం నిలిచిన రిచా ఘోష్..ప్రపంచకప్ విలువైన జట్టులో స్థానం దక్కించుకుంది. ఇంగ్లాండ్ కెప్టెన్ నటాలీ సీవర్ సారథిగా ఎంపికైంది.

ఐసీసీ టీ20 ప్రపంచకప్ జట్టు : టాజ్మిన్ బ్రిట్స్ (దక్షిణాఫ్రికా), అలీసా హేలే (ఆసీస్), లారా (దక్షిణాఫ్రికా), నటాలీ సీవర్ బ్రంట్ (ఇంగ్లాండ్, కెప్టెన్), ఆష్లె గార్డ్‌నర్ (ఆసీస్), రిచా ఘోష్ (భారత్), సోఫీ ఎకెల్‌స్టోన్ (ఇంగ్లాండ్), కరిష్మ (వెస్టిండీస్), షబ్నిం (దక్షిణాఫ్రికా), డార్సీ బ్రౌన్ (ఆసీస్), మేగన్ స్కాట్ (ఆసీస్), ఒర్లా (ఐర్లాండ్).


ఇళయరాజా

నవచిత్రం

మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు

ఘనంగా ఇళయరాజా లైవ్ కాన్సర్ట్

సినీ సంగీత ప్రపంచంలో స్వరమాంత్రికుడు ఇళయరాజాది ఓ ప్రత్యేక స్థానమని వేరే చెప్పక్కర్లేదు. మాస్ట్రో ఇళయరాజా అరుదైన పాటల వేడుకకి హైదరాబాద్ మరోసారి వేదిక కావడం విశేషం. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఇళయరాజా లైవ్ షో సంగీత ప్రియులను, ఆయన అభిమానులను విశేషంగా అలరించింది.

అగ్రకథానాయకుడు చిరంజీవి వాయిస్ ఓవర్ ఈ లైవ్ షోకి మరింత వన్నె తీసుకొచ్చింది. 'జననీ జననీ..' పాటతో మొదలైన ఈ మ్యూజికల్ ట్రీట్ ఆద్యంతం ఆకట్టుకుంది. కార్తిక్ పాడిన 'ఓం శివోహం' పాట ప్రేక్షకుల్లో గొప్ప ఉత్సాహాన్ని తెచ్చింది. 'ఎన్నో రాత్రులోస్తాయిగానీ, మాటే మంత్రము, కలయా నిజమా' పాటలను ఇళయరాజా స్వయంగా ఆలపించి అలరించారు.

ఈ లైవ్ షోలో దాదాపు 35 పాటలు ఆలపించగా రీటేకులు, అపశ్రుతులు దొర్లకుండా లైవ్ షోని కండక్ట్ చేయడంలో ఇళయరాజా మరోసారి తన మార్క్ చూపించారు. మనో, ఎస్పీ చరణ్ .. బాలు లేని లోటుని తీర్చడానికి తమ శక్తి మేరకు ప్రయత్నించగా కార్తిక్, శరత్ తమదైన గాత్రంతో ఆకట్టుకున్నారు. చివర్లో 'సింగారాల పైరుల్లోన' పాట స్టేడియంని సందడిగా మార్చేసింది. ఫిమేల్ సింగర్స్ విభావరి, శ్వేత, సునీత, శిరీష, అనిత తమ గాన మాధుర్యంతో అలరించారు. ఇళయరాజా స్వరపరిచిన పాటలు ఏళ్ళు గడుస్తున్నా అందులో ఉన్న ఫ్రెష్ నెస్ కొంచెం కూడా తగ్గకపోగా, ఎన్ని సార్లు విన్నా అదే ఎమోషన్ కనెక్ట్ అవుతుంది అందుకేనేమో ఆయన్ని మ్యూజికల్ గాడ్ అంటారు.

ఒక పాట తయారీ వెనుక ఎలాంటి శ్రమ ఉంటుంది?, ఎంత సృజన అవసరమో 'ఓ ప్రియ ప్రియ..' పాటలో వచ్చే ఒక ఇంట్రడక్షన్‌తో ప్రేక్షకులకు వివరించారు రాజా. ఎన్ని లేయర్లలో వర్క్ జరుగుతుందో చెప్పి.. ఇలా సంగీతాన్ని ప్రేక్షకులకు చెప్పే మ్యూజిక్ డైరెక్టర్ ఎవరైనా ఉన్నారా ? అని ప్రశ్నించి.. 'ఎవరు లేరు..నేను మాత్రమే ఇలా చెప్తాను' అని ఇచ్చిన సమాధానంతో మైదానంలో చప్పట్లు మారుమ్రోగాయి. ఈ లైవ్ షోలో కళాతపస్వి కె. విశ్వనాథ్‌కి అంజలి ఘటించారు ఇళయరాజా. 'సాగరసంగమం, స్వాతి ముత్యం'లోని పాటలతో కె.విశ్వనాథ్‌కి ఘన నివాళి అర్పించారు.

బెస్ట్ రీల్‌కి రూ.లక్ష బహుమతి

యోగ లక్ష్మీ ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై అనిల్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'సూర్యా పేట్ జంక్షన్'. ఈ చిత్రానికి రాజేష్ దర్శకుడు. ఈశ్వర్ హీరోగా, నైనా సర్వార్ హీరోయిన్‌గా, పూజ (ఆర్.ఎక్స్ 100 ఫేమ్), అభిమన్యు సింగ్ విలన్‌గా నటిస్తున్న చిత్రమిది. ఈ చిత్రంలోని ఐటమ్ సాంగ్ సిసిసి క్రికెట్ కప్ విన్నర్స్ చేతుల మీదుగా విడుదలైంది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, 'మా సినిమాలోని 'మ్యాచింగ్ మ్యాచింగ్..' సాంగ్ విడుదల చేసే అవకాశం ఇచ్చిన సీసీసీ అధ్యక్షులు షకీల్‌కి, టాలీవుడ్, బాలీవుడ్ టీమ్‌కి నా కతజ్ఞతలు. ఈ చిత్ర ఆడియో టిప్స్ తెలుగు ద్వారా మార్కెట్లోకి విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా 'మ్యాచింగ్ మ్యాచింగ్' సాంగ్ ఓన్ కంపోజ్‌లో రీల్ చేసి మా యోగ లక్ష్మీ ఆర్ట్స్ క్రియేషన్స్ సోషల్ మీడియా అకౌంట్‌కి ట్యాగ్ చేయాలి. దానికంటే ముందు మా టీజర్‌ని వాళ్ళ సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేసి, రిజిష్టర్ అవ్వాలి. అలా చేసి, టాప్ రీచ్ వచ్చిన వీడియోకి ఒక లక్ష రూపాయల ప్రైజ్ మని, ఫస్ట్ బెస్ట్ రీల్ చేసిన 10 వీడియోస్‌కి ఒక్కొక్కరికి 10వేలు, సెకెండ్ బెస్ట్ 10 రీల్స్‌కి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల బహూమతి ఇస్తాం. ఈ కాంటెస్ట్ రీల్స్‌ని 10రోజుల లోపు పంపించాలి' అని చెప్పారు.


పూజ, ఈశ్వర్, నైనా సర్వార్


నరేష్ అగస్త్య, శ్వేత అవస్తి

మెప్పించే దిల్‌వాలా

వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో నరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్ వర్క్స్ బ్యానర్ పై నబిషేక్, తూము నర్సింహా పటేల్ నిర్మిస్తున్న చిత్రం 'దిల్ వాలా'. క్రైమ్ కామెడీ జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం వైజాగ్‌లో ఏకధాటిగా 20 రోజుల పాటు చేసిన చిత్రీకరణతో టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. వైజాగ్ షెడ్యూల్‌లో నరేష్ అగస్త్య, రాజేంద్రప్రసాద్, హీరోయిన్ శ్వేత అవస్తి, సెకండ్ హీరోయిన్ ప్రగ్యా నైనా, అలీ రెజా పై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటని చిత్రీకరించారు. దీంతో 95 శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో రెండు పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. ఈ రెండు పాటలను బ్యాంకాక్‌లో చిత్రీకరించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మార్చిలో పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేసుకొని, ఏప్రిల్‌లో సినిమాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు వీరభద్రమ్ చౌదరి మాట్లాడుతూ,'నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రం కోసం ఖర్చు చేశారు. వైజాగ్‌లో రుషికొండ, తొట్లకొండ బీచ్, యారాడ బీచ్ , అరకు లాంటి అందమైన లోకేషన్స్‌లో చిత్రీకరించాం' అని అన్నారు.

ధర్నాచౌక్‌కు నేడు పాదయాత్ర

కదిలి రానున్న సపాయి దండు

- సుందరయ్య పార్కు నుంచి ఇందిరాపార్కు వరకు ప్రదర్శన, బహిరంగసభ
- మల్టీపర్పస్ రద్దు, కనీస వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం ఉద్యమబాట
- లేబర్‌కోడ్‌ల రద్దు కోసం కేంద్రంపైనా పోరు
- పంచాయతీ కార్మికులందరూ కదలిరావాలి : పాలడుగు భాస్కర్


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బృందం నేడు(మంగళవారం) హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి చేరుకోనున్నది. అక్కడ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పాదయాత్ర బృంద సభ్యులు, పంచాయతీ కార్మికులు ప్రదర్శనగా ఇందిరాపార్కుకు చేరుకోనున్నారు. అక్కడ బహిరంగ సభ జరుగనున్నది. మల్టీపర్పస్ విధానం రద్దు, కనీస వేతనాల పెంపు, పంచాయతీ కార్మికుల పర్మినెంట్, పెండింగ్ వేతనాల బకాయిల చెల్లింపు కోసం, లేబర్‌కోడ్‌ల రద్దు డిమాండ్లే ప్రధాన ధ్యేయంగా పాదయాత్ర కొనసాగిన విషయం విదితమే. వాటితోపాటు పచ్చని పల్లెల్లో మతోన్మాద శక్తులకు అవకాశమివ్వొద్దని చైతన్యపరుస్తూ ముందుకు సాగింది. ఈ పాదయాత్ర బృందానికి తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్ నేతృత్వం వహించగా..ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పాండు, సీహెచ్. వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.గణపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వినోద్, మహేశ్ బృంద సభ్యులుగా ఉన్నారు. పాదయాత్రను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సొంత నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో ఈ నెల 12న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు ప్రారంభించారు. 17 రోజుల పాటు 10 నియోజకవర్గాల పరిధిలోని 110 గ్రామపంచాయతీల మీదుగా మంగళవారం పట్నం చేరుకోనున్నది. క్షేత్రస్థాయిలో ప్రధానంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వారి సమస్యలను బృందసభ్యులు అడిగి తెలుసుకున్నారు. ప్రతిగ్రామంలోనూ తమ దృష్టికి వచ్చిన కీలకాంశాలను నోట్ చేసుకున్నారు. కార్మికుల ఇండ్లకు వెళ్లి వారి దుర్భర జీవితాలను కండ్లార చూసి జ్వలించిపోయారు.

సాదాసీదాగానే..కార్మికుల కోసమే

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికారం కోసమే అన్నట్టుగా మూడు పార్టీల నాయకుల పాదయాత్రలు, సభలు జరుగుతున్న సమయంలో... అధికార దాహం కోసం కాకుండా అట్టడుగు సామాజిక తరగతులకు చెందిన పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలంటూ ఈ పాదయాత్ర ముందుకు సాగటం గమనార్హం. 'పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి...వారినీ మనుషులుగా గుర్తించండి...ఇంకా ఈ వెట్టిచాకిరేంటి..మీరు ఐదారు వేల రూపాయలిస్తూ గొప్పలు చెబుతున్నరుగా..మీకు దానికి రెండు రెట్ల జీతం ఇస్తం చేస్తరా?' అంటూ ప్రశ్నిస్తూ సాగిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ పాదయాత్ర ప్రతి ఊరిలోనూ ప్రజలను ఆలోచింపజేసింది. పాదయాత్ర అంటే ముందు ఓ యాభై కార్లు... వెనకాల ఓ యాభై కార్లు..నానా హడావిడి, విశ్రాంతి తీసుకునే దగ్గర పెద్దపెద్ద వంటశాలలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశాంత్రిగదులు, మెత్తటి పరుపులు...ఇలా కనిపించే హంగామాలేవీ లేకుండా సాదాసీదాగా సాగిన పాదయాత్ర తీరు ప్రజల మనుసులను మెప్పించింది. తమకు తోచినంత సహాయం చేసేలా ప్రోత్సహించింది. పైసా ఆశించకుండా కార్మికుల కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా మేమున్నామంటూ రూపాయి దగ్గర నుంచి వెయ్యి, రెండు వేల రూపాయల వరకు తమకు తోచిన సహాయాన్ని అందించి ప్రజలు తమ ఉదారతను చాటారు.

పంచాయతీ కార్మికులు ఈ సమాజంలో భాగమా? కాదా?



క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్మికుల బతుకులు చూస్తుంటే అసలు మనం ఏ సమాజంలో ఉన్నాం అనే అనుమానం కలిగింది. వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నరు. 110 పంచాయతీల్లో పర్యటిస్తే 109 గ్రామాల్లో మూడు నుంచి ఏడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంత దుర్మార్గం. పంచాయతీల్లో 50 వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు.

రాష్ట్ర సర్కారు జీతాలిస్తున్నది 36,500 మందికి మాత్రమే. దీంతో కార్మికులు వచ్చిన జీతాన్ని పంచుకుని పనిచేస్తున్నారు. ఊరంతా ఆయురారోగ్యాలతో ఉండాలని రేయింబవళ్లు రెక్కలుముక్కలు చేసుకుని పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు సర్కారు ఇచ్చే గౌరవం ఇదేనా? అవార్డులు సర్కారుకు..రోగాలు కార్మికులకా? ఇదేనా పద్ధతి? రోగమొస్తే చూపించుకునేందుకు వాళ్ల చేతుల్లో డబ్బుల్లేక చచ్చిపోతున్నారు. వారికి కనీసం ఈఎస్ఐ, పీఎఫ్, ఇతర రక్షణ సౌకర్యాలు కల్పిస్తే సర్కారు సొమ్మేం పోతున్నది. లక్షలకు లక్షల జీతం తీసుకునేటోళ్లకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న పాలకులకు.. మోరీలు తీసేటోళ్లు, రోడ్లు ఊడ్చేటోళ్లు, నీళ్లు పెట్టేటోళ్లు, లైట్లు వేసేటోళ్లకు ఇచ్చేందుకు చేతులు ఎందుకు రావడం లేదు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం. కేటగిరీల వారీగా వేతనాలివ్వాలి. అందులో కనీస వేతనం రూ.26 వేలు ఉండాలి. వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ ఉండాలి. పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేసేలా రాష్ట్ర సర్కారు ఒత్తిడి తేవాలి. పంచాయతీ కార్మికుల హక్కుల కోసం మేం తలపెట్టిన ఈ పాదయాత్ర ఆరంభం మాత్రమే. మునుముందు పోరాటాన్ని ఉధృతం చేస్తాం. పంచాయతీ కార్మికుల్లారా ఇందిరాపార్కు బహిరంగ సభకు పెద్దఎత్తున కదలిరండి.

పాలడుగు భాస్కర్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ తడాఖా చూపిస్తాం....!

- పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-పరకాల/ నడికుడ

బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో రాబోయే ఎన్నికల్లో తడాఖా చూపిస్తామని రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గంలోని నడికుడ మండలం కంఠాత్మకూరు గ్రామం నుండి జోడోయాత్ర ప్రారంభమై నడికుడ, పులిగిల్ల, రాయపర్తి, మలకపేట గ్రామాల మీదుగా మలక్‌పేటకు చేరుకున్నారు. ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ జన జనసంద్రంతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్లో రోడ్ షోలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఇనుగాల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సభ జరగగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోకడ రజాకార్ల పోకడను తలపిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, నాయకులను అణగదొక్కే ధోరణిలో వ్యవహరించడం తెలంగాణ ప్రజలు సహించరన్నారు. దళితులకు ఇస్తానన్న ఏ ఒక్క హామీని నేటికి నెరవేర్చకపోవడం దళిత అభివృద్ధికి అడ్డు మరేది లేదని అన్నారు. దళితులే సీఎం కేసీఆర్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు. హైదరాబాదులో ఐటీ, ఉచిత ఆరోగ్యశ్రీ నిరుపేదలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రతి ఊర్లో గుడి, బడి ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. పరకాల నియోజకవర్గం పోరాటాల గడ్డకు అడ్డా అని ఆ అడ్డాను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులతో కాంట్రాక్టర్ల బినామీ పేర్లతో వేల కోట్లకు పడగలెత్తుతూ అందినంత దోచుకోవడమే తన నైజంగా పరకాలను అడ్డగా మార్చుకున్నాడని అన్నారు. పరకాలలో ఇక చల్లా ధర్మారెడ్డి పాలన ముగిసిందన్నారు. రాష్ట్రంలో మరో రజాకారుల పాలనను తపిస్తుందని రాబోయే 2024 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ సోనియా రాజ్యాన్ని తీసుకొచ్చేలా ప్రజలు గెలిపించాలని వేడుకొన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎంపీలు అంజన్ కుమార్‌యాదవ్, సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ తీరుపై విమర్శించారు. రేవంత్ రెడ్డికి భారీ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల నాయకులు కటకూరి దేవేందర్ రెడ్డి, స్రవంతి, కొయ్యడ శ్రీనివాస, రూపా చందర్, బుర్ర దేవేందర్ గౌడ్, పంచగిరి జయమ్మ, సుమన్, పాల్గొన్నారు.

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య


ఫైల్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంటలకు తెచ్చిన అప్పుల బాధ తట్టుకోలేక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం మల్లంపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, కొయ్యూర్ పోలీసుల కథనం ప్రకారం.. అజ్మీరా సేవా నాయక్ (50) అనే రైతు ఈ ఏడాది 3 ఎకరాల మిర్చి, 4 ఎకరాల పత్తి వేశాడు. వేసిన పంటలకు చీడ, పీడలు ఆశించడంతో పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. దాంతో పంటకు తెచ్చిన అప్పు రూ.3 లక్షలు, గతంలో పంటకు తెచ్చిన అప్పు రూ.2 లక్షలు, ఇందుకు తోడుగా తన కూతురు పెళ్లికి తెచ్చిన అప్పు రూ.3లక్షలు మొత్తం రూ.8 లక్షల అప్పు అయింది. ఈ అప్పులు ఎలా తీర్చాలనే మనోవేదనకు గురై ఆదివారం ఉదయం మిర్చి తోట వద్ద పురుగుల మందు తాగాడు. మిర్చి ఎరదానికి వచ్చిన కూలీలు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామి తెలిపారు. ఆర్థికంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దొరల స్క్రిప్టును చదవడం బంద్‌చెయ్

- చంద్రబాబు మాటల వక్రీకరణ : టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ విమర్శ



నవతెలంగాణ - హైదరాబాద్

దొరలు రాసిచ్చిన స్క్రిప్టును చదవడం బంద్ చేసి వాస్తవాలను మాట్లాడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ హితవు పలికారు. ఆహార భద్రత విషయంలో ఎన్టీఆర్ హయాంలో రూ.2 కిలో బియ్యం పథకం గురిం చి తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేసిన వాఖ్యలను మంత్రి వక్రీకరించడాన్ని ఖండించారు. తెలుగుదేశం వచ్చాకే తెలంగాణ ప్రజలు బియ్యం అన్నం తింటున్నారని చంద్రబాబు అనని మాటలను మంత్రి, ఆయ నకు ఆపాదించడం మూర్ఖత్వమని వ్యాఖ్యానించారు. ఆదివారం ఎన్టీఆర్ భవ న్‌లో కాసాని మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభిం చిన రూ.2 కిలో బియ్యం పథకం ద్వారా 1983లోనే ఎన్టీఆర్ పేదవర్గాలకు ఆహారభద్రత కల్పించారని గుర్తు చేశారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పింది వాస్తవం కాదా? అని మంత్రిని ప్రశ్నించారు. టీడీపీ చేసిన అభివద్ధి పనుల గురించి, వాటి వల్ల ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయో తమ పార్టీ అధినేత వివరించడం తప్పేలా అవుతుంది నిలదీశారు.

రాజధాని అమరావతిపై మార్చి 28న విచారణ



న్యూఢిల్లీ: రాష్ట్ర రాజధాని అమరావతిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు మరోసారి వాయిదా వేసింది. రాజధానిపై పిటిషన్లను త్వరగా విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం కోరింది. త్వరగా వాదనలు ముగించాలని సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు ఎపి ప్రభుత్వం తరపున న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్పందించిన సుప్రీం ధర్మాసనం.. ఆ పిటిషన్లపై మార్చి 28న విచారణ చేపడతామని స్పష్టం చేసింది. అమరావతిపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రైతులు, అమరావతి పరిరక్షణ సమితి, ఇతరులు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసుల విచారణ ఈ నెల 23న సుప్రీం కోర్టులో విచారణ చేపట్టాల్సి ఉంది. అయితే ఒకసారి నోటీసు అయిన అంశాలను బుధ, గురువారాల్లో విచారించబోమంటూ ఈ నెల 14న సుప్రీం కోర్టు సర్క్యులర్ జారీ చేసింది. ఆ నేపథ్యంలో గత 23న రాజధాని కేసులు విచారణకు రాలేదు. అమరావతి కేసుల అంశాన్ని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి ప్రస్తావించారు. సుప్రీం కోర్టు సర్క్యులర్ ప్రకారం గత గురువారం కేసులు విచారణకు రాలేదని, కోర్టుకు హోలీ సెలవుల అనంతరం (మార్చి 11న) వెంటనే విచారణ జాబితాలో చేర్చాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. వాదనలకు ఎంత సమయం తీసుకుంటారని ధర్మాసనం ప్రశ్నించింది. ఒకరోజు సమయం పడుతుందని నిరంజన్ రెడ్డి బదులిచ్చారు. మార్చి 28న కేసుల విచారణ చేపడతామని ధర్మాసనం ప్రకటించింది.

ప్రభుత్వరంగ సంస్థలను బీజేపీ మూసివేస్తోంది

ఆదిలాబాద్‌లో సీసీఐ పునరుద్ధరించకపోవడం శోచనీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పరిశ్రమలను తెరిపిస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ప్రధాని మోడీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి అమ్ముకుంటున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తెరిపించేందుకు అన్ని అనుకూలతలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చొరవ చూపడం లేదని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ రాయితీలు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధపడకపోవడం దారుణమ న్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో సోమవారం ఆ పార్టీ జిల్లా ప్లీనం సమా వేశాన్ని పార్టీ సీనియర్ నాయకులు లంక రాఘవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వీరయ్య హాజరై మాట్లాడారు. కేంద్రం తప్పుడు విధానాలతో సీసీఐ మూతపడిందని తెలిపారు. నిర్మాణ రంగం పెద్ద ఎత్తున విస్తరించిందని సిమెంట్‌కు కూడా భారీగా డిమాండ్ ఉందని వివరించారు. అయినప్ప టికీ కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇక్కడ అన్ని రకాల వసతులు ఉన్నాయని రైల్వే ట్రాక్, జాతీయ రహదారితో పాటు వందేండ్లకు సరిపడా లైమ్‌స్టోన్ నిల్వలు ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమ ప్రారంభమైతే పారిశ్రామికంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఈ పరిశ్రమను తెరిపించేం దుకు కార్మిక కుటుంబాలు, జిల్లావాసులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానిం చారు. అంతకు ముందు అన్యాక్రాంతమవుతున్న సీసీఐ పరిశ్రమ భూములను పార్టీ నాయకులు, భూములు కోల్పోయిన రైతులతో కలిసి పరిశీలిం చారు. ఈ భూములను పరిరక్షించాలని, అక్రమ లే అవుట్లు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, తొడసం భీంరావు, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకుడు బండి దత్త్రాత్రి, నాయకులు అన్నమొల్ల కిరణ్, ఎం.గంగన్న, బొజ్జ ఆశన్న, మంజూల, పూసం సచిన్ తదితరులు పాల్గొన్నారు.

సునీల్ బెయిల్‌కు హైకోర్టు నిరాకరణ

నవతెలంగాణ - హైదరాబాద్



ఏపీ సీఎం బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్‌కు బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. సునీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఆయనతో పాటు సీబీఐ, వైఎస్ సునీతా వేసిన ఇంప్లీడ్ పిటిషన్లపైనా హైకోర్టులో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ ఇంకా జైలులో ఉంచాల్సిన అవసరం లేదని సునీల్ తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే వివేకా హత్య కేసు కీలక దశలో ఉందనీ, పలువురు రాజకీయ పెద్దల పాత్ర కూడా ఉన్నట్టు అనుమానాలున్నాయనీ, ఈ దశలో బెయిల్ ఇవ్వరాదనీ సీబీఐ కోరింది. ఒకవేళ బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందన్నారు. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూరు సుమలత బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివేకా హత్య జరిగిన రోజున సునీల్ యాదవ్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఇతర ప్రముఖుల దగ్గర ఉన్నట్టుగా ఆధారాలున్నాయని సీబీఐ చెప్పింది. కేసు కీలక దర్యాప్తు దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వొద్దన్న వినతిని ఆమోదించింది.

మహేశ్వర మెడికల్ కాలేజీ పిటిషన్ కొట్టివేత

పీజీ మెడికల్ కోర్సుల నిర్వహణను పునరుద్ధరించాలంటూ మహేశ్వర మెడికల్ కాలేజీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. కాంగ్రెస్ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి కుటుంబీకులు నిర్వహించే కాలేజీ ఫేక్ గ్యారెంటీ డాక్యుమెంట్లను సమర్పించడంతో పీజీ కోర్సుల అనుమతిని ఎన్ఎంసీ రద్దు చేసింది. కాలేజీలోని సీట్ల ఆధారంగా బ్యాంక్ గ్యారెంటీని అందించాలి. అనుమతి లభించాక మహేశ్వర కళాశాల యాజమాన్యం బ్యాంక్ ఆఫ్ బరోడా నకిలీ బ్యాంకు గ్యారెంటీలను సమర్పించినట్టు ఎన్ఎంసీకి తెలిసింది. ఈ నేపథ్యంలో పీజీ మెడికల్ కోర్సుల అనుమతిని ఉపసంహరించుకున్న ఎన్ఎంసీ అక్కడి విద్యార్థులను వేరే కాలేజీల్లో సర్దుబాటు చేసింది. ఈ చర్యలను కాలేజీ యాజమాన్యం హైకోర్టులో సవాల్ చేస్తే సింగిల్ జడ్జి డిస్మిస్ చేశారు. దీనిని సవాల్ చేసిన అప్పీళ్లను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టి ఆ అప్పీల్‌ను కొట్టేసింది.

నేటినుంచి 28 జిల్లాల్లో డ్రగ్ ఎడిక్షన్ సెంటర్లు

రాష్ట్రంలోని 28 జిల్లాల్లో మద్యపానం, ధూమపానం, ఇతర దురలవాట్లను మాన్పించేందుకు డీ ఎడిక్షన్ సెంటర్లను ప్రారంభిస్తామనీ, ఇవన్నీ మంగళవారం నుంచి పనిచేస్తాయనీ ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్ డీ ఎడిక్షన్, లిక్కర్ డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటు ఉత్తర్వుల్ని అమలు చేయడం లేదని సామాజిక కార్యకర్త మామిడి వేణుమాధవ్ వేసిన రిట్‌లో ప్రభుత్వం ఈ వివరాలు తెలియజేసింది. దీంతో వాటి అమలుపై నివేదిక అందజేయాలనీ, విచారణను మార్చి ఆరో తేదీకి వాయిదా వేస్తున్నట్టు జస్టిస్ ఎస్ నందా సోమవారం ప్రకటించారు. ప్రభుత్వ చర్యలపై మీడియాలో ప్రచారం చేయాలని ఆదేశించారు.

2 నుంచి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

- రేపు నోటిఫికేషన్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల రెండో తేదీ నుంచి ప్రారంభం కానుంది. సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, ఓయూ వీసీ డి రవీందర్, లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి షెడ్యూల్‌ను విడుదల చేశారు. బుధవారం లాసెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. లాసెట్ దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.600, ఇతరులు రూ.900, పీజీలాసెట్‌కు దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.900, ఇతరులు రూ.1,100 కట్టాలని పేర్కొన్నారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసేందుకు ఏప్రిల్ ఆరు వరకు గడువుందని వివరించారు. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 12 వరకు, రూ.వెయ్యితో 19 వరకు, రూ.రెండు వేలతో 26 వరకు, రూ.నాలుగు వేలతో మే మూడో తేదీ వరకు అవకాశముందని తెలిపారు. అదేనెల 16 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోచ్చని సూచించారు. మే 25న లాసెట్ రాతపరీక్షలుంటాయని వివరించారు. ఇతర వివరాలకు https://lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

మంచాల పీఏసీఎస్‌లో రూ.51 లక్షల అవినీతి

చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను సస్పెండ్ చేయాలి

- పీఏసీఎస్ డైరెక్టర్ కొంగర జనార్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

రంగారెడ్డి జిల్లా మంచాల పీఏసీఎస్‌లో రూ. 51 లక్షలు అవినీతికి పాల్పడిన చైర్మెన్, వైస్ చైర్మెన్‌లను సస్పెండ్ చేసి, అవినీతి సొమ్మును వెంటనే రికవరీ చేయాలని పీఏసీఎస్ డైరక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. సొసైటీ చైర్మెన్‌గా ఎన్నికై మూడేండ్లు గడిచినా, ఏ ఒక్క రైతుకు కూడా ఎల్‌టీ లోన్ ఇవ్వలేదన్నారు. కానీ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకుందామని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వెళ్తే, తూకంలో మోసం చేసి రూ. 51 లక్షలు ముంచారని విమర్శించారు.

ప్రధాన మంత్రి పసల్ బీమా డబ్బులు కూడా రైతులకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చైర్మెన్, వైస్ చైర్మెన్‌లను వెంటనే సస్పెండ్ చేసి, అవినీతి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

వివాహానికి పెద్దలు అంగీకరించడం లేదని...

- ప్రేమ జంట ఆత్మహత్య



నవతెలంగాణ- దేవరకొండ

తమ వివాహానికి పెద్దలు అంగీకరించక పోవడంతో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం నల్లగొండ జిల్లా నేరేడు గొమ్ము మండలం కాచరాజుపల్లిలో చోటుచేసుకుంది. డిండి సీఐ పరుశరాములు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన అందుగుల భిక్షమయ్య మారతమ్మ కుమారుడు రాకేష్(19) ఇంటర్మీడియట్ చదివాడు. కొండమల్లేపల్లి మండలం దోనియాల గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య, జయమ్మ కూతురు దేవి(16) దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ ఫస్టియర్ చదువుతుంది. కొన్ని నెలల కింద వీరి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. దేవిని వివాహం చేసుకుంటానని రాకేష్ కొన్ని రోజుల కింద తల్లి మారతమ్మకు చెప్పడంతో ఆమె అందుకు ఒప్పుకోలేదు. అయితే రాకేష్ తండ్రి గతంలో చని పోయాడు. తాను ప్రేమించిన విషయం దేవి తల్లిదండ్రులకు చెప్పలేదు. ఈనెల 25వ తేదీన కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో బంధువుల వివాహ శుభకార్యానికి దేవి వచ్చింది. ఆదివారం ధోనియాల గ్రామం నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. రాకేష్ తన ద్విచక్ర వాహనంపై దేవిని ఎక్కించుకొని నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామ శివారులోని ఓ దేవాలయం వైపు వెళ్లారు. అక్కడ దేవాలయం ముందున్న చెట్టుకు ఆదివారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అయితే పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకుందామనుకొని మందు డబ్బాను కూడా తీసుకొని పోయి అక్కడే వదిలేశారు. సోమవారం ఉదయం గ్రామస్తులు చూసి పోలీసులకు సమా చారం ఇచ్చారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను ప్రతిఘటించాలి

కెవిపిఎస్ రాష్ట్ర సెమినార్‌లో ప్రొఫెసర్ ఖాసీం



నవతెలంగాణ-జనగామ

దేశంలోని పౌరుల మధ్య అసమానతలు సృష్టిస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రతిఘటించాలని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు అకాడమీ అధ్యక్షులు ప్రొఫెసర్ చింతకింది ఖాసిం అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా మనువాదము- రాజ్యాంగము అనే అంశంపై సెమినార్ జరిగింది. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖాసి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేయాలని కుట్రలు తీవ్రతరం చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ మూలకర్త అయిన గోల్వాల్కర్ ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం నాటి నుండి పనిచేశాడని అన్నారు. కామన్ సివిల్ కోడ్ పేరుతో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టి భారత చట్టంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన పరిస్థితుల్లోకి పౌరులు నెట్టివేయబడ్డారని అన్నారు.

దేశవ్యాప్తంగా దళితులు ఆదివాసీలు బహుజనుల మీద దాడులు జరుగుతున్నా అసమానతలు పెరుగుతున్నా పాలకులు పట్టించుకోవట్లేదు అన్నారు. శూద్రులకు, దళితులకు,స్త్రీలకు వ్యతిరేకంగా ఉన్న మనుశాస్త్రం అమలు జరిపితే మధ్యయుగాలనాటి సంస్కృతి మళ్లీ వస్తుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ఓడించాలంటే మార్క్సిజం సిద్ధాంతం పునాదులతోటే సాధ్యమవుతుందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టీ స్కైలాబ్ బాబులు మాట్లాడుతూ మూఢత్వ సిద్ధాంతాన్ని పెంచి పోషించే విధంగా పరిపాలన చేస్తున్న బిజెపి విధానాలను పోరాటాల ద్వారా ప్రతిఘటించాలన్నారు. ఈ సెమినార్లో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి

- ఉపాధ్యాయులు, అధ్యాపకులకు టీఎస్‌యూటీఎఫ్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సంక్షేమం కోసం ఎమ్మెల్సీగా పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కిష్టయ్య బృందం జడ్చర్ల, మిడ్జిల్, మహబూబ్‌నగర్ ప్రాంతంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలతోపాటు కేజీబీవీల్లో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ గురుకులాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ పాఠశాలలను తాము సందర్శించి విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సంక్షేమం కోసం తమ సంఘం బలపరిచిన మాణిక్‌రెడ్డిని గెలిపించాలని కోరామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి పండితులు, పీఈటీల పదోన్నతులు, బదిలీల వంటి సమస్యల పరిష్కారానికి తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.

మిగిలిన శనగలు ఎవరికి అమ్మాలి..?

- ఎకరానికి ఆరు క్వింటాళ్లే కొంటామని కొర్రీపై రైతుల ఆందోళన



నవతెలంగాణ-కోటగిరి

ఎకరానికి ఆరు క్వింటాళ్ల శనగలే కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన పంటను ఎవరికి విక్రయించుకోవాలని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా ఉమ్మడి కోటగిరి మండలంలోని హెగ్డోలిలో సోమవారం శనగ రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. శనగ పంట ఎకరాకు 7 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, మిగిలిన పంట ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నించారు. దిగుబడి వచ్చినంత మేర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కౌలు రైతులు విక్రయించిన శనగ పంట డబ్బులు కౌలు రైతుల ఖాతాల్లోనే జమచేయాలని కోరారు. యజమానులు వేరే దేశాల్లో ఉండటంతో తమకు డబ్బులు సకాలంలో అందడం లేదని తెలిపారు. దీనికి తోడు పంట నమోదులో అధికారుల తప్పిదంతో రైతులు నష్టపోతున్నారని వాపోయారు. శనగ పంట సాగు చేస్తే ఆన్‌లైన్‌లో వరి పంట సాగు చేస్తున్నట్టు నమోదు చేయడంతో శనగ పంటను కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. ఉన్నతాధికారులకు నివేదిస్తామని, రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జట్పీటీసీ శంకర్, రైతులు పాల్గొన్నారు.

న్యాయవిచారణకు ఆదేశించాం

- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం....
- మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-దేవరుప్పుల

వైద్య విద్యార్థి ప్రీతి నాయక్ కు జరిగిన ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించా మని పోలీసులు చాకచక్యంగా కేసును ఛేదిస్తున్నారని గతంలో ఉన్న ఘటనలో ఉన్న ఏ ఒక్కరిని వదిలేయలేదని ప్రీతి తల్లిదండ్రులకు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లు హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం జనగామ జిల్లా కొడకండ్ల మండలం గిర్ని తండాలో వారి స్వగృహానికి వచ్చి తల్లిదండ్రులను పరామర్శించారు. ప్రీతి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పది లక్షలు, పార్టీ తరపున మరో 10 లక్షలు, వ్యక్తిగతంగా మరింత ఆర్థిక సాయం చేస్తామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రీతి తండ్రి డబ్బులు అడగలేదని మా ఆత్మ సంతృప్తి కోసం ఇస్తున్నామని అన్నారు. వారు కోరుకుందల్లా నిందితులను శిక్షించాలని అడిగారు. పోలీసులు ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

రాజకీయం చేసేవారు దయచేసి సహకరించాలని కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం, ఉద్యోగమిస్తే మేము స్వాగతిస్తాం అన్నారు. ఆడబిడ్డపై రాజకీయం చేయవద్దని దయాకర్ రావు అన్నారు. మరో ఏ ఆడబిడ్డకు ఇలా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. వీరితోపాటు మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఉన్నారు.

ఏసీబీకి చిక్కిన మార్కెటింగ్‌శాఖ కార్యదర్శి

- రూ.65 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి

నవతెలంగాణ- మంచిర్యాల

ఆగ్రో లైసెన్స్ కోసం లంచం తీసుకుంటూ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి శారద అవినీతి నిరోధక శాఖ అధికారులకు సోమవారం పట్టుబడ్డారు. మంచిర్యాల జిల్లా కొనుగోలు శాఖ అధికారి కె.శారద, హనుమాన్ కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ కోసం విశ్వేశ్వర్ వద్ద నుంచి రూ.65వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్టు అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ రెన్యువల్ కోసం విశ్వేశ్వర్ అనే స్థానిక వ్యాపారి దరఖాస్తు చేసుకోగా సదరు అధికారి రూ. ఒక లక్ష లంచం డిమాండ్ చేసింది. ఈ ఒప్పందం ప్రకారం బాధితుడు మొదటి దఫాగా రూ.15 వేలు ఆమెకి ఇచ్చాడు. అనంతరం వ్యాపారి ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు వల పన్నిన ఏసీబీ అధికారులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యాపారి నుంచి రెండో దఫాగా రూ.65వేల లంచం తీసుకుంటుండగా ఆమెను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టు రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ వివరించారు.

నేడు పీజీఈసెట్ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ నోటిఫికేషన్ మంగళవారం విడుదల కానుంది. వచ్చేనెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 30 వరకు గడువున్నది. మే రెండు నుంచి నాలుగో తేదీ వరకు సమర్పించిన దరఖాస్తులను సవరించేందుకు అవకాశమున్నది. ఆలస్య రుసుం రూ.250తో మే ఐదు వరకు, రూ.వెయ్యితో పదో తేదీ వరకు, రూ.2,500తో 15 వరకు, రూ.ఐదు వేలతో అదేనెల 24వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. హైదరాబాద్, వరంగల్‌లో మే 29 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.600, ఇతరులు రూ.1,100 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. ఇతర వివరాలకు https:pgecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

కాంగ్రెస్ పార్టీ తీర్మానంపై హర్షం

- బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన కూడా చేపట్టాలనీ, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో తీర్మానించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ప్రయివేటు రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామన్న ఆ పార్టీ నిర్ణయాన్ని స్వాగతించింది. ఈ మేరకు సోమవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పదవుల్లో బడుగు, బలహీన వర్గాలకు 50 శాతం ఇస్తామనడాన్ని స్వాగతించారు. పార్టీ పదవులు, అసెంబ్లీ, పార్లమెంటు టికెట్లు ఇస్తామని హామీ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీని చూసైనా... బీజేపీ కులగణన చేపట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కొత్త పంట వచ్చే సమయానికీ... రైస్ మిల్లులు, గోదాములు ఖాళీ చేయాలి

- మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎంఆర్ డెలివరీ త్వరగా పూర్తి చేయడంతో పాటు కొత్త పంట వచ్చే సమయానికి రైస్ మిల్లులు, గోదాములను ఖాళీ చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని పౌరసరఫరాల భవన్‌లో 33 జిల్లాల మేనేజర్లు, ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఉద్యోగుల డైరీని ఆవిష్కరించి వారికి హెల్త్ కార్డులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నిరంతరం అప్రమత్తంగా ఉండి రైతులకు సేవలందించాలని సూచించారు. ధాన్యం సేకరణను 25 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.41 కోట్ల మెట్రిక్ టన్నులకు పెంచామని గుర్తు చేశారు. వస్తువుల బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించి ధరల స్థిరీకరణలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యోగులకు రూ. 3 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ని గతేడాది డిసెంబర్ నుంచి ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పోరేషన్ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్ పాల్గొన్నారు.

2 నుంచి ఈసెట్ దరఖాస్తుల స్వీకరణ

- రేపు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, ఓయూ వీసీ డి రవీందర్, ఈసెట్ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్ సోమవారం ఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల రెండో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే రెండో తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.500తో మే ఎనిమిది వరకు, రూ.2,500తో అదేనెల 12వ తేదీ వరకు అవకాశముందని సూచించారు. ఈసెట్‌కు దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.500, ఇతరులు రూ.900 చెలిలంచాలని కోరారు. మే 15 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మే 20న రాతపరీక్షలుంటాయని వివరించారు. ఇతర వివరాలకు https://ecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

నాగాలాండ్‌లో 84 శాతం మేఘాలయలో 77.5 శాతం

- 2న ఓట్ల లెక్కింపు



కొహిమా, షిల్లాంగ్ : మేఘాలయ, నాగాలాండ్‌లలో సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ పోలింగ్ శాతం నమోదైంది. మేఘలాయలో 77.5 శాతం, నాగాలాండ్‌లో 84 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. భారీ భద్రత నడుమ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 4 గంటలకు వరకూ జరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లోనూ చెరొక 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, 59 స్థానాలకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. మేఘాలయ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఫ్రెడ్రిక్ రాయ్ రాత్రి 7:30 గంటలకు మాట్లాడుతూ ప్రస్తుతానికి 77.55 శాతం పోలింగ్ నమోదయిం దని, తుది సమాచారం వచ్చిన తరువాత ఈ సంఖ్య 2018 ఎన్నికల పోలింగ్ శాతం (85.59 శాతం)ను సమీపిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. నాగాలాండ్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వి.శకాంక్ శేఖర్ మాట్లాడుతూ 84.8 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. మేఘాలయలో మొత్తం 21.61 లక్షల ఓట్లు ఉండగా, నాగాలాండ్‌లో 13.17 లక్షల ఓటర్లు ఉన్నారు. నాగాలాండ్‌లో వోఖా జిల్లాలోని భండారి నియోజకవర్గంలోని అకుక్ గ్రామంలో జరిగిన ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు. ఒక అభ్యర్థికి చెందిన మద్దతుదారులు మరొక అభ్యర్థికి చెందిన మద్దతుదారులపై దాడికి దిగడంతో ఈ ఘర్షణ జరిగింది. మేఘాలయలో బిజెపికి ఒక స్థానాన్ని ఏకగ్రీవంగా గెలుచుకోవడం, నాగాలాండ్‌లో ఒక అభ్యర్థి మరణించడంతోనూ రెండు రాష్ట్రాల్లోనూ 59 స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. నాగాలాండ్‌లో 183 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మేఘాలయలో 369 అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ రెండు రాష్ట్రాలతోపాటు త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మార్చి 2న ప్రకటించనున్నారు సోమవారం తమిళనాడులోని ఈరోడ్ (తూర్పు), పశ్చిమబెంగాల్‌లోని సగర్దిగి అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు మరణించడం, జార్ఖండ్‌లోని రామ్‌గఢ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడ్డంతో ఉప ఎన్నికలు జరిగాయి.

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ కేఎంసీ పీజీ మెడికల్ విద్యార్థి ప్రీతి మరణం బాధాకరమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆమె మరణం పట్ల సంతాపం, కుటుంబానికి సానుభూతిని ప్రకటించింది. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలనీ, నిందితులను కఠినంగా శిక్షించాలనీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నర్సంపేట జమున ఇంజినీరింగ్ కాలేజీలో ఫొటో మార్ఫింగ్‌తో బ్లాక్‌మెయిల్ చేసిన ఘటనలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రక్షిత మరణం కూడా దారుణమని విమర్శించారు. రాష్ట్రంలో రోజురోజుకు ర్యాగింగ్, వేధింపుల ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వ చర్యలు శూన్యమని తెలిపారు. దీంతో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని పేర్కొన్నారు. ర్యాగింగ్ నిరోధక కమిటీలు ప్రతి విద్యాసంస్థలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి చదివిన మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారంటూ కొందరు 20 మంది బాధిత విద్యార్థులు ప్రధానికి ట్వీట్ చేస్తే, అది ర్యాగింగ్ కాదంటూ ఆ కాలేజీ యాజమాన్యం ప్రకటించిందని గుర్తు చేశారు.

సైఫ్, హెచ్‌వోడీలను కఠినంగా శిక్షించాలి : డీవైఎఫ్ఐ

మెడికల్ విద్యార్థి ప్రీతి మరణానికి కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్, అనస్తీషియా విభాగం హెచ్‌వోడీలను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన ప్రీతి శవమై ఇంటికి తిరిగి రావడం ఆమె తల్లిదండ్రులనే కాకుండా సమాజాన్ని ఎంతో బాధించిందని తెలిపారు. విద్య నేర్పి సమాజానికి గొప్ప విద్యార్థులను అందించాల్సిన విద్యాలయాలు నేడు ర్యాగింగ్ భూతంతో నిండిపోయి వారి చావులకు కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజీల్లో ర్యాగింగ్‌ను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళ పునరావృతం కాకుండా ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : పీడీఎస్‌యూ

మెడికల్ విద్యార్థి ప్రీతి మరణం పట్ల హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేఎంసీ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని తెలిపారు. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో జరుగుతున్న ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లేదంటే ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : టీపీటీఎఫ్

మెడికల్ విద్యార్థి ప్రీతి మరణానికి దారితీసిన మెడికల్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులు, ర్యాగింగ్ పట్ల మెడికల్ కాలేజీ హెచ్‌వోడీకి, ఆమె తండ్రి ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. గిరిజన బిడ్డ కావడం వల్లే ఆ ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఫలితంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. నర్సంపేట ఇంజినీరింగ్ కాలేజీ ఘటనపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రీతి, రక్షిత కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు.

ప్రీతి మృతికి ప్రభుత్వానిదే బాధ్యత : లిబరేషన్

వైద్య విద్యార్థిని ప్రీతి మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌ను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆమె మృతికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

జీ20 సమావేశాలకు భారీ బందోబస్తు

- ఉన్నతస్థాయి భద్రతా సమావేశంలో సమీక్షించిన డీజీపీ

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి : వచ్చే నెల హైదరాబాద్‌లో 6, 7 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్న జీ20 దేశాల అంతర్జాతీయ సమావేశానికి భారీ ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేసినట్టు డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. సోమవారం డీజీపీ నేతృత్వంలో జీ20 దేశాల గ్లోబల్ కాన్ఫరెన్సు కోసం ఏర్పాటు చేసిన భద్రతా స్థాయి ఏర్పాట్లపై నిశితంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులతో పాటు ప్రోటోకాల్, ఎన్డీఆర్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐబీ తో పాటు పలువురు సంబంధిత అధికారులు హాజరయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న ఈ గ్లోబల్ సమావేశానికి వివిధ దేశాలకు చెందిన విదేశీ ప్రతినిధులు ప్రముఖులు విచ్చేస్తున్న కారణంగా సమావేశం జరిగే హెచ్ఐసీసీలో గతంలో కనీవిని ఎరగని రీతిలో సెక్యూరిటీ ఏర్పాట్లను చేస్తున్నట్టు డీజీపీ చెప్పారు. ముఖ్యంగా ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు ప్రత్యేకంగా ఐడెంటీ కార్డులను జారీ చేయడంతో పాటు వారు బస చేసే హోటళ్ల వద్ద కూడా డేగ కండ్లతో సెక్యూరిటీ ఏర్పాట్లను చేస్తున్నట్టు ఆయన వివరించారు.

అలాగే విమానాశ్రయాల వద్ద కూడా సమావేశానికి హాజరు కాబోయే వీఐపీలను ప్రత్యేకంగా వారు బస చేసే హోటళ్లకు తరలించేందుకు సెక్యూరిటీ ఏర్పాట్లను కఠినతరం చేసినట్టు డీజీపీ తెలిపారు. మార్చి 6, 7 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన సెక్యూరిటీ ఉన్నతాధికారులు, నిఘా అధికారులు సమన్వయంతో పని చేసేలా హెచ్ఐసీసీ వద్ద ప్రత్యేక కమాండ్ కంట్రోల్‌లను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. అలాగే, వీఐపీ లు బస చేసే హోటళ్ల వద్ద కూడా సెక్యూరిటీ కమాండ్ కంట్రోల్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వీటిని సీనియర్ ఐపీఎస్ అధికారి పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ పోలీసు అధికారుల హాజరయ్యారు.

ఉక్రెయిన్‌లో జోక్యాన్ని నిరసిస్తూ జర్మనీ, ఫ్రాన్స్‌ల్లో భారీ ర్యాలీలు



బెర్లిన్, పారిస్ : ఉక్రెయిన్ సంక్షోభంలో తమ దేశ ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడాన్ని జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో భారీ నిరసన ర్యాలీలు జరిగాయి. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో బ్రాండెన్‌బర్గ్ గేట్ వద్ద ఈ నెల 25న 'శాంతి కోసం తిరుగుబాటు' పేరుతో వేలాది మంది ర్యాలీ నిర్వహించారు. ఉక్రెయిన్‌లో సంక్షోభం ముగించడానికి చర్చలను ప్రోత్సహించడంలో దేశ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ క్రియాశీల పాత్ర పోషించాలని వేలాది మంది జర్మన్లు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉక్రెయిన్‌కు అధునాతన ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని పంపిణీ చేస్తూ సంక్షోభాన్ని మరింత పెంచడానికి బదులుగా చర్చలు, దౌత్యం, శాంతి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో లెఫ్ట్ పార్టీ ఎంపి సహ్రా వాగెంనెంచ్, రిటైర్డ్ బ్రిగేడియర్ జనరల్ ఎరిచ్ వాడ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. శాంతి చర్చల కోసం బలమైన కూటమిని ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీకి ఒక రోజు ముందు కూడా ఇదే ప్రాంతంలో బెర్లిన్ పీస్ కో ఆర్డినేషన్, జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ, ఇతరులు శాంతి కోసం పిలుపునిస్తూ భారీ ర్యాలీ చేశాయి.

ఫ్రాన్స్ యొక్క నాటో సభ్యత్వాన్నికి వ్యతిరేకంగానూ, అలాగే సంక్షోభంలో ఉక్రెయిన్‌కు ఫ్రాన్స్ నిరంతర మద్దతును వ్యతిరేకిస్తూ రాజధాని పారిస్‌తో పాటు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వరసగా రెండో వారం కూడా సామూహిక నిరసన ప్రదర్శనలు జరిగాయి. పారిస్‌లో ఆదివారం జరిగిన నేషనల్ మార్చ్ ఫర్ పీస్ కార్యక్రమానికి గత వారం కంటే అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ వారం సుమారు 10 వేల మంది హజరైనట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా మరో 30 ప్రాంతాల్లో కూడా నాటో వ్యతిరేక నిరసనలు జరిగినట్లు చెప్పారు. అమెరికా నేతృత్వంలోని నాటో నుంచి, ఇయు నుంచి ఫ్రాన్స్ బయటకు రావాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. ప్రస్తుత అధ్యక్షులు మాక్రెన్ గెట్ అవుట్ అని కూడా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాటో, ఇయు జెండాలను ప్రజలు దగ్ధం చేశారు.

జాతీయ ప్రయోజనాల కోసమే అగ్నిపథ్ : ఢిల్లీ హైకోర్టు సమర్థన



న్యూఢిల్లీ: సాయుధ బలగాల్లో నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం గతేడాది ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. అగ్నిపథ్ పథకాన్ని సమర్థించిన న్యాయస్థానం.. అది జాతీయ ప్రయోజనాల కోసం రూపొందించిందని పేర్కొంది. సాయుధ బలగాలను మరింత మెరుగుపరిచేందుకే కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని తీసుకువచ్చిందని.. అందులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది. అగ్నిపథ్ నియామకం పద్ధతిని వ్యతిరేకిస్తూ వివిధ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకూ వెళ్లింది. వీటిని పరిశీలించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. కేరళ, పంజాబ్, హరియాణా, బిహార్, ఉత్తరాఖండ్ హైకోర్టుల్లోనూ దాఖలైన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సూచించింది. ఇలా వచ్చిన పిటిషన్లపై గతేడాది డిసెంబర్ 15న విచారణ పూర్తిచేసిన ఢిల్లీ హైకోర్టు.. తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతత్వంలోని ధర్మాసనం.. ఆ పథకంలో జోక్యం చేసుకునేందుకు ఎటువంటి కారణాలు కనిపించడం లేదంటూ వెల్లడించింది. సాయుధ బలగాల్లో నియామకాల కోసం జూన్ 14, 2022లో కేంద్ర ప్రభుత్వం కొత్తగా 'అగ్నిపథ్' పథకాన్ని తీసుకువచ్చింది. నిబంధనల ప్రకారం.. 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 21సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువత దీనికి అర్హులు. అయితే, 2022లో నియామకానికి ఒక్కసారి మాత్రం గరిష్ఠ వయోపరిమితిని 23 ఏళ్లకు అనుమతించారు. అగ్నివీరులుగా ఎంపికైన వారికి నాలుగేళ్లపాటు శిక్షణ అనంతరం అందులో 25శాతం మందిని మాత్రమే రెగ్యులర్ సర్వీసు పరిధిలోకి తీసుకుంటారు. దీనిని వ్యతిరేకిస్తూ తెలంగాణ సహా బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా సహా పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు చెలరేగిన సంగతి తెలిసిందే.

సిసోడియాకు ఒక న్యాయం, అదానీకి మరో న్యాయమా?

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఒక న్యాయం, అదానీకి మరో న్యాయమా?అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిజాలు కాలక్రమంలో బయట పడతాయనీ, అందుకే సిసోడియా అరెస్టును తాము ఖండించడం లేదని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక కుంభకోణాలతో దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, ఎస్‌బీఐ ఆదాయాన్ని అదానీ డొల్ల కంపెనీలకు మళ్లించుకుని వాటి నష్టాలకు కారణమయ్యారని విమర్శించారు. సుమారు రూ.13 లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడిన అదానీని అరెస్టు చేయరా?అని ప్రశ్నించారు. సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్ఐఏలు ప్రతిపక్ష సభ్యులను అరెస్టు చేయడానికే పరిమితమా?అని అడిగారు. ప్రతిపక్ష పార్టీల నాయకులే తప్పు చేస్తున్నారా?అని తెలిపారు. బీజేపీ నేతలు తప్పులకు అతీతులా?అని ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీని బతకనివ్వరా?అని అడిగారు.

నేడు ఎంసెట్ నోటిఫికేషన్

- 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంసెట్-2023 నోటిఫికేషన్ మంగళవారం విడుదల కానుంది. వచ్చేనెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు తుది గడువు ఏప్రిల్ పదో తేదీ వరకు ఉన్నది. అదేనెల 12 నుంచి 14వ తేదీ వరకు సమర్పించిన దరఖాస్తుల సవరణకు అవకాశమున్నది. ఆలస్య రుసుం రూ.250తో ఏప్రిల్ 15 వరకు, రూ.500తో అదేనెల 20 వరకు, రూ.2,500తో 25 వరకు, రూ.ఐదు వేలతో మే 2వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు గడువున్నది. ఏప్రిల్ 30 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు మే ఏడు నుంచి తొమ్మిది వరకు, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం రాతపరీక్షలు అదేనెల 10,11 తేదీల్లో నిర్వహిస్తారు. ఇంజినీరింగ్ లేదా అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఒకదానికి దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.500, ఇతరులు రూ.900 పరీక్ష ఫీజు చెల్లించాలి. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు రెండింటికీ దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.వెయ్యి, ఇతరులు రూ.1,800 కట్టాలి. ఎంసెట్ రాతపరీక్షల నిర్వహణ కోసం తెలంగాణలో 16, ఏపీలో ఐదు కలిపి మొత్తం 21 ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 55 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇతర వివరాలకు https:eamcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. అయితే ఈ ఏడాది ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీని ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఎంసెట్‌కు దరఖాస్తు చేయాలంటే కనీస మార్కుల నిబంధన మాత్రం అమల్లో ఉన్నది. అంటే ఇంటర్ లేదా తత్సమాన పరీక్షల్లో 45 శాతం మార్కులుంటేనే ఎంసెట్‌కు దరఖాస్తు చేసేందుకు అర్హులు. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 70 శాతం, ద్వితీయ సంవత్సరం నుంచి వంద శాతం సిలబస్‌తోనే ఎంసెట్ ప్రశ్నాపత్రాలను రూపొందిస్తారు.

బిజినెస్

డాక్టర్ రెడ్డీస్ చేతికి మేనే విభాగం

హైదరాబాద్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ తాజాగా ఆస్ట్రేలియాకు చెందిన మేనే ఫార్మా గ్రూపునకు చెందిన అమెరికా జెనరిక్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్టుపోలియోను స్వాధీనం చేసుకోనుంది. దీని కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఇందుకోసం 105 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.860 కోట్ల) చెల్లింపులు చేయనుంది. మేనే ఫార్మా అమెరికా జెనరిక్స్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌పోలియోలో సుమారు 85 జెనరిక్ ఉత్పత్తులు ఉన్నాయి. మేనే ఫార్మా దక్కడంతో రోగులకు తక్కువ ధరలకే మందులను అందించడానికి వీలుందని డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది.

ఎయిర్‌టెల్‌కు కోటి 5జి వినియోగదారులు



న్యూఢిల్లీ : కోటి మంది 5జి వినియోగదారుల మైలురాయిని చేరినట్లు ప్రముఖ ప్రయివేటు టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఈ సేవలను ప్రారంభించిన కొన్ని నెలల్లోనే ఈ స్థాయికి చేరడం ఎంతో సంతోషంగా ఉందని ఆ కంపెనీ పేర్కొంది. మార్చి 2024 కల్లా దేశంలోని ప్రతీ పట్టణంలో, కీలక గ్రామీణ ప్రాంతాల్లో 5జి సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేసింది. గతేడాది అక్టోబర్ 1న ఈ సేవలు ప్రారంభించింది.

ఎయిరిండియా భారీ ప్రణాళికలు

ముంబయి : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా భారీ ప్రణాళికలను రూపొందించుకుంది. రికార్డ్ స్థాయిలో 470 విమానాలను కొనుగోలు చేయనున్నట్లు ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్ తెలిపారు. ఈ ఒప్పంద విలువ రూ.70 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.5.7 లక్షల కోట్లు)గా ఉందని తెలిపారు. ఇందుకోసం సోమవారం ఆయన బోయింగ్, ఎయిర్‌బస్‌తో మెగా డీల్‌ను కుదుర్చుకున్నట్లు తెలిపారు. మరో 370 విమానాల కొనుగోలుపై కూడా దృష్టి పెడుతున్నామన్నారు. నెట్‌వర్క్, సామర్థ్య విస్తరణపై దృష్టి కేంద్రీకరించామన్నారు. విమానాల్లో 220 విమానాలను బోయింగ్ నుంచి, 250 విమానాలను ఎయిర్‌బస్ నుంచి కొనుగోలు చేయనుంది. విమానయాన సంస్థ 5వేల పైలట్లు, క్యాబిన్ సిబ్బందిని నియమించు కోనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎయిరిండియా, విస్తారా విలీనం తొలి దశలో ఉందని క్యాంప్‌బెల్ తెలిపారు. 2024 మార్చి నాటికి విలీనం పూర్తయి.. అనంతరం ఎయిరిండియా పేరుతోనే సేవలు కొనసాగుతాయన్నారు.

కొత్త ఇంజిన్‌తో హ్యుందాయ్ అల్కాజార్



న్యూఢిల్లీ: ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హ్యుందాయ్ తన అల్కాజార్ మోడల్‌ను కొత్త ఇంజిన్‌తో ఆవిష్కరించినట్లు తెలిపింది. 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌తో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఈ వేరియంట్ కోసం రూ.25,000తో బుకింగ్స్ ప్రారంభించినట్లు పేర్కొంది. మ్యాన్యువల్ వెర్షన్ లీటర్‌కు 17.5 కిలోమీటర్ల మైలేజీని అందించగా, డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ వెర్షన్ 18 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుందని తెలిపింది. కొత్త హ్యుందాయ్ అల్కాజార్ ఐడిల్ స్టార్ట్ అండ్ గో ఫంక్షన్‌తో కూడా వస్తుందని పేర్కొంది. దీంతో ఎక్కువ ట్రాఫిక్ ఉన్న సమయంలో కొంత ఇంధనాన్ని అదా చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపింది.

బీఎస్ఎఫ్ జవాన్లపై బంగ్లాదేశ్ వాసుల దాడి

- తీవ్రంగా గాయపడిన ఇద్దరు సైనికులు

కోల్‌కతా: బంగ్లాదేశ్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో గస్తీ కాస్తున్న సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బందిపై బంగ్లాదేశ్ వైపు నుంచి వచ్చిన గ్రామస్థులు దాడి చేసిన ఘటన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆదివారం జరిగింది. ఇక్కడి ముర్షీదాబాద్ జిల్లాలోని బెర్హంపూర్ సెక్టార్‌లో ఉన్న నిర్మల్చర్ ఔట్ పోస్ట్ వద్ద భారత్ వైపు ఉన్న పొలాల్లోకి పశువులను తరలించడానికి బంగ్లాదేశ్ రైతులు ప్రయత్నించారు. దీనిని అక్కడే గస్తీ కాస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బంది గమనించి, వారిని అడ్డగించారు. దీంతో రెచ్చిపోయిన ఆ మూక పదునైన ఆయుధాలు, కట్టెలతో భారత జవాన్లపై దాడికి పాల్పడింది. వీరికి సమీప బంగ్లాదేశ్ గ్రామం నుంచి వచ్చిన మరికొంతమంది తోడయ్యారు. మొత్తం వంద మంది పాల్గొన్న ఈ దాడిలో ఇద్దరు జవాన్లు తీవ్ర గాయాలపాలయ్యారని సంబంధిత అధికారులు తెలిపారు. దాడికి పాల్పడిన వారు సిబ్బంది దగ్గర ఉన్న ఆయుధాలను ఎత్తుకెళ్లారని వెల్లడించారు.

చంటి బిడ్డతో..

- బడ్జెట్ సమావేశాలకు వచ్చిన ఎమ్మెల్యే



ముంబయి: మహారాష్ట్ర మహిళా ఎమ్మెల్యే చంటి బిడ్డతో బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) ఎమ్మెల్యే సరోజ్ అహిరే తన నాలుగు నెలల బిడ్డతో ముంబైలోని మహారాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. సోమవారం నుంచి మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. తొలిరోజే తన కుమారుడితో అసెంబ్లీకి హాజరై ప్రజలందరి దష్టిని ఆకర్షించారు సరోజ్ అహిరే. గతేడాది డిసెంబర్ లో నాగ్‌పూర్‌లో జరిగిన శాసనసభ శీతాకాల సమావేశాల్లో కూడా ఇలాగే తన చంటి పిల్లాడితో సమావేశాలకు హాజరయ్యారు. ఆ సమయంలో బిడ్డను ఎత్తుకుని ఉన్న ఎమ్మెల్యే ఫోటోలు వైరల్ అయ్యాయి. మహారాష్ట్ర విధాన్ భవన్ లో హిర్కాని యూనిట్ ఉందని, దీనిని మహిళలు తమ పిల్లలకు ఆహారం ఇవ్వడానికి ఉపయోగించుకోవచ్చని.. ఈ సదుపాయం పనిచేసే మహిళలందరికీ ఉందని విధాన్ భవన్ అధికారి చెప్పారు. అయితే విధాన్ భవన్ లోని హిర్కానీ యూనిట్ దుమ్ము ధూళితో నిండి ఉందని ఎమ్మెల్యే సరోజ్ అహిరే ఫిర్యాదు చేశారు. అధికారులు గదిని శుభ్రం చేస్తారని ఆశిస్తున్నట్లు ఆమె అన్నారు. ఇదిలా ఉండగా..గతేడాది డిసెంబర్ లో కారు ప్రమాదంలో గాయపడిన బీజేపీ ఎమ్మెల్యే జయకుమార్ గోరే వాకర్ ను ఉపయోగించి బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యేందు వచ్చారు. ఎమ్మెల్యే సరోజ్ అహిరే నాసిక్‌లోని డియోలాలి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తన నియోజకవర్గానికి నిధులను షిండే-ఫడ్నవీస్ సర్కార్ ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. తన పిల్లాడికిథ జ్వరంగా ఉండటంతో విడిచిపెట్ట లేక, బిడ్డతోనే బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యానని వెల్లడించారు. తన నియోజకవర్గ సమస్యలను వినిపించేందుకు ఇక్కడికి వచ్చానని ఆమె తెలిపారు.